LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ఎడిటర్: చిలకమర్రి రంరెడ్డి

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com








ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,250 | పేజీలు -12 | సోమవారం - 05 - అక్టోంబర్ - 2026 | వెల రూ.2/-


# పిల్లల ఆన్‌లైన్ భద్రతకు ప్రత్యేక ఫ్రేమ్‌వర్క్

## విద్యా, వైద్యంపై జిల్లాల వారీగా ప్రతి వారం సమీక్షించాలి

- ★ఆన్‌లైన్‌లో పిల్లల సేఫ్టీ.. అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
- ★మహిళలు, పిల్లల రక్షణే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని వెల్లడి
- ★సైబర్ క్రైమ్‌కు 1930, చైల్డ్ హెల్ప్‌లైన్‌కు 1098 నంబర్లు గుర్తుంచుకోవాలని సూచన
- ★డిజిటల్ యుగంలో సైబర్ నేరాల నుంచి పిల్లలకు రక్షణ కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలకు శ్రీకారం చుట్టింది.
- ★పిల్లల ఆన్‌లైన్ భద్రత కోసం ఒక సమగ్ర ఫ్రేమ్‌వర్క్‌ను వెంటనే రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
- ★ హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా) సౌత్ జోన్ రీజనల్ కాన్ఫరెన్స్‌లో ఆయన ఈ ఆదేశాలు జారీ చేశారు.
- ★ఆన్‌లైన్‌లో పిల్లలు ఎక్కువ సమయం గడుపుతున్నారని, అక్కడ ఎదురయ్యే ప్రమాదాలపై వారికి సరైన అవగాహన ఉండటం లేదని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు.
- ★ఈ నేపథ్యంలో, తెలంగాణ హైకోర్టు, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థతో సంప్రదింపులు జరిపి ఈ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించాలని సూచించారు.



ఒక సమగ్ర ఫ్రేమ్‌వర్క్‌ను వెంటనే రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా) సౌత్ జోన్ రీజనల్ కాన్ఫరెన్స్‌లో ఆయన ఈ ఆదేశాలు జారీ చేశారు. ఆన్‌లైన్‌లో పిల్లలు ఎక్కువ సమయం గడుపుతున్నారని,

డిజిటల్ యుగంలో సైబర్ నేరాల నుంచి పిల్లలకు రక్షణ కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలకు శ్రీకారం చుట్టింది. పిల్లల ఆన్‌లైన్ భద్రత కోసం అక్కడ ఎదురయ్యే ప్రమాదాలపై వారికి సరైన అవగాహన ఉండటం లేదని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, మిగతా 2లో

## స్థానిక ఎన్నికలపై జనసేన స్పీడప్..

# త్వరలో కొత్త కమిటీల ప్రకటన

## శ్రీసిటీ బాయిలర్ పేలుడు.. సేఫ్టీ ఆడిట్‌కు పవన్ కల్యాణ్ ఆదేశాలు

- ●పార్టీ బలం తెలుసుకున్నాకే అడుగులు
- ●సంస్థాగత నిర్మాణంపై నిర్ణయం
- ●జనసేన చీఫ్, డిప్యూటీ పవన్ కల్యాణ్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ కమిటీ ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.



జనసేన చీఫ్, డిప్యూటీ పవన్ కల్యాణ్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ కమిటీ ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ కీలక భేటీలో రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలసన్నాహాలు, మిగతా 2లో



## చంద్రబాబుకు ఇప్పుడు యంగ్ హార్డ్ వేర్ టీమ్ అండగా ఉంది

- ❇విజయవాడలో 'పాన్ ఐఐటీ సమ్మిట్ - 2026
- ❇హాజరైన మంత్రి నారా లోకేశ్
- ❇ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మార్చడమే లక్ష్యమని ఉద్ఘాటన
- ❇చంద్రబాబు అనుభవానికి యువ ఎమ్మెల్యేల బృందం తోడైందని వెల్లడి

ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం అనే బలమైన సాఫ్ట్‌వేర్‌కు, యువతతో నిండిన చురుకైన హార్డ్‌వేర్ టీమ్ ఇప్పుడు అండగా నిలిచిందని, ఈ అరుదైన కలయికతో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. విజయవాడలో జరిగిన 'పాన్ ఐఐటీ సమ్మిట్ - 2026'లో ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ 'వికసిత్ భారత్' లక్ష్యానికి తమ వంతు సహకారం అందిస్తామని, మిగతా 2లో

## కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య 'అవినీతి' ఒప్పందం



- ⌘రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీల మధ్య పరస్పర అవినీతి బాగోతాలను కప్పిపుచ్చుకునే 'క్విడ్ ప్రో కో' ఒప్పందం ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు ఆరోపించారు.
- ⌘ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి సుపరిపాలన అందిస్తుంటే, తెలంగాణలో మాత్రం ఎవరు ఎక్కువ అవినీతి చేయాలనే అంశంపై కాంగ్రెస్, బీఆర్ఎసలు పోటీ పడుతున్నాయని విమర్శించారు.

రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీల మధ్య పరస్పర అవినీతి బాగోతాలను కప్పిపుచ్చుకునే 'క్విడ్ ప్రో కో' ఒప్పందం ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి మిగతా 2లో

# స్థానికానికి లీగల్ సెల్ పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలి

## అనుభవజ్ఞులైన న్యాయవాదుల సేవలను వినియోగించుకోవాలి

- ●రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు నామినేషన్ నుంచి పోలింగ్, కౌంటింగ్ వరకు అన్ని దశల్లో న్యాయపరమైన అండ అందించేందుకు పార్టీ లీగల్ సెల్ పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు.
- ● గత రెండున్నరేళ్లుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా ప్రతినిధులకు లీగల్ సెల్ గట్టిగా అండగా నిలిచిందని అభినందించారు.



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు నామినేషన్ నుంచి పోలింగ్, కౌంటింగ్ వరకు అన్ని దశల్లో న్యాయపరమైన అండ అందించేందుకు పార్టీ లీగల్ సెల్ పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. మిగతా 2లో

## రోడ్ల మరమ్మతులు కూడా చేయించలేని స్థితిలో ప్రభుత్వం ఉంది



రాష్ట్రంలో కాంగ్రెస్ శకం ముగిసింది: హరీశ్ రావు

నర్సాపూర్‌లో బీఆర్ఎస్‌లో చేరిన పలువురు కాంగ్రెస్ నేతలు

ఫ్యూచర్ సిటీ ఫ్యూచర్ లేని సిటీ అని ఎద్దేవా

రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకుండు : హరీష్ రావు ఆసక్తికర ట్వీట్

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నేతలకు మాజీ మంత్రి హరీశ్ రావు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ శకం మిగతా 2లో

# ప్రధాని మోదీకి చక్కటి ఆలోచనలున్నాయి

- ●ఉక్రెయిన్ సంఘర్షణను ముగించే అంశాన్ని ప్రస్తావిస్తూ ఉంటారు
- ●రష్యా--ఉక్రెయిన్ సంఘర్షణను పరిష్కరించడంపై భారత ప్రధాని నరేంద్ర మోదీకి చాలా చక్కటి ఆలోచనలు ఉన్నాయని రష్యా అధ్యక్షుడు పుతిన్ చెప్పారు.



మాస్కో: రష్యా--ఉక్రెయిన్ సంఘర్షణను పరిష్కరించడంపై భారత ప్రధాని నరేంద్ర మోదీకి చాలా చక్కటి ఆలోచనలు ఉన్నాయని రష్యా అధ్యక్షుడు పుతిన్ చెప్పారు. మిగతా 2లో

- ➤ఆ ప్రాజెక్టును ఏపీలో ఏర్పాటు చేసేలా చూడాలి..
- ➤శ్రీసిటీలో ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి
- ➤పాన్ ఐఐటీ సమ్మిట్ జరుగుతున్న ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించిన ముఖ్యమంత్రి
- ➤ఆక్సి ఏరోస్పేస్ సంస్థ రూపొందించిన డ్రోన్ ను పరిశీలించిన ముఖ్యమంత్రి
- ➤ఏపీ అభివృద్ధిలో టెక్నాలజీ వినియోగంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పెషల్ ఫోకస్ పెట్టారు.
- ➤జయవాడ అంబేద్కర్ కళావేదికలో ఈరోజు (శనివారం) జరిగిన పాన్ ఐఐటీ సమ్మిట్‌లో టెక్నాలజీ ఆవిష్కరణలను సీఎం ప్రోత్సహించారు
- ➤పాన్ ఐఐటీ సమ్మిట్ జరుగుతున్న ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పలు స్టాళ్లను సందర్శించారు. ఆక్సి ఏరోస్పేస్ సంస్థ రూపొందించిన డ్రోన్‌ను పరిశీలించారు.
- ➤ఆ సంస్థ ప్రతినిధుల కోరిక మేరకు డ్రోన్‌పై సంతకం చేశారు. అలాగే, వివిధ స్టార్టప్‌లు, ఐఐటీయన్ల నూతన ఆవిష్కరణలను ముఖ్యమంత్రి పరిశీలించారు
- ➤పెట్రోలుతో నడిచే టూవీలర్లను గంటల్లో ఈవీలుగా కన్వర్ట్ చేసే సంస్థ ఏర్పాటు చేసిన స్టాల్‌ను సీఎం చంద్రబాబు సందర్శించారు

## ఏపీ అభివృద్ధిలో టెక్నాలజీ వినియోగంపై

# సీఎం స్పెషల్ ఫోకస్

## అంబేద్కర్ కళావేదికలో పాన్ ఐఐటీ సమ్మిట్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు



ఏపీ అభివృద్ధిలో టెక్నాలజీ వినియోగంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పెషల్ ఫోకస్ పెట్టారు. విజయవాడ అంబేద్కర్ కళావేదికలో ఈరోజు (శనివారం) జరిగిన పాన్ ఐఐటీ సమ్మిట్‌లో టెక్నాలజీ ఆవిష్కరణలను సీఎం ప్రోత్సహించారు. మిగతా 2లో

## శ్రీసిటీ బాయిలర్ పేలుడు ఘటనపై పీవీఎన్ మాధవ్ దిగ్భ్రాంతి



- ❖నలుగురి మృతి అత్యంత విషాదకరం.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ❖పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలపై తక్షణమే ప్రత్యేక తనిఖీలు చేపట్టాలి
- ❖తిరుపతి జిల్లా శ్రీసిటీలోని ఓ ప్రైవేట్ పరిశ్రమలో వాటర్ బాయిలర్ పేలి నలుగురు మృతి చెందిన ఘటనపై భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

అమరావతి: తిరుపతి జిల్లా శ్రీసిటీలోని ఓ ప్రైవేట్ పరిశ్రమలో

## భారత మహిళా హాకీ జట్టుకు వైఎస్ జగన్ అభినందనలు



- ▶▶శ్రీసిటీలో జరిగిన ప్రమాదంపై వైయస్ జగన్ దిగ్భ్రాంతి
- ▶▶మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి
- ▶▶తిరుపతి జిల్లా శ్రీసిటీ లోని ఓ ప్రైవేట్ పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో నలుగురు మృతి చెందడంపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

తిరుపతి జిల్లా శ్రీసిటీ లోని ఓ ప్రైవేట్ పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో నలుగురు మృతి చెందడంపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిగతా 2లో

## దేశవ్యాప్త నిరసనలకు డిజిటల్ వేదిక.. రాహుల్ గాంధీ 'సత్యాగ్రహ'

- ●దేశంలో వివిధ సమస్యలపై ఒంటరిగా పోరాడుతున్న ప్రజల గొంతుకలను ఒకే తాటిపైకి తీసుకువచ్చేందుకు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇవాళ (శనివారం) 'సత్యాగ్రహ' అనే నూతన డిజిటల్ వేదికను ప్రారంభించారు.
- ●దేశంలోని విభిన్న ప్రాంతాల్లో జరుగుతున్న సమస్యల నిరసనలను, ఉద్యమాలను ఒక ఇంటరాక్టివ్ మ్యాప్ ద్వారా ఒకే చోట అనుసంధానించడమే ఈ వెబ్‌సైట్ ప్రధాన ఉద్దేశం.



దేశంలో వివిధ సమస్యలపై ఒంటరిగా పోరాడుతున్న ప్రజల గొంతుకలను ఒకే తాటిపైకి తీసుకువచ్చేందుకు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ (శనివారం) 'సత్యాగ్రహ' అనే నూతన డిజిటల్ వేదికను ప్రారంభించారు. మహాత్మా గాంధీ 157వ జయంతి మిగతా 2లో

2

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com



## ప్రధాని మోదీకి చక్కటి ఆలోచనలున్నాయి

ప్రతి సమావేశంలోనూ మోదీ ఈ విషయాన్ని ప్రస్తావిస్తుంటారని తెలిపారు. గురువారం జరిగిన వాల్డాయ్ ఇంటర్నేషనల్ డిస్కషన్ క్లబ్ వార్షిక సమావేశంలో పుతిన్ మాట్లాడారు. "యుద్ధాలను ముగించడంపై ప్రధానమంత్రి మోదీ వైఖరి విషయానికి వస్తే.. మా ఇద్దరి మధ్య చాలా మంచి స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయి. ఉక్రెయిన్ సంఘర్షణను ముగించే అంశాన్ని ఆయన నిరంతరం ప్రస్తావిస్తూ ఉంటారు. రష్యా–ఉక్రెయిన్ ఘర్షణ గురించి ప్రశ్నలు అడిగే ప్రపంచ నాయకుల్లో మోదీ ఒకరని నేను చెప్పగలను. మేము జరిపే ప్రతి సమావేశంలోనూ మోదీ ఈ అంశాలను ప్రస్తావిస్తారు. ప్రత్యేక ఆసక్తిని కనబరుస్తారు. పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారాలను కనుగొనే లక్ష్యంతో మోదీ వద్ద చాలా మంచి ఆలోచనలు ఉన్నాయి"అని పుతిన్ స్పష్టంచేశారు. అలాగే బుధవారం ఓ సదస్సులో పుతిన్ ప్రసంగించారు. భారతదేశ సాంస్కృతిక వైవిధ్యం, ఐక్యత పట్ల ప్రశంసల వర్షం కురిపించారు. భారతదేశం తన విస్తృతి, వైవిధ్యంతో అందరినీ ఆశ్చర్యపరుస్తోందని అన్నారు. "ఈ విషయం చాలా తక్కువ మందికి తెలుసు. 150 కోట్ల మంది జనాభాలో 60 కోట్ల మంది మాత్రమే హిందీని మాట్లాడతారు. మిగిలిన వారు తమ మాతృ భాషలను మాట్లాడతారు. అయినప్పటికీ వారందరూ కలిసిమెలిసి జీవిస్తున్నారని మోదీ నాకు చెప్పారు. ఇది నిజంగా అద్భుతం, ప్రశంసనీయం. వైవిధ్యం, ఐక్యత కలిసి ఉండగలవని చెప్పడానికి భారతీయ సంస్కృతిలో ఒక ప్రత్యేకత ఉంది. అది కచ్చితంగా ఒక ఉదాహరణగా నిలుస్తుంది. నిజంగానే మనం నేర్చుకోవాల్సిన విషయం"అని కొనియాడారు.

## దేశవ్యాప్త నిరసనలకు డిజిటల్ వేదిక.. రాహుల్ గాంధీ 'సత్యాగ్రహ'

ముగిసిన మరుసటి రోజే, ఆయన అహింసాత్మక పోరాట సిద్ధాంతం స్ఫూర్తితో రూపొందించిన ఈ ప్లాట్‌ఫామ్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.

డిజిటల్ ప్లాట్‌ఫామ్ ప్రధాన లక్ష్యం

దేశంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న సమస్యల నిరసనలను, ఉద్యమాలను ఒక ఇంటరాక్టివ్ మ్యాప్ ద్వారా ఒకే చోట అనుసంధానించడమే ఈ వెబ్‌సైట్ ప్రధాన ఉద్దేశం. ఒకే తరహా సమస్యలపై వేర్వేరు ప్రదేశాల్లో పోరాడుతున్న వ్యక్తులు, సంఘాలు ఒకరినొకరు గుర్తించి మద్దతు తెలుపుకోవడానికి ఇది సహాయపడుతుంది. 'దేశంలో సత్యం, న్యాయం అణచివేతకు గురవుతున్న ప్రతి చోటా ప్రజలకు అండగా నిలవడం ప్రతిపక్ష నాయకుడిగా నా బాధ్యత' అని రాహుల్ గాంధీ తన వీడియో సందేశంలో పేర్కొన్నారు. వీధిపోరాటాల నుంచి పార్లమెంట్ వరకు, అలాగే లేఖల ద్వారా బాధితులకు మద్దతుగా నిలుస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## చంద్రబాబుకు ఇప్పుడు యంగ్ హార్డ్ వేర్ టీమ్ అండగా ఉంది

అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఏపీని మార్చడమే తమ ఉమ్మడి లక్ష్యమని అన్నారు."ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రస్తుతం 4.0 ఆపరేటింగ్ సిస్టమ్‌తో మరింత ఉత్సాహంగా పనిచేస్తున్నారు. ఆయనకు ఇప్పుడు ఒక యంగ్ హార్డ్‌వేర్ టీమ్ అండగా ఉంది. మా శాసనసభ్యుల్లో 50 శాతం మంది మొదటిసారి గెలిచినవారే. 25 మంది మంత్రుల్లో 17 మంది తొలిసారి మంత్రులయ్యారు. అనుభవజ్ఞులైన సాఫ్ట్‌వేర్, ఈ యువ, డైనమిక్ హార్డ్‌వేర్ కలయికే నేటి ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేకంగా నిలబెడుతోంది. ప్రతి రంగంలోనైనా ఆంధ్రప్రదేశ్ నంబర్ వన్‌గా ఉండాలన్నదే మా స్పష్టమైన విజన్" అని లోకేశ్ వివరించారు. 5 లక్షల మందికి పైగా ఐటీ గ్రాడ్యుయేట్లను కలిపే పాన్ ఐఐటీ సదస్సు ఏపీలో జరగడం ఆనందంగా ఉందన్నారు. అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి భారత్‌కు ఒక దశాబ్దం పడుతుంది, ఆ స్వర్ణ దశాబ్దం మనదే కావాలని ఆకాంక్షించిన లోకేశ్, దీనికి తమ ప్రభుత్వం '3ఎ' మంత్రాన్ని అనుసరిస్తోందని తెలిపారు. "మొదటిది స్పీడ్ (వేగం), రెండోది సర్వీస్ (సేవ), మూడోది స్టెబిలిటీ (స్థిరత్వం). ప్రజలు మాకు ఇచ్చింది ఐదేళ్ల సమయం. ఈ సమయంలోనే ఫలితాలు చూపించాలి. కేవలం ఎంఓయూలు కుదుర్చుకుని వాటిని మర్చిపోయే రకం కాదు. ప్రాజెక్టులను వాస్తవ రూపంలోకి తెచ్చి ఉద్యోగాలను సృష్టించడమే తమ పని. పరిశ్రమదారులను మేము 'జాతి నిర్మాణకర్తలు'గా భావిస్తున్నాం. వారితో కలిసి పనిచేస్తూ, ప్రపంచ స్థాయి పాలన అందించడమే మా సేవా దృక్పథం. ఇక మూడోది స్థిరత్వం. మా పాలసీలు కాలపరీక్షకు, రాజకీయ మార్పులకు తట్టుకుని నిలబడేలా ఉంటాయి" అని ఆయన అన్నారు. ఇందుకు ఉదాహరణగా, గత కేసులన్నింటిని ~× ద్వారా విశ్లేషించి, న్యాయపరమైన చిక్కులు రాకుండా 16,000 ఉపాధ్యాయుల నియామక ప్రక్రియను చేపట్టామని గుర్తుచేశారు. కేవలం కాగితాలపై హామీలు కాకుండా, వాస్తవంగా అమలవుతున్న ప్రాజెక్టుల గురించి లోకేశ్ సవివరంగా మాట్లాడారు. "ఏపీలో నమో అంటే నాయుడు జీ, మోదీజీ జోడీ. డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వం ఉండటం వల్లే పనులు వేగంగా జరుగుతున్నాయి.

## కాంగ్రెస్, బీఆర్‌ఎస్ మధ్య 'అవినీతి' ఒప్పందం

సుపరిపాలన అందిస్తుంటే, తెలంగాణలో మాత్రం ఎవరు ఎక్కువ అవినీతి చేయాలనే అంశంపై కాంగ్రెస్, బీఆర్ఎసలు పోటీ పడుతున్నాయని విమర్శించారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో బీఆర్ఎస్ నేతల అవినీతి చిట్టా విప్పి అరెస్టులు చేస్తామని ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ పార్టీ.. నేటికీ ఒక్క కేసులోనూ అరెస్టు చేయలేదని మండిపడ్డారు. గత ప్రభుత్వం తెచ్చిన వివాదాస్పద జీవో 317ను బీజేపీతో పాటు ఉపాధ్యాయులు తీవ్రంగా వ్యతిరేకించారని, దానికి ప్రత్యామ్నాయంగా తెచ్చిన జీవో 190ని సైతం సరిగ్గా అమలు చేయడం లేదని విమర్శించారు. జీవో 190 పరిధిలో దాదాపు 4,000 మందికి బదిలీలు/డిప్యుటేషన్లు రావాల్సి ఉండగా, 100 నుంచి 200 మందికి మాత్రమే ఇచ్చారని ఆరోపించారు. దీనిపై గాంధీభవన్ ఎదుట ఆందోళన చేపట్టిన ఉపాధ్యాయులను అక్రమంగా అరెస్టు చేయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అన్నదాతలను ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణమే 'రైతు భరోసా' నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం సందర్భంగా బీజేపీస్టేట్ సినిమా సెల్ కో–కన్వీనర్ వైభవ్ సూర్య ఆధ్వర్యంలో టీవీ నటులు స్వర్ణలత, లక్ష్మణ్, సీనియర్ కెమెరామెన్లు సురేష్, మహేష్ బీజేపీలో చేరారు. తెలంగాణలో అధికార కాంగ్రెస్, గతంలో పాలించిన బీఆర్ఎస్ మధ్య పరస్పర అవినీతి బాగోతాలను కప్పిపుచ్చుకునే 'క్విడ్ ప్రో కో' నడుస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు విమర్శించారు. మొన్న సిరిసిల్ల సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ప్రభుత్వ మంత్రులు, కుటుంబీకుల ఆస్తులపై ఆరోపణలు చేస్తే దానికి ప్రతిగా బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ అవినీతిపై ఆరోపణలు చేసుకుంటున్నారే తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని దుయ్యబట్టారు.

## శ్రీసిటీ బాయిలర్ పేలుడు ఘటనపై పీవీఎన్ మాధవ్ దిగ్భ్రాంతి

మృతి చెందిన ఘటనపై భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో నలుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి అత్యుత్తమ వైద్యం అందించాలని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు జరిపి, నిర్లక్ష్యం లేదా భద్రతా ప్రమాణాల ఉల్లంఘనకు పాల్పడినట్లు తేలితే బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పీవీఎన్ మాధవ్ డిమాండ్ చేశారు. దర్యాప్తు నివేదికను పారదర్శకంగా వెల్లడించాలని కోరారు. అలాగే శ్రీసిటీతో పాటు రాష్ట్రంలోని అన్ని పారిశ్రామిక ప్రాంతాల్లో బాయిలర్లు, ఇతర ప్రమాదకర పరికరాల భద్రతా ప్రమాణాలపై తక్షణ ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల భద్రత విషయంలో రాజీ పడకుండా, నిబంధనలు ఉల్లంఘించే పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రతి పరిశ్రమలో భద్రతా ఆడిట్ నిర్వహించి, లోపాలను వెంటనే సరిదిద్దేలా చర్యలు తీసుకోవాలని పీవీఎన్ మాధవ్ సూచించారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా నిలవాలని కోరారువ్యవసాయ రంగా న్ని ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానం చేస్తూ.. యువతలో వ్యవసాయ నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా మదనపల్లెలో ఐఎస్ఏ ఏర్పాటవుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. జీహెచ్‌హెచ్, ఐఎ?సఏ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో దేశంలోనే తొలిసారిగా ఐఎస్‌బీని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. నేడు గాంధీ జయంతి రోజున రాయలసీమలో ఐఎస్ఏకి శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ రాయలసీమను దేశ ఆర్థిక అభివృద్ధిలో కీలకమైన 'పవర్ హౌస్ ఆఫ్ ఇండియా'గా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నారని ప్రశంసించారు. ఇటీవల ప్రధాని 'మన్ కీ బాత్'లో రాయలసీమకు చెందిన యువ రైతు వాసుదేవరెడ్డి గురించి ప్రస్తావించారని గుర్తుచేశారు.

## భారత మహిళా హాకీ జట్టుకు వైఎస్ జగన్ అభినందనలు

శ్రీ వైయస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు శ్రీ వైయస్ జగన్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులు ఈ తీవ్ర విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యసేవలు అందించి, వారు త్వరగా కోలుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. అలాగే బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలిచి, తగిన సహాయం అందించాలని శ్రీ వైయస్ జగన్ కోరారు. భారత మహిళా హాకీ జట్టుకు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ అభినందనలు తెలిపారు. ఆసియా క్రీడల్లో గోల్డ్ మెడల్ సాధించటంపై వైఎస్ జగన్ హర్షం వ్యక్తం చేశారు. స్వర్ణ పతకం సాధించడం దేశానికే గర్వకారణమని ప్రశంసలు కురిపించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా.. ఆసియా క్రీడల్లో గోల్డ్ మెడల్ సాధించిన భారత మహిళా హాకీ జట్టుకు అభినందనలు. డిఫెండింగ్ ఛాంపియన్ చైనాను 1--0తో ఓడించి.. 44 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ.. స్వర్ణ పతకం సాధించడం దేశానికే గర్వకారణం. ఆద్యంతం అద్భుతమైన పోరాట పటిమను ప్రదర్శించిన భారత జట్టు.. ముఖ్యంగా డిఫెన్స్‌లో అసాధారణ ప్రతిభ కనబరిచింది. కీలక సమయంలో కెప్టెన్ సవితా పునియా పెనాల్టీ స్ట్రోక్‌ను అడ్డుకోవడం మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. ఈ విజయంతో 2028 లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌కు భారత్ నేరుగా అర్హత సాధించడం మరింత ఆనందదాయకం. దేశం గర్వించేలా చేసిన భారత క్రీడాకారిణులందరికీ అభినందనలు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను' అని పోస్టు చేశారు.

# పిల్లల ఆన్‌లైన్ భద్రతకు ప్రత్యేక ఫ్రేమ్‌వర్క్

తెలంగాణ హైకోర్టు, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థతో సంప్రదింపులు జరిపి ఈ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించాలని సూచించారు. మహిళలు, పిల్లల సంరక్షణే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఫ్రేమ్‌వర్క్ ద్వారా న్యాయ సేవలను రాష్ట్రంలోని ప్రతీ గ్రామానికి విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు సీఎం కీలక సూచనలు చేశారు. పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలను గమనించేటప్పుడు తీర్పులిచ్చేలా కాకుండా ఆసక్తిగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. "క్యూరియస్‌గా ఉండండి, జడ్జ్‌మెంటల్‌గా కాదు" అని ఆయన హితవు పలికారు. సైబర్ క్రైమ్ ఫిర్యాదుల కోసం 1930, చైల్డ్ హెల్ప్‌లైన్ కోసం 1098 నంబర్లను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఇప్పటికే భరోసా సెంటర్లు, దేశంలోనే మొదటి చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టు, సైబర్‌హర్ యాప్ వంటివి సమర్థంగా పనిచేస్తున్నాయని సీఎం గుర్తుచేశారు. విద్యా, వైద్యంపై జిల్లాల వారీగా అధికారులు ప్రతి వారం సమీక్షించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో విద్యా, వైద్యంపై సీఎంవో అధికారులతో ఈరోజు (శనివారం) వీజ౨=ణలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. నిర్మాణంలోని ప్రధాన ఆస్పత్రులపై సీఎం ఆరా తీశారు. ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్, ఉస్మానియా ఆస్పత్రుల పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. ఆస్పత్రుల నిర్మాణం పూర్తయ్యే నాటికి సిబ్బంది నియామకాలు పూర్తి చేయాలని మార్గనిర్దేశం చేశారు.

ఆస్పత్రులనూ క్షేత్రస్థాయిలో పరిశీలించాలి..

వైద్యులు, ఇతర సిబ్బంది అవసరాలను ముందుగానే గుర్తించాలని సీఎం సూచించారు. అత్యాధునిక వైద్య పరికరాల కొనుగోలును వేగవంతం చేయాలని నిర్దేశించారు. ఆయా ఆస్పత్రులు పూర్తయ్యే నాటికి అన్ని వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లను అధికారులు తప్పనిసరిగా సందర్శించాలని ఆదేశించారు. జిల్లాల్లోని ఆస్పత్రులనూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు.

డిసెంబరులో భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్..

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అధికారులను సీఎం ఆదేశించారు. అవసరమైన చోట ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు చేపట్టాలని సూచించారు. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026 ఏర్పాట్లపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. డిసెంబరులో భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమ్మిట్ ఏర్పాట్లు, అతిథులు, పెట్టుబడులపై పకడ్బందీ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. ఈ మేరకు ఇవాళ సీఎంవో అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించిన ఆయన.. ఆస్పత్రుల నిర్మాణాలు, సిబ్బంది నియామకాలు, సీజనల్ వ్యాధుల కట్టడి, రాబోయే గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రుల పనులను సీఎం అడిగి తెలుసుకున్నారు. ఎల్బీనగర్, అల్వాల్ ప్రాంతాల్లో నిర్మిస్తున్న ఆస్పత్రుల పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా వరంగల్, ఉస్మానియా ఆస్పత్రుల నిర్మాణాలను కూడా నిర్ణీత గడువులోగా త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కొత్తగా నిర్మిస్తున్న ఆస్పత్రులు పూర్తయ్యేలోపే అక్కడ అవసరమైన వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది నియామక ప్రక్రియను ముందస్తుగా ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. అంతేకాకుండా, ఆసుపత్రులకు అవసరమైన అత్యాధునిక వైద్య పరికరాల (వీవ౨అఝిశ్రీ జునబఅజూఎవత్) కొనుగోలు ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు. ఇక జిల్లాల్లో కలెక్టర్లు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో విధిగా పర్యటించాలని తేల్చిచెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, ఆసుపత్రులను స్వయంగా సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రస్తుత సీజన్‌లో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల వైద్య శాఖ పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని, తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

# ఏపీ అభివృద్ధిలో టెక్నాలజీ వినియోగంపై సీఎం స్పెషల్ ఫోకస్

పాన్ ఐఐటీ సమ్మిట్ జరుగుతున్న ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పలు స్టాళ్లను సందర్శించారు. ఆక్సి ఏరోస్పేస్ సంస్థ రూపొందించిన డ్రోన్‌ను పరిశీలించారు. ఆ సంస్థ ప్రతినిధుల కోరిక మేరకు డ్రోన్‌పై సంతకం చేశారు. అలాగే, వివిధ స్టార్టప్‌లు, ఐఐటీయన్ల నూతన ఆవిష్కరణలను ముఖ్యమంత్రి పరిశీలించారు. పెట్రోలుతో నడిచే టూవీలర్లను గంటల్లో ఈవీలుగా కన్వర్ట్ చేసే సంస్థ ఏర్పాటు చేసిన స్టాల్‌ను సీఎం చంద్రబాబు సందర్శించారు. సాధారణ వాహనాలను ఈవీలుగా కన్వెర్ట్ చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాజెక్టును ఏపీలో ఏర్పాటు చేసేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. ముఖాన్ని స్కాన్ చేసి హెల్త్ రిపోర్టు ఇచ్చే యాప్ తయారు చేసిన సంస్థ స్టాల్‌ను కూడా సందర్శించారు. నిమిషాల వ్యవధిలో ప్రాథమిక రిపోర్టు ఇవ్వగలమని సీఎంకు సదరు సంస్థ ప్రతినిధులు వివరించారు. స్వర్ణాంధ్ర–10 సూత్రాల అమల్లో టెక్నాలజీ వినియోగం ద్వారా సమర్థవంతంగా అమలు చేసే అంశంపై తమ ఐడియాలను ముఖ్యమంత్రికి వివరిస్తూ చిన్నారులు ప్రజెంటేషన్ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులను అభినందించారు. చిన్నారులతో కలిసి సీఎం చంద్రబాబు గ్రూప్ ఫొటో దిగారు. తిరుపతి జిల్లా శ్రీసిటీలోని ప్రైవేట్ పరిశ్రమలో వాటర్ బాయిలర్ పేలి నలుగురు మృతి చెందిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శ్రీసిటీలోని ఓ పరిశ్రమలో జరిగిన ఈ ప్రమాదంపై సీఎం అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాయిలర్ పేలిన సమయంలో ఘటనా స్థలంలోనే ఇద్దరు చనిపోయారని, మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారని తెలిపారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తికి చికిత్స కొనసాగుతోందని వివరించారు. మృతుల కుటుంబాలకు సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని అధికారులను ఆదేశించారు. సంస్థ ప్రతినిధుల కోరిక మేరకు డ్రోన్ పై సంతకం చేసిన సీఎం వివిధ స్టార్టప్ లు, ఐఐటీయన్ల నూతన ఆవిష్కరణలను పరిశీలించిన ముఖ్యమంత్రి. పెట్రోలుతో నడిచే టూవీలర్లను గంటల్లో ఈవీలుగా కన్వర్ట్ చేసే సంస్థ ఏర్పాటు చేసిన స్టాల్ సందర్శించిన సీఎం చంద్రబాబు. సాధారణ వాహనాలను ఈవీలుగా కన్వెర్ట్ చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్న సీఎం చంద్రబాబు. ఈ ప్రాజెక్టును ఏపీలో ఏర్పాటు చేసేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశం. ముఖాన్ని స్కాన్ చేసి హెల్త్ రిపోర్టు ఇచ్చే యాప్ తయారు చేసిన సంస్థ స్టాల్ సందర్శించిన సీఎం చంద్రబాబు. నిమిషాల వ్యవధిలో ప్రాథమిక రిపోర్టు ఇవ్వగలమని సీఎం వివరించిన సదురు సంస్థ ప్రతినిధులు. స్వర్ణాంధ్ర–10 సూత్రాల అమలులో టెక్నాలజీ వినియోగం ద్వారా సమర్థవంతంగా అమలు చేసే అంశంపై తమ ఐడియాలను సీఎంకు వివరిస్తూ ప్రజెంట్ చేసిన చిన్నారులు. చిన్నారులను అభినందించిన ముఖ్యమంత్రి.. చిన్నారులతో కలిసి గ్రూప్ ఫొటో దిగిన సీఎం చంద్రబాబు. స్వర్ణాంధ్ర సాధన ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజల భాగస్వామ్యంతోనే అది ఉద్యమంగా మారుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా విజయవాడలో జరిగిన స్వచ్ఛ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. వ్యక్తిగత పరిశుభ్రత నుంచి ఇల్లు, పాఠశాల, కార్యాలయం, గ్రామం, పట్టణం వరకు ప్రతి స్థాయిలో మార్పు రావాలని ఈ సందర్భంగా సీఎం కోరారు. ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛతా కార్యక్రమాలకు కేటాయించాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, ఆస్పత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్‌స్టేషన్లు, రైతు బజార్లు, పరిశ్రమలు, స్వచ్ఛతపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లను స్వచ్ఛ అవార్డులతో సత్కరిస్తున్నామని చెప్పారు. ప్రతి ఇంటికి, పాఠశాలకు, గ్రామ పంచాయతీకి, మున్సిపాలిటీకి స్వచ్ఛత ఆధారంగా ర్యాంకులు ఇవ్వాలని సీఎం సూచించారు. చెత్తను సమస్యగా కాకుండా సంపదగా మార్చే విధానాన్ని అవలంభించాలన్నారు. రాష్ట్రంలో ఇంకా సుమారు 8లక్షల టన్నుల చెత్త తొలగించాల్సి ఉందని సీఎం తెలిపారు. జీరో గార్బేజ్ లక్ష్యాన్ని చేరుకునే వరకు అధికారులను వెంటాడతానన్నారు. రూఫ్‌టాప్ సోలార్‌ను విస్తృతంగా ప్రోత్సహించాలని సూచించారు. స్వచ్ఛ చల్లపల్లిని స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలో స్వచ్ఛతా కార్యక్రమాలు అమలు చేద్దామన్నారు. ఏటా అక్టోబరు 2 తేదీన నెట్‌జీరో, స్వచ్ఛతపై పనిచేసినవ్యక్తులు, సంస్థలకు అవార్డులు ఇచ్చే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. అనంతరం స్వచ్ఛతా వారియర్లు, ఎన్జీవో సంస్థలకు స్వచ్ఛాంధ్ర–2026 అవార్డులను ముఖ్యమంత్రి ప్రదానం చేశారు. స్వచ్ఛ కాలనీలు, అసోసియేషన్లు, సంస్థలకు ఈ అవార్డులు దక్కాయి. నెట్‌జీరో అంశంపై ఐఐటీ కాన్పూర్–స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మధ్య సీఎం సమక్షంలో ఎంఓయూ కుదుర్చుకున్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ, ఐఐటీ కాన్ఫూర్ ప్రతినిధులు ఒప్పందంపై సంతకాలు చేశారు. రాష్ట్రంలో చెత్త సమస్య పరిష్కారానికి సీఎం శాశ్వత ప్రణాళిక రూపొందించారని మంత్రి నారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరాం, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లాల నుంచి స్వచ్ఛాంధ్ర అవార్డు గ్రహీతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. వేతన సవరణ కమిషన్ కాలపరిమితిని ఆరు నెలలకు కుదించాలని బహుజన్ టీచర్స్ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూపతి రామారావు, చిట్టేటి రమేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 11వ పీఆర్సీ గడువు ముగిసి ఇప్పటికే మూడేళ్లు అయ్యిందన్నారు. అందువల్ల ఆరు నెలల్లో కమిషన్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆసియా క్రీడలు 2026లో భారత పురుషుల క్రికెట్ జట్టు స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 19 పరుగుల తేడాతో విజయం సాధించి, మరోసారి ఆసియా ఛాంపియన్‌గా నిలిచింది.

# స్థానికానికి లీగల్ సెల్ పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలి

వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర, జిల్లా ప్రతినిధులతో నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ.. గత రెండున్నరేళ్లుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా ప్రతినిధులకు లీగల్ సెల్ గట్టిగా అండగా నిలిచిందని అభినందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులకు అవసరమైన కుల ధ్రువీకరణ పత్రాలు, నో డ్యూస్ సర్టిఫికెట్లు, ఇతర పత్రాలను ముందుగానే సిద్ధం చేసుకునేలా సహకరించాలని సూచించారు. నామినేషన్ల దాఖలు, స్క్రూటినీ, పోలింగ్ సందర్భంగా ఎదురయ్యే సమస్యలపై వెంటనే స్పందించే వ్యవస్థ ఉండాలన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అన్నింటిలోనూ విఫలమై సజావుగా స్థానిక ఎన్నికలు జరిగితే వైఎస్సార్సీపీని ఎదుర్కోలేమన్న కారణంతో పోలీసులను, అధికారులను ఉపయోగించి అక్రమ కేసులు, వేధింపుల ద్వారా భయభ్రాంతులకు గురిచేసినా ధీటుగా ఎదుర్కొనేందుకు వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ సన్నద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకుని లీగల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి, జిల్లా పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ సమన్వయకర్తలతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అవసరమైన చోట న్యాయవాదులను అందుబాటులో ఉంచాలన్నారు. రాష్ట్ర స్థాయిలో కూడా సెంట్రల్ ఆఫీస్‌లో లీగల్ వార్‌రూమ్ తరహా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు. లీగల్ సెల్ నాయకులు టీమ్ స్పిరిట్‌తో పనిచేయాలని, యువ న్యాయవాదులతో పాటు పార్టీ పట్ల సానుభూతి కలిగిన అనుభవజ్ఞులైన న్యాయవాదుల సేవలను కూడా వినియోగించుకోవాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు అన్ని స్థానాల్లో పోటీ చేసేలా అవసరమైన న్యాయ సహకారం అందించాలని కోరారు. అభ్యర్థులకు కుల ధ్రువీకరణ పత్రాలు, ఎన్‌ఓసీలు, పోలీస్ క్లియరెన్స్ తదితర పత్రాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లీగల్ సెల్ ముందస్తుగా అప్రమత్తంగా ఉండాలన్నారు. నామినేషన్లను అడ్డుకునే ప్రయత్నాలు జరిగితే వెంటనే న్యాయపరంగా స్పందించాలని సూచించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు జిల్లా స్థాయి లీగల్ నాయకులు పూర్తి సమయం కేటాయించి పార్టీ అభ్యర్థులకు బ్యాక్‌బోన్‌గా నిలవాలని కోరారు. నియోజకవర్గ స్థాయి లీగల్ సెల్ అధ్యక్షులు పార్టీ ఇన్‌చార్జులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ.. గత ఎన్నికలు, ఉప ఎన్నికల సమయంలో పార్టీ కార్యకర్తలకు లీగల్ సెల్ అందించిన సహకారాన్ని అభినందించారు. నామినేషన్లకు అవసరమైన అన్ని సర్టిఫికెట్లు ముందుగానే సిద్ధం చేయించడం, నామినేషన్లు సక్రమంగా దాఖలు చేయించడం, ఎన్నికల సమయంలో ఎదురయ్యే సమస్యలను రిటర్నింగ్ అధికారుల నుంచి రాష్ట్ర లీగల్ సెల్ వరకు వెంటనే తీసుకెళ్లేలా స్పష్టమైన కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న నియోజకవర్గాలు, ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, ఎన్నికల ప్రక్రియ సాఫీగా జరిగేలా లీగల్ సెల్ ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని కోరారు.

# స్థానిక ఎన్నికలపై జనసేన స్పీడప్.. త్వరలో కొత్త కమిటీల ప్రకటన

వ్యూహాలపై ఆయన నాయకులతో సుదీర్ఘంగా చర్చించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పార్టీ బలాబలాలు, గతంలో సాధించిన ప్రాతినిధ్యం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఈ సమావేశంలో ప్రాథమిక సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయి పరిస్థితిని సమగ్రంగా అంచనా వేస్తూ, పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత నిర్మాణంపై పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీలోని ప్రస్తుతం పనిచేస్తున్న పాత కమిటీలన్నింటినీ తక్షణమే రద్దు చేస్తున్నట్లు ప్రకటిస్తూ, నూతన ఉత్తర్వులు జారీ చేశారు. క్షేత్రస్థాయిలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ, ప్రజల్లో మంచి గుర్తింపు ఉన్న నాయకులకు ప్రాధాన్యం ఇస్తూ త్వరలోనే కొత్త కమిటీలను పునర్వ్యవస్థీకరించి ప్రకటిస్తామని స్పష్టం చేశారు. పార్టీ యంత్రాంగానికి సరికొత్త పునాది వేసేందుకే ఈ సమూల ప్రక్షాళన చేపట్టినట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి తుది వ్యూహం, పొత్తుల నిష్పత్తిపై ముందస్తు నిర్ణయాలు తీసుకోకుండా, ప్రతి నియోజకవర్గం, మండల స్థాయిలో పార్టీ కిందటి బలం ఎంత ఉందనేది సంపూర్ణంగా తెలుసుకున్నాకే అడుగులు వేయాలని నిర్ణయించారు. నియోజకవర్గాల వారీగా పూర్తి సమాచారం, ప్రజాభిప్రాయం, నాయకుల పనితీరు ఆధారంగా నివేదికలు సిద్ధం చేసిన తరువాతే అభ్యర్థుల ఎంపిక మరియు ఎన్నికల ప్రచారంపై స్పష్టమైన తుది నిర్ణయాన్ని వెల్లడిస్తామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తిరుపతి జిల్లా శ్రీసిటీలో జరిగిన ప్రమాద ఘటనపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరా తీశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని దిశానిర్దేశం చేశారు. పరిశ్రమలో బాయిలర్ పేలి నలుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయిన ఘటనపై పవన్ విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఔషధాలు తయారు చేసే ఈ పరిశ్రమలో బాయిలర్ పేలడంతో విధుల్లో ఉన్న నలుగురు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందగా, మరికొందరు గాయపడినట్లు డిప్యూటీ సీఎంకు అధికారులు వివరించారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం చెన్నై అపోలో ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగిన పరిశ్రమలో ప్రస్తుత పరిస్థితిపై డిప్యూటీ సీఎం ఆరా తీశారు. గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే శ్రీ సిటీ పరిధిలోని అన్ని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాల అమలుపై సమీక్ష నిర్వహించి, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ ఘటనపై తక్షణమే సమగ్ర సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు. ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు వెల్లంపల్లి శ్రీనివాస్, రాయన భాగ్యలక్ష్మి, దేవినేని అవినాష్, ఎంపీ మిథున్‌రెడ్డి, పూనూరి గౌతమ్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా..'అహింసా మార్గంలో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన జాతిపిత మహాత్మా గాంధీ. 'జై జవాన్.. జై కిసాన్' నినాదంతో దేశానికి స్ఫూర్తినిచ్చిన మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి. వారిద్దరి పోరాటం, త్యాగం తరతరాలకు ఆదర్శనీయం. ఈ మహనీయుల జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్నాను' అని పోస్టు చేశారు.'జై జవాన్.. జై కిసాన్' నినాదంతో దేశానికి స్ఫూర్తినిచ్చిన మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి గార్ల పోరాటం, త్యాగం తరతరాలకు ఆదర్శనీయం.

# రోడ్ల మరమ్మతులు కూడా చేయించలేని స్థితిలో ప్రభుత్వం ఉంది

ముగిసిందని అన్నారు. సాధారణంగా ప్రతిపక్షం నుంచి అధికార పక్షంలోకి వలసలు ఉంటాయని, కానీ ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉన్నప్పటికీ అధికార కాంగ్రెస్ నుంచి నేతలు ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌లోకి రావడం అసాధారణమని వ్యాఖ్యానించారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో కనీసం రోడ్ల మరమ్మతులు కూడా చేపట్టలేదని, రోడ్లు గుంతలమయంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్నాయని ఆయన విమర్శించారు. అభివృద్ధి పనుల వైఫల్యం కారణంగా ప్రజలు కాంగ్రెస్ నేతలను నిలదీస్తున్నారని, ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్న పార్టీలో ఉండటం కంటే కేసీఆర్ నాయకత్వంలో పనిచేయడమే మేలని భావించి కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని హరీశ్ రావు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చెబుతున్న 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టును ఆయన 'ఫ్యూచర్ లేని సిటీ'గా ఎద్దేవా చేశారు. ఇప్పటికే ఉన్న నివాస ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా, ఇలాంటి ప్రాజెక్టులు చేపట్టడం ఏంటని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో నెలకొన్న విద్యుత్ అభద్రత, సాగునీటి ఎద్దడిపై బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పాత రోజులు తెస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి, నిజంగానే ఆనాటి అంధకారపు కరెంట్ కోతల రోజులను తిరిగితీసుకొచ్చారని ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఎద్దేవా చేశారు. 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వడం దేవుడెరుగు, కనీసం 6 గంటలు కూడా సరఫరా చేయలేక ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసిందని విమర్శించారు. కరెంట్ కోతలకు 'ఎల్ నినో' ప్రభావమే కారణమని నెపం నెట్టి ప్రభుత్వం బాధ్యతల నుంచి తప్పించుకోవాలని చూస్తోందని, కానీ నీళ్లు, కరెంట్ లేక పంటలు ఎండిపోతుంటే రైతన్నల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. పంట పొలాలు ఎండిపోవడంతో కడుపు మండిన మెదక్ జిల్లా రామాయంపేట రైతులు సబ్‌స్టేషన్ ఎదుట ధర్నాకు దిగాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. "పరిపాలన అంటే మైకుల ముందు నిలబడి ఉపన్యాసాలు దంచడం కాదు.. సంక్షోభంలో ఉన్న అన్నదాతకు అండగా నిలవడం" అని సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు సూచించారు. సకాలంలో సాగునీరు, నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించి రైతుల బతుకులను నిలబెట్టడమే ప్రభుత్వ ప్రాథమిక కర్తవ్యమని, ఇప్పటికైనా మాటలు కట్టిపెట్టి వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. త్వరలోనే కొడంగల్‌లో బీఆర్ఎస్ సభను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కడైనా పర్యటించవచ్చని.. సిరిసిల్లలో బలప్రదర్శన చేయాల్సిన అవసరం లేదన్నారు. సిరిసిల్ల ఏమైనా పక్క రాష్ట్రంలో ఉందా అని ప్రశ్నించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక


## సినీ దర్శకుడు శ్రీనివాసరావు మరణం పట్ల సంతాపం వ్యక్తం చేసిన టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ కొండేటి మల్లయ్య.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.:** సినీరంగంలో ఎన్నో వైవిధ్యభరితమైన చిత్రాలను అందించిన ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు మరణం పట్ల టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ కొండేటి మల్లయ్య తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణం తెలుగు చిత్రపరిశ్రమకు, భారతీయ చలనచిత్ర రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. వైవిధ్యమైన కథాంశాలను, వినూత్నమైన ఆలోచనలను తెరపై ఆవిష్కరిస్తూ తెలుగు సినిమాకు కొత్త దారులు చూపిన సృజనాత్మక దర్శకుడని స్మరించుకున్నారు. ప్రయోగాత్మకతకు పెద్దపీట వేస్తూ ఎన్నో చిరస్మరణీయ చిత్రాలను అందించిన సింగీతం శ్రీనివాసరావు తనదైన ముద్రను సినీ చరిత్రలో శాశ్వతంగా వేశారని అన్నారు.దర్శకుడిగానే కాకుండా రచయితగా, ఆలోచనాపరుడిగా, సినిమా పట్ల అపారమైన ప్రేమతో పనిచేసిన కళాకారుడిగా ఆయన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు.సింగీతం శ్రీనివాసరావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కొండేటి మల్లయ్య ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు, సినీ కళాభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## అక్టోబర్ 8న ఆర్టీసీ ఎక్స్ రోడ్ బస్ భవన్ ఎదుట ధర్నా పోస్టర్లు ఆవిష్కరణ

దివ్యాంగులకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం కల్పించాలి

షాద్ నగర్ లో పోస్టర్ను ఆవిష్కరించిన ఎన్పి ఆర్డి సభ్యులు

భారీగా తరలిరావాలని ఎన్పి ఆర్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి పిలుపు



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి భుజంగారెడ్డి డిమాండ్ చేశారు. దివ్యాంగుల హక్కుల సాధన కోసం అక్టోబర్ 8న ఆర్టీసీ ఎక్స్ రోడ్ భవన్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను షాద్‌నగర్ పట్టణ కేంద్రంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా భుజంగారెడ్డి మాట్లాడుతూ.. దివ్యాంగులు విద్య, వైద్యం, ఉపాధి, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర అవసరాల కోసం నిత్యం ప్రయాణాలు చేయాల్సి వస్తోందన్నారు. పరిమిత ఆదాయం కలిగిన అనేక మంది దివ్యాంగులకు ప్రయాణ ఖర్చులు అదనపు భారంగా మారుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు.దివ్యాంగులకు అందాల్సిన హక్కులు, సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో అక్టోబర్ 8న నిర్వహించే ధర్నాను విజయవంతం చేసేందుకు జిల్లాలోని దివ్యాంగులు, హక్కుల సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. దివ్యాంగుల హక్కుల కోసం జరిగే పోరాటానికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్పిఆర్డి టౌన్ ప్రెసిడెంట్ ఎస్ చెన్నయ్య, జిల్లా నాయకులు హెచ్ నెహ్రూ , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు సంక్షేమ ఫలాలు... రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

216 మంది లబ్ధిదారులకు రూ. 1,02,51,000 విలువ గల సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, చెక్కుల పంపిణీ చేసిన మంత్రి



**ఖమ్మం, అక్టోబర్ -4: లోకల్ గైడ్: :** గడప గడపకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక శ్రీ శ్రీ సర్కిల్ వద్ద గల తన నివాసంలో ఖమ్మం రూరల్, ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలోని 216 మంది లబ్ధిదారులకు ఒక కోటి 2 లక్షల 51 వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఇందులో ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 51 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 70 మంది, ఖమ్మం రూరల్ మండలం పరిధిలోని 95 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆపదలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, పేదల కన్నీళ్లు తుడవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరుపేదలకు వైద్య ఖర్చుల భారం కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధిని వేగంగా అందిస్తున్నామన్నారు. అలాగే ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి పథకం ఎంతో ఆసరాగా నిలుస్తోందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## మూడవ డివిజన్ శేషమ్మ గూడెం కు చెందిన పేర్ల శరత్ ప్రమాదవశాత్తు మృతి

మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చి, పదివేల ఆర్థిక సహాయం చేసిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి.





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. :** నల్లగొండ నగరపాలక సంస్థ మూడవ డివిజన్ పరిధిలో శేషమ్మ గూడెం చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త పేర్ల శరత్ కుమార్ ఈ నెల 1 నాడు నిడమనూరు మండలం ముకుందాపురం గ్రామ శివారులో ముధు మాణిక్యం పారుగంత కాలువలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందినాడు. అట్టి మృతదేహాన్ని ఆదివారం శేషమ్మ గూడెం వారి నివాసం వద్ద పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం కుటుంబ సభ్యులకు 10,000. రూ ఆర్థిక సహాయాన్ని అందజేసినారు. ఇట్టి కార్యక్రమంలో నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి , స్థానిక కార్పొరేటర్ పేర్ల మల్లీశ్వరి- చంద్ర, జేరిపోతుల సైదులు, పేర్ల సతీష్ కుమార్,పేర్ల గోవర్ధన్ ,పేర్ల హుస్సేన్, శేఖర్, బొంగరాల సైదులు, పేర్ల గిరి, నాగరాజు చెడుబుద్ధి రామచంద్ర, కార్తీక్ సంజయ్, పండు, తేజ, తదితరులు పాల్గొన్నారు

## ప్రశ్నించి పోరాడే జెఎసి కూటమి గెలిపిద్దాం

అద్దె యూనియన్ల మాయలో పడొద్దు.

కార్మికుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఓటేయాలి

ఆర్టీసీ కార్మికుల పక్షాన శాసనమండలి లో గళం విప్పుతా.

గుర్తింపు సంఘ ఎన్నికల ప్రచారంలో ఎం.ఎల్.సి. నెల్లికంటి సత్యం.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో జరుగుతున్న గుర్తింపు సంఘము ఎన్నికల్లో ఆర్టీసీ కార్మికులు తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఆలోచించి బస్ గుర్తు, నిచ్చెన గుర్తు పై ఓటు వేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యలపై నిరంతరం ప్రశ్నించే, పోరాడే సంఘాలకే ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన కోరారు.నల్లగొండలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాబు టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధమాస్ రెడ్డి లతో కలసి ఆర్టీసీ గుర్తింపు సంఘ ఎన్నికల ప్రచారం ఆదివారం నల్లగొండ ఆర్ టి సి డిపోలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.ఆర్టీసీలో 2016 తర్వాత ఇప్పటివరకు గుర్తింపు సంఘ ఎన్నికలు జరగలేదని, దాదాపు దశాబ్దం తర్వాత జరుగుతున్న ఈ ఎన్నికలు అత్యంత కీలకమైనవని అన్నారు.ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ ముందుకు సాగుతున్న నేపథ్యంలో గుర్తింపు పొందే యూనియన్‌పై పెద్ద బాధ్యత ఉంటుందని తెలిపారు.ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చే ప్రక్రియలో కార్మికులకు ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వ సర్వీస్ రూల్స్, ఆర్టీసీ నిబంధనలు, రెగ్యులేషన్లను సమగ్రంగా పరిశీలించి కార్మికుల ప్రయోజనాలను కాపాడే యూనియన్‌కు మద్దతు ఇవ్వాలని సూచించారు.విలీనం అంశంపై కొందరు యూనియన్ నాయకులు తామే బ్రాండ్ అంబాసిడర్లమన్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నారని ఆయన విమర్శించారు. ఎవరు నిజంగా కార్మికుల కోసం పోరాడారు.ఎవరు రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేశారు.అనేది కార్మికులు గత చరిత్రను పరిశీలించి నిర్ణయించుకోవాలని కోరారు.ఆర్టీసీ కార్మికులు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ హక్కులు, ఉద్యోగ భద్రత, భవిష్యత్తు గురించి ఆలోచించి ఓటు వేయాలని కోరారు.కార్మికుల సమస్యలను చట్టసభలో కూడా బలంగా వినిపిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా బస్సు, నిచ్చేన గుర్తులకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కార్మికులను కోరారు.ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బాబు టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధమాస్ రెడ్డి లు మాట్లాడుతూ2019 తర్వాత ఆర్టీసీలో యూనియన్లు లేకపోయినా కార్మికుల సమస్యలపై తమ పోరాటం కొనసాగిందని సత్యం పేర్కొన్నారు.ధర్నాలు, గేట్ మీటింగ్‌లు, నిరాహార దీక్షలు, నిరసనలు, ఛలో హైదరాబాద్, ఛలో ఇందిరాపార్క్, ఛలో బస్‌భవన్, అసెంబ్లీ ముట్టడి వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ .యు, టి ఎం. యు, ఎన్.ఎం .యు, తో పాటు ఇతర యూనియన్లతో కలిసి జేఏసీ ఏర్పాటు చేసి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమ్మెకు వెళ్లామని గుర్తుచేశారు.కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, వేతనాలు, ప్రభుత్వంలో విలీనం వంటి కీలక అంశాలపై గుర్తింపు సంఘం నిరంతరం పోరాడాల్సిన అవసరం ఉందని అందుకే జేఏసీ కూటమి గెలిపించుకుని హక్కులను సాధించుకుందాం అని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసి రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పల్లా దేవేందర్ రెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడింగ్ శ్రవణ్ కుమార్ పబ్బు వీరస్వామి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కేస్ రెడ్డి టీఎంయూ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బోనగిరి నరేందర్, కూటమి నాయకులు జమాల్ గౌడ్ డీజే రావు బాసాని వెంకటయ్య, కే దయాకర్ ఎస్.కె గులాం రసూల్ ఎల్ స్వామి ఎన్ ఆర్ సి రాజు, లూర్దమ్మ బి శంకరమ్మ ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎండి జానీ, డి వెంకన్న, వి లెనిన్, శంకర్,తదితరులు ఉన్నారు.

## మాదిగ సామాజిక వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి

రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) మహిళా ఇన్‌చార్జ్ రోజా రాణి కూడా పాల్గొని డా. రామకృష్ణకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 04 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** గవర్నర్ కోటాలో ప్రముఖ వైద్యులు, ప్రజాసేవకులు డా. పెరుమాండ్ల రామకృష్ణ మాదిగకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్దలకు మాదిగ హక్కుల దండోరా విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆ సంస్థ మహిళా అధ్యక్షురాలు రోజా రాణి ఒక ప్రకటనలో కోరారు.ఎన్ఎస్‌యూఐ నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన డా. రామకృష్ణ, అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ ప్రజా సమస్యలు, దళిత--బహుజన సంక్షేమం కోసం పనిచేస్తున్నారని మాదిగ హక్కుల దండోరా నాయకులు తెలిపారు. ఎమ్మెల్సీతో పాటు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవికి ఆయన పేరును పరిశీలించాలని కోరుతూ సుమారు 30 మంది మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు లేఖలు ఇచ్చినట్లు పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో పలు కేసులు ఎదురైనా పార్టీని వీడకుండా కాంగ్రెస్‌లోనే కొనసాగారని తెలిపారు. గత ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో టికెట్ దక్కకపోయినా కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి తనకు టికెట్ వచ్చిన సమయంలో ఎంత కష్టపడతారో అదే స్థాయిలో పనిచేసి కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. పార్టీ పట్ల ఆయన చూపిన నిబద్ధతను కాంగ్రెస్ నాయకత్వం గుర్తించాలని కోరారు.రామకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా పేదలు, బలహీన వర్గాలకు వైద్య, సామాజిక సేవలు అందిస్తూ డా. రామకృష్ణ ప్రజల్లో గుర్తింపు పొందారని తెలిపారు. ప్రజాసేవ కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలోని ఉద్యోగానికి రాజీనామా చేసి సేవా కార్యక్రమాల్లో కొనసాగుతున్నారని పేర్కొన్నారు. ఆయన సామాజిక సేవలకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయితో పాటు విదేశాల నుంచి కూడా పలు అవార్డులు లభించినట్లు తెలిపారు.వైద్య రంగంలో అనుభవంతో పాటు ప్రజా సమస్యలపై పనిచేస్తున్న డా. రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం కల్పిస్తే మాదిగలతో పాటు పేదలు, దళిత--బహుజన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం లభిస్తుందని రోజా రాణి పేర్కొన్నారు. ఆయన సేవలు, పార్టీ పట్ల నిబద్ధతను పరిగణనలోకి తీసుకుని ఎమ్మెల్సీ పదవికి అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అధిష్టానాన్ని మాదిగ హక్కుల దండోరా తరపున కోరారు.ఈ కార్యక్రమంలో రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) మహిళా ఇన్‌చార్జ్ రోజా రాణి కూడా పాల్గొని డా. రామకృష్ణకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని

## అక్టోబర్ 6న ఛలో హైదరాబాద్

ఎమ్ఎస్ఎఫ్ జాతీయ సదస్సును విజయవంతం చేయండి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కొలికపోగు కాంతారావు పిలుపు



**లోకల్ గైడ్ : అశ్వారావుపేట :** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అక్టోబర్ 6న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో నిర్వహించనున్న మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) జాతీయ ప్రతినిధుల సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొలికపోగు కాంతారావు మాదిగ పిలుపునిచ్చారు. ?ఈ మేరకు మండల కేంద్రంలో శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ సదస్సు నిర్వహణకు కేవలం మూడు రోజుల గడువు మాత్రమే ఉన్నందున, గ్రామాల్లోని ఉద్యమకారులు, నాయకులు సమష్టిగా కృషి చేయాలన్నారు. మండల పరిధిలోని ప్రతి గ్రామం నుంచి క్రమశిక్షణ, సరైన డ్రెస్ కోడ్ కలిగిన విద్యార్థులను ఎంపిక చేసి హైదరాబాద్‌కు తరలించేందుకు సిద్ధం చేయాలని కోరారు. ?సదస్సు విజయవంతానికి ప్రతి ఒక్క నాయకుడు, నాయకురాలు బాధ్యత తీసుకుని, ఒక్కొక్కరు కనీసం ముగ్గురు విద్యార్థులను సమీకరించి భాగస్వాములను చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల హక్కుల సాధన, సామాజిక న్యాయం కోసం నిర్వహిస్తున్న ఈ సదస్సును విజయవంతం చేసి ఉద్యమ స్ఫూర్తిని చాటాలని ఆయన ఆకాంక్షించారు. ?ఈ విలేకర్ల సమావేశంలో కొలికపోగు క్రాంతికుమార్, రాయల పుల్లారావు, రావూరి వీరయ్య, దాట్ల అశోక్, సాయి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య చిత్ర విశ్లేషణలో నూతన అల్గారిథమ్ ల అభివృద్ధి..

## గీతం పరిశోధకురాలు కందుల రేవతికి పీహెచ్.డీ

-97.29 శాతం కచ్చితత్వంతో వైద్య చిత్రాల వర్గీకరణ..గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఘనత



**పఠాన్ చేరు, అక్టోబర్ 04 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి కందుల రేవతి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'వైద్య చిత్రాల పునరుద్ధరణ, వర్గీకరణ కోసం నూతన అల్గారిథమ్ ల అభివృద్ధి, పనితీరు మూల్యాంకనం' అనే అంశంపై ఆమె సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శకులుగా వ్యవహరించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.విజయ్ కుమార్ ఈ విషయాన్ని ప్రకటనలో వెల్లడించారు. ఈ పరిశోధన కంప్యూటర్-ఎయిడెడ్ డయాగ్నోసిస్ వ్యవస్థలను బలోపేతం చేయడానికి డీప్ లెర్నింగ్, ఫీచర్ ఆప్టిమైజేషన్, న్యూరల్ నెట్ వర్కులు, ఇమేజ్ సెగ్మెంటేషన్ ను ఏకీకృతం చేస్తూ అధునాతన అల్గారిథమ్ లను అభివృద్ధి చేసింది. ప్రతిపాదిత పద్ధతులు 97.29 శాతం వరకు వర్గీకరణ కచ్చితత్వాన్ని సాధించి బేస్ లైన్ విధానాల కంటే మెరుగైన ఫలితాలను చూపాయని తెలిపారు. డాక్టర్ రేవతిని గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ విభాగాధిపతి డాక్టర్ ఎస్.మహబూబ్ బాషా తదితరులు అభినందించారు.

## ఆర్‌పీఐ(ఏ) 69వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

రాబోయే ప్రతి ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేసేందుకు సంస్థాగతంగా సిద్ధమవుతామని రోజా రాణి తెలిపారు.





**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 4 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అత్వాలే) 69 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా లకడీకాపూల్‌లోని పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ జాతీయ ఆర్గనైజర్ కొంపల్లి ప్రభుదాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సౌత్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ ఐరన్ ఈ. శ్రవణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర మహిళా ఇన్‌చార్జ్ రోజా రాణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రోజా రాణి మాట్లాడుతూ.. ఆర్‌పీఐ(ఏ) పార్టీ ప్రతి ఎన్నికల్లోనూ పోటీ చేస్తుందని తెలిపారు. పార్టీ జెండా ప్రతి పల్లెలో ఎగరాలనే లక్ష్యంతో గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తామని చెప్పారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేస్తామని పేర్కొన్నారు.ఆర్‌పీఐ(ఏ) కేవలం ఒక సామాజిక వర్గానికి పరిమితమైన పార్టీ కాదని రోజా రాణి అన్నారు. రెడ్డి, గౌడ్, మైనారిటీలు, క్రైస్తవులు, ముస్లింలతో పాటు వివిధ వర్గాలకు చెందిన వారు పార్టీలో ఉన్నారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు పార్టీలో చేరి ప్రజాస్వామ్య రాజకీయాల్లో భాగస్వాములు కావచ్చని పేర్కొన్నారు.అంబేద్కర్ ఆలోచనా విధానాలను ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో పార్టీ పనిచేస్తోందని ఆమె అన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ, రాబోయే ప్రతి ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేసేందుకు సంస్థాగతంగా సిద్ధమవుతామని రోజా రాణి తెలిపారు

## మిడ్జిల్ లను కరువు మండలంగా ప్రకటించాలి

మిడ్జిల్ బీఆర్ఎస్ మండల మాజీ ఎంపీపీ బరిగెల సుదర్శన్ డిమాండ్



**మిడ్జిల్ ,అక్టోబర్ 04, ( లోకల్ గైడ్. బి బాల్ నారాయణ ):** వర్షాభావ పరిస్థితులు, ప్రాజెక్టుల్లోకి ఆశించిన స్థాయిలో నీరు చేరకపోవడం, కేఎల్ఐ కాలువల ద్వారా సాగునీరు సక్రమంగా అందకపోవడం వల్ల ఈ ఏడాది మిడ్జిల్ మండలంలోని రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ మండల మాజీ ఎంపీపీ సుదర్శన్ అన్నారు.మండలంలోని పరిస్థితులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, మిడ్జిల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించేలా ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సుదర్శన్ మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, ఫలితంగా ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లోకి ఆశించిన స్థాయిలో నీరు చేరలేదని పేర్కొన్నారు. మరోవైపు కేఎల్ఐ కాలువల ద్వారా కూడా రైతులకు అవసరమైన సమయంలో సాగునీరు అందకపోవడంతో పంటల సాగు విస్తీర్ణం తగ్గే పరిస్థితి ఏర్పడిందన్నారు.మండలంలో వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్న రైతులు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తున్నారని, అయితే నీటి కొరత కారణంగా పంటలు దెబ్బతిని రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అధికారులు మండలంలోని గ్రామాల్లో పంటల పరిస్థితిపై సమగ్రంగా సర్వే నిర్వహించాలని కోరారు. అలాగే పంట నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేసి, నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేల చొప్పున పంట నష్టపరిహారాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసేలా ప్రభుత్వానికి నివేదిక పంపాలని మాజీ ఎంపీపీ సుదర్శన్ డిమాండ్ చేశారు.రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టి, కరువు పరిస్థితుల నుంచి రైతులకు ఉపశమనం కల్పించాలని ఆయన కోరారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి



# రెండేళ్లలో రూ. 50 వేల కోట్లు దోచేసిన రేవంత్ అండ్ ఫ్యామిలీ

-బీఆర్ఎస్ నేత మారబోయిన రవి యాదవ్ ఆరోపణ

-సీఎం కుటుంబ బినామీ కంపెనీల లిస్టు విడుదల..సమగ్ర విచారణకు డిమాండ్







**శేరిలింగంపల్లి, అక్టోబర్ 04 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబం రూ. 50 వేల కోట్లకు పైగా అక్రమంగా దోచుకుందని బీఆర్ఎస్ నాయకులు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మజీద్ బండ కు చెందిన మారబోయిన రవి యాదవ్ సంచలన ఆరోపణలు చేశారు. సీఎం కుటుంబానికి చెందిన బినామీ కంపెనీల జాబితాను ఆయన ఆధారాలతో సహా మీడియాకు విడుదల చేశారు. "అనుముల గీతా రెడ్డి పేరిట ఉన్న కంపెనీలు"-గీతా ఆటోమోటివ్ ఎల్ఎల్పి, -గీతా హ్యుందాయ్, -శోధా కన్స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్."రేవంత్ రెడ్డి, సోదరుల పేరిట ఉన్న కంపెనీలు"-భూపాల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, -గోల్కొండ ఫార్మా అండ్ కెమ్ ప్రైవేట్ లిమిటెడ్, -టెస్సెరాక్ట్ అడ్వాన్స్డ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, -ఆర్9 కన్స్ట్రక్షన్స్ ఎల్ఎల్పి, -అర్బన్ ప్రిజం ఇన్ ఫ్రా ఎల్ఎల్పి, -స్వచ్ఛ్ బయో గ్రీన్ ప్రైవేట్ లిమిటెడ్."నిమిషా రెడ్డి అనుముల పేరిట ఉన్న కంపెనీలు" -మైండ్ వాల్ట్ వెంచర్స్ ఎల్ఎల్పి, -కామరాన్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, -గీతా ఆటోమోటివ్ ఎల్ఎల్పి, -6వేల కోట్ల విలువైన 50 ఇంటర్నేషనల్ స్కూల్స్, "గోలుగూరి సత్యనారాయణ రెడ్డి పేరిట ఉన్న కంపెనీలు"-మెడికవర్ హాస్పిటల్స్, -మాక్స్ బీన్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్, -కామరాన్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, -గీతా ఆటోమోటివ్ ఎల్ఎల్పి. ఈ కంపెనీల పేరిట కాంట్రాక్టులు, ఫార్మా, హాస్పిటల్స్, రియల్ ఎస్టేట్, స్కూల్స్ పేరిట వేల కోట్లు అక్రమంగా సంపాదించారని ఆరోపించారు. ఇంత పెద్ద మొత్తంలో అవినీతి జరిగినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. దీనిపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపి, ఈడీ, ఐటీ దాడులు నిర్వహించి నిజాలు నిగ్గు తేల్చాలని మారబోయిన రవి యాదవ్ డిమాండ్ చేశారు.

# భారత్ డేట్స్ తోటలో అనూహ్య సమయంలో ఖర్జూర పుష్పాలు

సహజ సాగు పద్ధతులతో ఖర్జూరాల ఉత్పత్తికి ముందడుగు

తమ వ్యవసాయ ప్రయాణంలో ఇది మరో కీలక ముందడుగని భారత్ డేట్స్ ప్రతినిధి అన్నే సత్యనారాయణ తెలిపారు






**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 4 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** భారత్ డేట్స్ ఆర్గానిక్ ఖర్జూరాల తోటలో సీజన్‌కు భిన్నంగా అనూహ్య సమయంలో ఖర్జూర పుష్పాలు రావడం ప్రారంభమైంది. భారతీయ నేలలో ఖర్జూరాల సాగును విజయవంతంగా కొనసాగిస్తున్న తమ వ్యవసాయ ప్రయాణంలో ఇది మరో కీలక ముందడుగని భారత్ డేట్స్ ప్రతినిధి అన్నే సత్యనారాయణ తెలిపారు.సరైన సాగు పద్ధతులు, ప్రకృతి అనుకూల పరిస్థితులు, నిరంతర శ్రమతో తోటలో ఖర్జూర పంట మంచి ఫలితాలను అందించే దిశగా సాగుతోందన్నారు. ప్రస్తుతం వచ్చిన పుష్పాల నుంచి సుమారు 4 నుంచి 5 నెలల్లో తాజా ఖర్జూరాలు కోతకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.ఖర్జూరాల్లో మేల్, ఫిమేల్ పుష్పాలు ఏర్పడటం పంట దిగుబడిలో కీలకమైన దశగా పేర్కొన్నారు. తోటలో పుష్పించే ప్రక్రియ ప్రారంభం కావడం రైతుల్లోనూ, ఖర్జూరాల సాగుపై ఆసక్తి ఉన్నవారిలోనూ ఉత్సాహాన్ని కలిగిస్తోందన్నారు.భారతదేశంలోనే సహజ పద్ధతుల్లో నాణ్యమైన తాజా ఆర్గానిక్ ఖర్జూరాలను పండించి వినియోగదారులకు అందించడమే తమ లక్ష్యమని అన్నే సత్యనారాయణ తెలిపారు. రైతు శ్రమకు ప్రకృతి అనుకూల పరిస్థితులు తోడైతే వ్యవసాయంలో మంచి ఫలితాలు సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు.

# వివో వేణు కులం పేరుతో దూషించి దాడి చేసిన దుండగను కఠినంగా శిక్షించాలి

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** వివోఏ ను కులం పేరుతో దూషించి దాడి చేసిన దుండగను కఠినంగా శిక్షించాలి. సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి ఎండి సలీం ఒక ప్రకటన కోరారు .వివోఏ ను కులం పేరుతో దూషించి దాడి చేసిన మాజీ సర్పంచ్ భర్త కుప్పల అమర్నాథ్ ను కఠినంగా శిక్షించాలని సిఐటియు జిల్లా కమిటీ కోరుతుంది. ఆదివారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం పి కె మల్లేపల్లి లో ఐకెపి వివో ఏ గా పనిచేస్తున్న గనిపెల్లి మాధవి ని గ్రామ సభలో ప్రజలందరి సమక్షంలో కులం పేరుతో దూషించి దాడి చేసిన మాజీ సర్పంచ్ భర్త కుప్పల అమర్నాథ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గత కొంతకాలంగా సంఘ బంధం రుణాలు తీసుకొని కట్టమని అడిగినందుకు ఆమెను కొంతమందివేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. వివోఏ ను టార్గెట్ గా చేసుకొని అన్యాయంగా అధికారులకు కంప్లైంట్ చేయడం ఆమె పేరు ఆన్లైన్లో నుంచి తొలగించడం జరిగిందని దానిపై కోర్టు తీర్పు వచ్చిన నియమాకం చేయకుండా గ్రామ సభలో న్యాయం చేయాలని మాట్లాడుతున్న వివోఏ గనిపల్లి మాధవిపై దాడి చేయడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. మాధవి పై దాడి చేసిన వారిపై కేసును నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, లేని ఎడల జిల్లా వ్యాప్త ఆందోళనకు సిద్ధమవుతామని వారు తెలిపారు.

# హైదరాబాద్ కోసం క్యూర్ చట్టం 2026 అమలు

కోర్ అర్బన్ ప్రాంతానికి సమగ్ర పాలన

-జీహెచ్ఎంసీ స్థానంలో మూడు కార్పొరేషన్లు -

50 శాతం మహిళలకు రిజర్వేషన్, గ్రీన్ బడ్జెట్ 10 శాతం




**సైబరాబాద్, అక్టోబర్ 04 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన క్యూర్ చట్టం 2026 (కోర్ అర్బన్ రీజియన్) తక్షణమే అమల్లోకి వచ్చింది. ఈ చట్టం ప్రకారం హైదరాబాద్ కోర్ అర్బన్ ప్రాంతాన్ని సమగ్ర విధానంలో నిర్వహించనున్నారు. షెడ్యూల్-1 ప్రకారం క్యూర్ పరిధిలో ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతాలు ఉన్నాయి. ఈ చట్టం ప్రధాన లక్ష్యం రోడ్లు, నీటి సరఫరా, డ్రైనేజీ, చెత్త నిర్వహణ, పార్కులు, ప్రజా ఆరోగ్యం, భవనాలు, రవాణా, పర్యావరణం వంటి అంశాలను సమన్వయంతో నిర్వహించడం. క్యూర్ మొత్తానికి ముఖ్యమంత్రి చైర్మన్ గా క్యూర్ అపెక్స్ గవర్నెన్స్ కౌన్సిల్ ఏర్పాటు కానుంది. అమలు కోసం క్యూర్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, హెచ్ఎండీఏ కమిషనర్, కార్పొరేషన్ కమిషనర్లు, పోలీస్ కమిషనర్లు, జిల్లా కలెక్టర్లు, టీజీఎస్పీడీసీఎల్, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ,హైదరాబాద్ మెట్రో రైల్, టీజీఎస్ఆర్టీసీ, హైడ్రా అధికారులు ఉంటారు. ప్రతి కార్పొరేషన్ కు 5 ఏళ్ల పదవీకాలం ఉంటుంది. ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తారు, ముఖ్యంగా 50 శాతం సీట్లు మహిళలకు రిజర్వ్ చేశారు. మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక, పార్టీ విప్ నిబంధనలు వర్తిస్తాయి. కార్పొరేషన్ బాధ్యతలలో రోడ్లు, మార్కెట్లు, జనన మరణ నమోదు, పార్కులు, పర్యావరణ పరిరక్షణ, మురికివాడల అభివృద్ధి ఉన్నాయి. భవన అనుమతులు డిజిటల్ విధానంలోనే ఇవ్వాలి. ఆస్తి పన్ను, సివిక్ సర్వీస్ ఛార్జీలు, పార్కింగ్ ఛార్జీలు వసూలు చేస్తారు. నీటి సరఫరా బాధ్యత హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీదే. చెత్త నిర్వహణలో భవన వ్యర్థాలను వేరుగా నిర్వహించాలి. అక్రమ డంపింగ్ పై జరిమానా ఉంటుంది. ప్రజా ఆరోగ్య అత్యవసర పరిస్థితులను వైద్యులు కార్పొరేషన్ కు తెలపాలి. ప్రత్యేకతగా వార్షిక బడ్జెట్ లో కనీసం 10శాతం గ్రీన్ బడ్జెట్ గా కేటాయించాలి. క్లీన్ మొబిలిటీ, ఎలక్ట్రిక్ వాహనాలు, చెరువుల పునరుద్ధరణ, వరదల నివారణకు చర్యలు ఉంటాయి. పాత జీహెచ్ఎంసీ చట్టం 1955 స్థానంలో ఈ కొత్త 460 పేజీల చట్టం అమల్లోకి వచ్చింది.

# తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కన్వీనర్ గా ఈశ్వర్ నాయక్

రంగారెడ్డి జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ఈనెల 10 11 వ తేదీన హైదరాబాద్ జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్ పిలుపు



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** తెలంగాణ గిరిజన సంఘం రంగారెడ్డి జిల్లా 4వ మహాసభలు రంగారెడ్డి జిల్లాలోని కర్మన్ ఘాట్ నందనవనంలో కమ్యూనిటీ హాల్ లో జరిగింది ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ శ్రీరామ్ నాయక్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏం బాలు నాయక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర 4 వ మహాసభలు అక్టోబర్ 10,11 తేదీల్లో హైదరాబాదులోని రవీందర్ నాయక్ నగర్, పలక్ నామాలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభల సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ఠానూ నాయక్ పేరుపై నంగారా ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. అంతరించిపోతున్న గిరిజనుల సంస్కృతిని పరిరక్షించుకోవడంలో భాగంగా జరుగుతున్న ఈ ఉత్సవాలలో రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిమంది గిరిజన కళాకారులు, ఉద్యమ నాయకులు, మేధావులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నారన్నారు. ఈ ఉత్సవాలలో ముఖ్య అతిథులుగా ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ కన్వీనర్ పులిన్ బస్కీ, ఉత్సవాల ఆహ్వాన సంఘం గౌరవ చైర్మన్ డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డా. రామచంద్రనాయక్, ఆహ్వాన సంఘం అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, గిరిజన ఎంపీలు,ఎమ్మెల్యేలతో పాటు గిరిజన సంఘాల నాయకులు పాల్గొంటారని తెలిపారు. రెండు రోజులపాటు హైదరాబాదులో జరుగుతున్న రాష్ట్ర మహాసభల్లో రాష్ట్రంలో గిరిజనులు ఎదుర్కొంటు న్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ తీసుకుంటామన్నారు. కేంద్రంలో బిజెపి గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. గిరిజన సంస్కృతి ఆచారాలపై ఆధిపత్య మనువాద భావజాలంతో దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేసే విధంగా బిజెపి ఆర్ఎస్ఎస్ శ్రేణులు ప్రయత్నిస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ లో ప్రతి గిరిజన కుటుంబానికి 12 లక్షలు ఇస్తామని, మైదాన ప్రాంతంలో 5 ఐటిడిఏలను ఏర్పాటు, ప్రతి గిరిజన తండా,గూడెం గ్రామపంచాయతీలకు ప్రతి ఏటా 25 లక్షలు, పోడు భూములకు హక్కు పత్రాలు, మూడు గిరిజన కార్పొరేషన్ ఏర్పాటు చేసి వాటికి ప్రతి ఏటా 1500 కోట్లు ఇస్తామంటూ అనేక హామీలను ఇచ్చిందన్నారు. వాటిని ఇంతవరకు అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. హామీల అమలు కోసం భవిష్యత్తులో కలిసి వచ్చే గిరిజన సంఘాలతో పెద్ద ఎత్తున ఉద్యమం ఇస్తామన్నారు. అదేవిధంగా తెలంగాణ గిరిజన సంఘం నూతన కమిటీని వారు ఎన్నుకొన్నారుతెలంగాణ గిరిజన సంఘం జిల్లా కన్వీనర్ గా ఈశ్వర్ నాయక్ కో కన్వీనర్లుగా గోపీనాయక్ ఆర్ పాండు నాయక్ సభావట్ వెంకటేష్ నాయక్,సువాలి బాయి, లక్ష్మణ్ నాయక్,భాస్కర్ నాయక్, కమిటీ సభ్యులుగా నేనావత్ పాండు, ఎస్ రవి, ఆర్ అంజి, ఆర్ లక్ష్మణ్,కే సుమన్,ఆర్ శీను, హరీష్ నాయక్, తదితరులను తీసుకున్నారు అనుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నుండి అన్ని మండలాల నుంచి వచ్చిన ప్రతినిధులు మరియు ప్రజలు పాల్గొన్నారు.....



# లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వ ర్యంలో ఉచితవైద్య శిబిరం



**లోకల్ గైడ్ :నారాయణపేట అక్టోబర్ 4:** లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట 320గా ఆధ్వ ర్యంలో ఎస్ ఎం ఎచ్ హాస్పి టల్‌లో డాక్టర్ సచిన్ నేతృత్వంలో ఆదివారం ఉచిత మెడికల్ క్యాంపును విజ యవంతంగా నిర్వహించారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామా ల ప్రజలకు ఉచితంగా షుగ ర్ పరీక్షలు నిర్వహించారు. ఈ క్యాంపు కోసం అవస రమైన షుగర్ టెస్ట్ కిట్లను లయన్ కృపాకర్ రెడ్డి స్పాన్సర్ చేశారు.ఈ వైద్య శిబిరంలో దాదాపు 200 మంది ప్రజలు పాల్గొనీ ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు.ఈ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట 320గా అధ్యక్షులు లయన్ రవికుమార్ గౌడ్ ఆధ్వర్యం లో విజయవంతంగా నిర్వ హించారు.ఈకార్యక్రమంలోలయన్ డాక్టర్ హరినారాయణ బట్టడ్ , లయన్ మోహన్ కుమార్ కోన, లయన్ రాజేష్ పోలేపల్లి,లయన్ శ్రీనివాస్ లాహోటి ,లయన్ భీమ్ చందర్ గౌడ్ ,లయన్ కృష్ణమూర్తి,లయన్ జయంత్ రెడ్డి,లయన్ బాలాజీ ఎగ్‌బోటే ,లయన్ అనిల్ మిస్కేన్,లయన్ డాక్టర్ ఆంజనేయులు ఆర్మీ,యన్ ఎస్. చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.ఫోటో రైట్ అప్:1.వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ సచిన్

# ఘనంగా బిజెపి నేత రతంగ్ జన్మదిన వేడుకలు



**లోకల్ గైడ్ :నారాయణపేట అక్టోబర్ 4:** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్త కాపు రతంగ్ పాండు రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆదివారం ఘనంగా నిర్వహించా రు.ఈ సంద ర్భంగా పట్టణంలోని 8 శతాబ్దాల నాటి నిమజ్జనం ఎరుగని మట్టి వినాయకుడి మందిరంలో సతీమణి రత్నమాల,కుమారుడు డాక్టర్ కే. రాజేష్ రెడ్డి బిజెపి జిల్లా పట్టణ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సంద ర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ రతంగ్ పాండు రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపా రు.ప్రజా సేవ చేసేందుకు ఆయనకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసా దించాలనిఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్,మున్సిపల్ వైస్ చైర్మన్ మంజుల జి.ఆర్ రెడ్డి, కౌన్సిలరులు ప్రభాకర్, నాగమ్మ,నాయకులు జి.రాఘ వేంద్ర రెడ్డి,జ్యోతి సాయిబ న్న,శ్రీనివాస్ రెడ్డి, అశోక్ భయ్యా,నరేందర్ తదిత రులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర సంస్తాగత ప్రధాన కార్యదర్శి మధుకర్ ను కలిసిన ఎంపి అరుణ



**లోకల్ గైడ్ :నారాయణపేట అక్టోబర్ 4:** నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మధుకర్ ను ఆదివారం పాలమూరు ఎంపీ డి కే అరుణ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ భేటీలో రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామా లు, రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు, అలాగే 'సేవ సంక ల్ప్ అభియాన్'కార్యక్రమాల విజయవంతంపై విస్తృతం గా చర్చించారు.ఈ కార్యక్ర మంలో కర్ణాటక సహ ఇంచార్జ్ కాచం వెంకటే శ్వర్లు ,ఎంపి గోడెం నగేశ్ , నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పేట వాసి వినోద్ కు భారత కళా పురస్కారం



**లోకల్ గైడ్ :నారాయణపేట అక్టోబర్ 4:** ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ రంగంలో తన ప్రతిభను చాటుకుంటూ భారత కళా పురస్కారం -- బెస్ట్ వీడి యో ఎడిటింగ్ అవార్డు ను నారాయణపేట కు చెందిన వినోద్ కుమార్ అందుకు న్నారు.సృజనాత్మకత, కష్టపడి పనిచేసే తత్వం, అద్భుతమైన వీడియో ఎడిటింగ్ ప్రతిభకు ఈ అవార్డు ఒక గొప్ప గుర్తింపు అని తోటి ఫోటో వీడియో గ్రాఫర్ లు అభినందనలు తెలిపారు ఇలాంటి మరెన్నో ప్రతిష్టాత్మక అవార్డులు అందుకుని, మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యం

కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు



**లోకల్ గైడ్ :నారాయణపేట అక్టోబర్ 4:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అపహాశ్యాం చేస్తోందని కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ ఇక ప్రకట నలో పేర్కొన్నారు.బి ఆర్ ఎస్ టికెట్ పై గెలిచిన ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పుకుని ఎంపిగా పోటీ చేస్తే అది పార్టీ ఫిరాయింపు కాదని స్పీకర్ సమర్థించడం దానికి హైకోర్టు చెంపపెట్టు లాంటి తీర్పు ఇచ్చిన కాంగ్రె స్ నాయకులకు బుద్ధి రాలే దనివిమర్శించారు.రాష్ట్రంలో ఏకంగా 10 మంది ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకుని రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిందన్నా రు.ఎన్నికలు అయ్యాక ఓటర్ల జాబితా ప్రక్షాళన చేయాలనీ కాంగ్రెస్ డిమాం డ్ చేస్తోందని అంటే రోగి చనిపోయాక ఆపరేషన్ చేయాలన్న చందంగా ఉందని విమర్శించారు.

# ప్రజా సేవలో తరించాలనుకుంటే...కాటేసిన విధి

కొల్పూర్ సర్పంచ్ రాములు ఆకస్మిక మృతి



**లోకల్ గైడ్ :నారాయణపేట అక్టోబర్ 4 :** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలం కొల్పూరు సర్పంచ్ రాములు ఆదివారం అనారోగ్యంతో ఆకస్మిక మరణం చెందారు.రాములు ప్రజా సేవ చేయాలన్న తపనతో ఇప్పటి వరకు ఎంపిటిసి గా,సర్పంచ్ గా 6,7 పర్యాయాలు ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. అంతేకాకుండా ఆస్తులు దారపోసారు.చివరకు గత ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేసి విజయం సాధించారు.అయితే తాను చేయాలనుకున్న ప్రజాసేవ ఎలిచిన ఏడాదిలోపే విధి వక్రీకరించి మరణించడంతో ఆయన కోరిక అర్ధాంతరంగానే ముగిసి పోయింది.మంచి వ్యక్తిగా గుర్తింపు పొందిన రాములు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.రాములు మృతికి వివిధ పార్టీల నాయకులు,సర్పంచులు, మంత్రి వాకిటి శ్రీహరి సోదరుడు వాకిటి శేషగిరి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

# హైదరాబాద్ లో 36 గంటలు మంచినీళ్లు బంద్

-అక్టోబర్ 5 ఉదయం 6 నుంచి ఎల్లుండి సాయంత్రం 6 వరకు సరఫరా నిలిపివేత

-సరఫరా నిల్వ ప్రాజెక్ట్ ఫేజ్-2 మరమ్మతుల కారణంగా అంతరాయం

-నీటిని పొదుపుగా వాడాలని జలమండలి విజ్ఞప్తి




**హైదరాబాద్, అక్టోబర్ 04 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్ట్ ఫేజ్-2లో చేపడుతున్న మరమ్మతు పనుల కారణంగా రేపటి అంటే అక్టోబర్ 5 ఉదయం 6.00 గంటల నుంచి అక్టోబర్ 6 సాయంత్రం 6.00 గంటల వరకు మొత్తం 36 గంటల పాటు నీటి సరఫరాపై ప్రభావం పడనుందని జలమండలి అధికారులు తెలిపారు. దెబ్బతిన్న ఎంఎస్ ఎయిర్ వాల్వ్ లు, స్కవర్ పైప్ లైన్ లో లీకేజీ నివారణ పనులను చేపట్టనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ పనుల ప్రభావంతో పలు ప్రాంతాల్లో నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయే అవకాశం ఉండగా, మరికొన్ని ప్రాంతాల్లో పాక్షికంగా లేదా తక్కువ ప్రెషర్ తో నీరు వచ్చే అవకాశం ఉంది. "ప్రభావిత ప్రాంతాలు" బార్కాస్, ఎస్పీఏ, శంషాబాద్, మధుబన్, ఆదిబట్ల, కమ్మగూడ, గుర్రంగూడ, బీఎన్ రెడ్డి నగర్, వనస్థలిపురం, ఆటోనగర్, అల్కాపురి, హబ్సిగూడ, రామంతాపూర్, ఉప్పల్, నాచారం, హెచ్ఎంటీ నగర్, తార్నాక, బౌద్ధనగర్, లాలాపేట్, హస్మత్ పేట్, ప్రకాశ్ నగర్, మేకలమండి, బోలక్ పూర్, పద్మారావు నగర్, బేగంపేట్ తదితర ప్రాంతాల్లో నీటి సరఫరాకు అంతరాయం కలగనుంది. మరమ్మతు పనులు పూర్తయ్యే వరకు ప్రభావిత ప్రాంతాల్లో నీటి సరఫరా సాధారణ స్థాయిలో ఉండకపోవచ్చని జలమండలి సూచించింది. అందువల్ల ప్రభావిత ప్రాంతాల ప్రజలు ముందుగానే అవసరమైన నీటిని నిల్వ చేసుకోవాలని, నీటిని పొదుపుగా వినియోగించాలని విజ్ఞప్తి చేసింది. పనులు పూర్తయిన అనంతరం నీటి సరఫరాను యథా స్థితికి తీసుకురానున్నట్లు అధికారులు తెలిపారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

# ఎర్రుపాలెం మండలంలో రూ.12.89 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన భట్టి విక్రమార్క

గ్రామీణ రహదారులు, ఎస్సీ కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని ఎర్రుపాలెం మండలంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.12.89 కోట్ల అంచనా వ్యయంతో ఈ పనులను చేపట్టనున్నారు.





**ఎర్రుపాలెం, అక్టోబర్,4: లోకల్ గైడ్ :** ఎర్రుపాలెం: ఎర్రుపాలెం నుంచి జమలాపురం వరకు బీటీ రహదారి నిర్మాణం --- రూ.5.35 కోట్లు. ఎర్రుపాలెం: ఎస్సీ కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం --- రూ.55 లక్షలు. రామాపురం: రామాపురం నుంచి కొత్తపాలెం వరకు బీటీ రహదారి నిర్మాణం --- రూ.6.15 కోట్లు.రామాపురం: ఎస్సీ కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం --- రూ.13 లక్షలు. రెమిడిచర్ల: ఎస్సీ కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం --- రూ.71 లక్షలు.ఈ అభివృద్ధి పనులతో గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు, ఎస్సీ కాలనీల్లో అంతర్గత రహదారుల నిర్మాణానికి ఊతం లభించనుంది. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే లక్ష్యంతో ఈ పనులను చేపడుతున్నారు.

# వికారాబాద్ బస్సు ప్రమాద బాధితులకు అండగా డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి

ప్రభుత్వ వైద్యశాలలో క్షతగాత్రులకు పరామర్శ కేఆర్ఆర్ సిబ్బంది

అత్యవసర వైద్య సేవలు

బిజెపి రాష్ట్ర వైద్య విభాగ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి



**లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా బ్యూరో :** వికారాబాద్ అనంతగిరి ఘోర బస్సు ప్రమాద ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ప్రమాదంలో గాయపడి, స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితులను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వైద్య విభాగ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి శనివారం పరామర్శించారు.ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే స్పందించిన ఆయన, తన కేఆర్ఆర్ ఆసుపత్రి ప్రత్యేక వైద్య బృందం మరియు సిబ్బందితో కలిసి ఘటనా స్థలంలోనూ, వైద్యశాలలోనూ క్షతగాత్రులకు అత్యవసర వైద్య సేవలు అందించారు. వైద్యుడిగా తన అనుభవంతో బాధితులకు త్వరితగతిన ప్రాథమిక చికిత్స అందేలా చొరవ చూపారు.ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ప్రతి ఒక్కరినీ వ్యక్తిగతంగా పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి అందుతున్న వైద్య సేవలపై ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో మాట్లాడి, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.బాధిత కుటుంబాలకు అన్నివేళలా అండగా ఉంటామని డాక్టర్ రాజశేఖర్ రెడ్డి భరోసానిచ్చారు. అలాగే ప్రమాదంలో గాయపడిన వారికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సాయం ప్రకటించాలని, వారి పూర్తి వైద్య ఖర్చులను భరించి ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పీ.ఎం. సూర్య ఘర్ సోలార్ ప్యానెల్ తో డబ్బులు అదా చేసుకోండి.

ఎస్.ఈ. నవీన్ కుమార్

డిఈటి రాజు నాయక్ , ఆపరేషన్ డి.ఈ. శ్రీనివాస్ లు.




**నారాయణపేట అక్టోబర్ 4 :** పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకం లో ప్రజలు భాగస్వాములు కావాలని అలాగే జిల్లాలో ని ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్తు వాడకంతో విద్యు త్ ఖర్చులు ఆదాచేసుకోవచ్చని స్థానిక ఎస్.ఈ. నవీన్ కుమార్ చెప్పారు. పి.ఎం. సూర్య ఘర్ సోలార్ ప్యానె ల్ తో విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవచ్చని అధికారు లు ఈ కార్యక్రమంలో విద్యుత్ వినియోగ దారుల కు పాఠశాల విద్యార్థులకు , స్థానిక ప్రజలకు సూచించా రు . విద్యుత్ సరఫరా నుండి విద్యార్థులకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే పి.ఎం. సూర్య ఘర్ పథకం పై వినియోగ దారు లకు విద్యుత్ ఏవిధంగా తయారు అవుతుంది. ఎలా వాడుకోవాలని ప్రజలకు వివరించారు. నారాయణ పేట జిల్లా ప్రజలకు అవగా హన కల్పించారు. వెండ ర్స్ ద్వారా నేరుగా వినియో గ దారులకు కల్పించారు. ఈ పథకం యొక్క నీయమ నిబంధనల గురించి వివరించారు. ప్రభుత్వ బ్యాంకుల నుండి పోందె లోన్ సౌకర్యం గురించి వివరించారు. ఈ కార్యక్ర మంలో విద్యుత్ అధికారు లు డి.ఈ.టి రాజు నాయక్, ఆపరేషన్ డి.ఈ. శ్రీనివాస్, ఏ.ఈ. టి. వెంకటకృష్ణ రెడ్డి, ఎల్.ఐ. యాషిన్ పాషా, ఆర్టీజన్ నర్సింహా రావు, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చెయ్యాలి

ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయండి

మక్తల్ ఎమ్మెల్సీ ఇంచార్జి బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి



**నారాయణ పేట అక్టోబర్ 4 :** రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేయాలని మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఇంఛార్జి బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు.ఆదివారం మాగనురు మండలంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలువాలంటే ముందుగా పట్టభద్రుల ఓటర్ల నమోదు చేయించాలన్నారు.మనం చేయించిన ఓటర్ల తోనే గెలుపొందేలా వ్యూహ రచనచేయాలన్నారు.అందుకు ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు.ఈ సమావేశంలో మండల బిజెపి అధ్యక్షుడు జయానంద్ రెడ్డి,జిల్లా కార్యదర్శి మల్లేష్,కిసాన్ మోర్చా అద్యక్షుడు నర్సింహారెడ్డి,నాయకులు నారాయణరెడ్డి,సుదర్శన్ రెడ్డి,పురుషోత్తం రెడ్డి,నరేందర్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,పూజారి ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# సహకారంతోనే రైతుకు సమృద్ధి!

తెలంగాణలో శ్వేత విప్లవం

తూప్రాన్ డెయిరీ ప్లాంట్ నాంది

రూ.400 కోట్లతో అమూల్ అత్యాధునిక డెయిరీ ప్లాంట్..

18 నెలల్లో నిర్మాణం పూర్తి

రైతులకు అదనపు ఆదాయం..

మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి



**మెదక్ అక్టోబర్ 4( లోకల్ గైడ్ ):** సహకార వ్యవస్థతోనే రైతుల ఆర్థిక అభ్యున్నతి సాధ్యమని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు తెలంగాణలో శ్వేత విప్లవం 2.0ను ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా తూప్రాన్‌లో సుమారు రూ.400 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న అమూల్ అత్యాధునిక డెయిరీ ప్లాంట్‌కు భూమిపూజ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్లాంట్ కేవలం పారిశ్రామిక ప్రాజెక్టు మాత్రమే కాదని, తెలంగాణ పాడి రైతుల ఆర్థిక భవిష్యత్తుకు దిక్సూచిగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాబోయే 18 నెలల్లో ప్లాంట్ నిర్మాణం పూర్తిచేసి, స్థానిక మహిళలు, యువతకు ఉపాధి కల్పించడంతోపాటు పాడి రైతులకు అదనపు ఆదాయం సమకూర్చడమే లక్ష్యమన్నారు.రైతు ఉత్పత్తులకు విలువ జోడింపే లక్ష్యంరైతులు ఉత్పత్తి చేసిన పాలకు సరైన మార్కెటింగ్ సదుపాయాలు లేకపోవడం, నిల్వ, ప్రాసెసింగ్, బ్రాండింగ్ సౌకర్యాలు అందుబాటులో లేకపోవడంతో ఆశించిన ఆదాయం పొందలేకపోతున్నారని కిషన్‌రెడ్డి అన్నారు. తూప్రాన్ డెయిరీ ద్వారా పరిసర ప్రాంతాల రైతుల నుంచి పాలు సేకరించి ఇక్కడే ప్రాసెసింగ్ చేయడంతోపాటు పాలు, పెరుగు, మజ్జిగ, లస్సీ, పన్నీర్, ఐస్‌క్రీమ్, నెయ్యి వంటి ఉత్పత్తులను తయారు చేయనున్నట్లు తెలిపారు. దీనివల్ల పాలకు విలువ జోడింపుతో రైతులకు మెరుగైన ధర లభించడంతోపాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.వ్యవసాయం అంటే వరి, పత్తి, మిర్చి పంటలే కాకుండా భూమి ఉన్నా లేకపోయినా పశుపోషణ ద్వారా జీవనోపాధి పొందవచ్చన్నారు. చిన్న, సన్నకారు రైతులకు పాడి పరిశ్రమ అదనపు ఆదాయ వనరుగా మారుతుందని పేర్కొన్నారు.సహకారంతో దళారుల దోపిడీకి అడ్డుకట్టరైతులంతా విడివిడిగా కాకుండా సహకార సంఘాలుగా ఏర్పడి సమష్టిగా పనిచేస్తే బలమైన ఆర్థిక శక్తిగా ఎదగవచ్చని కిషన్‌రెడ్డి అన్నారు. సహకార సంఘాల్లో రాజకీయ జోక్యం పెరగడంతో అవి నిర్వీర్యమయ్యాయని, వాటిని తిరిగి పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు. రైతులే సహకార




వ్యవస్థలో భాగస్వాములైతే దళారుల దోపిడీ, అవినీతి, రాజకీయ నాయకుల పెత్తనం తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. సహకార సంఘాల ద్వారా వచ్చే ఆదాయం గ్రామాల్లోనే వినియోగమై స్థానిక ఉపాధి, ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని వివరించారు.సహకార ఉద్యమం కేవలం వ్యాపార నమూనా కాదని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ప్రజా ఉద్యమమని పేర్కొన్నారు. గుజరాత్, మహారాష్ట్ర తరహాలో తెలంగాణలోనూ సహకార వ్యవస్థను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.అమూల్ విజయమే రైతుల విజయంసహకార వ్యవస్థతో ఎలాంటి మార్పు సాధ్యమో సాబర్ డెయిరీ ప్రయాణమే నిదర్శనమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. 1964లో 19 సహకార సంఘాలతో రోజుకు 5,100 లీటర్ల పాల సేకరణతో ప్రారంభమైన సాబర్ డెయిరీ నేడు రోజుకు సుమారు 50 లక్షల లీటర్ల పాల ప్రాసెసింగ్ స్థాయికి చేరిందన్నారు. సుమారు 50 వేల మంది పాల ఉత్పత్తిదారులు ఇందులో భాగస్వాములుగా ఉన్నారని, 2025-26లో రూ.10,500 కోట్ల వార్షిక టర్నోవర్ సాధించిందని తెలిపారు.అమూల్ సహకార నెట్‌వర్క్ ద్వారా ఏటా సుమారు 25 లక్షల మెట్రిక్ టన్నుల పశువుల దాణాను రైతులకు అందిస్తున్నారని, పశువైద్య సేవలను రైతుల ఇళ్ల వద్దకే తీసుకెళ్తున్నారని వివరించారు. దేశవ్యాప్తంగా సుమారు 30 లక్షల రిటైల్ ఔట్‌లెట్ల ద్వారా అమూల్ ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని, 50కి పైగా దేశాలకు ఎగుమతి అవుతున్నాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అమూల్ సాధిస్తున్న గుర్తింపు భారత రైతుల విజయానికి నిదర్శనమన్నారు.2029 నాటికి 75 వేల కొత్త సంఘాలుప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకార శాఖను ఏర్పాటు చేసి సహకార రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యమిచ్చారని కిషన్‌రెడ్డి అన్నారు. శ్వేత విప్లవం 2.0లో భాగంగా 2029 నాటికి దేశవ్యాప్తంగా 75 వేల కొత్త పాడి సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. తెలంగాణలోనూ 1,525 కొత్త సహకార సంఘాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు.మహిళా సంఘాలు, పాడి రైతులు సహకార సంఘాలుగా ఏర్పడి పశుపోషణను విస్తరించాలని సూచించారు. మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా లభించే రూ.20 లక్షల వరకు రుణాలను సద్వినియోగం చేసుకొని పశువులను కొనుగోలు చేయడం, పాల ఉత్పత్తిని పెంచడం ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించాలని పిలుపునిచ్చారు.రైతు బలపడితే దేశం బలపడుతుందిప్రపంచంలోనే అత్యధిక పాల ఉత్పత్తి చేస్తున్న దేశంగా భారత్ నిలిచిందని, ప్రపంచ పాల ఉత్పత్తిలో దాదాపు నాలుగో వంతు వాటా భారత్‌దేనని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. హరిత విప్లవం వ్యవసాయ రంగానికి, నీలి విప్లవం మత్స్య రంగానికి కొత్త శక్తినిచ్చినట్లే శ్వేత విప్లవం గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ నిర్మాణంలో సహకార రంగం కీలక స్తంభంగా నిలవాలన్నదే లక్ష్యమని తెలిపారు.శ్వేత విప్లవం 2.0 ద్వారా రైతులకు అదనపు ఆదాయం, యువతకు ఉపాధి, మహిళలకు ఆర్థిక స్వావలంబన, గ్రామాలకు ఆర్థిక పరిపుష్టి చేకూరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ పాడి రైతులు సహకార ఉద్యమంలో భాగస్వాములై రాష్ట్రాన్ని శ్వేత విప్లవంలో ముందంజలో నిలపాలని పిలుపునిచ్చారు. రైతు బలపడితే గ్రామం బలపడుతుంది.. గ్రామం బలపడితే తెలంగాణ, దేశం బలపడతాయి అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.మెదక్ జిల్లా ఇంఛార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. ఈ ప్లాంట్ వల్ల సీఎం బ్రేక్ఫాస్ట్ పథకం కింద నాణ్యమైన పాలు పాఠశాల విద్యార్థులకు అందచేయవచ్చని , రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల మందికి నాణ్యమైన పాలు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అందిస్తున్న వివరించారు . మెట్రో కార్యక్రమాల్లో కేంద్రం నుంచి శాఖ సహాయ సహకారాలు అందించాలని మంత్రి కిషన్ రెడ్డి నీ కోరారు. అమూల్ ప్లాంటును చెన్నూరులో ఏర్పాటు చేయాలని , చెన్నూరు పరిసర ప్రాంతాలతో పాటు మహారాష్ట్రలో కూడా మంచి మార్కెటింగ్ ఉంటుందని తెలిపారు.ఐటి శాఖామంత్రి దుద్దెల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల వెన్నెముక పాల డైరీ అన్నారు. రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం అనేక పరిశ్రమలను ప్రోత్సహిస్తుందన్నారు. అమూల్ ప్లాంట్ ద్వారా స్థానిక యువతకు ఉద్యోగాలతో పాటు గ్రామీణ రైతుల ఆర్థిక వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని తెలిపారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ...విభిన్న సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపం మెదక్ జిల్లా అన్నారు.ఇటీవల వాతావరణ పరిస్థితులు మారుతున్న కాలానికి అనుగుణంగా మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో రైతన్నలకు కష్టం కావద్దని నేను పుట్టిన ఈ గడ్డలో రైతన్నలకు గల్లి నుంచి ఢిల్లీ దాకా రైతులకు ఏదో చేయాలని దృఢ సంకల్పంతో ఢిల్లీలో అమూల్ ప్రతినిధులను సంప్రదించామని తెలిపారు.ఎవరు ఆకలితో వస్తే వారి ఆకలి తీర్చే దే మెదక్ అని, మెతుకు సీమ అని అన్నారు. మెతుకు సీమలో రైతులు బాగుండాలని, రైతులకు అదనపు ఆదాయం చేకూరాలని ఆమూలు కంపెనీ ప్రతినిధులను అమిత్ షా గారిని కలిసిన సందర్భంలో ఆముల్ ఇండస్ట్రీ తూప్రాన్ లో ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రుల కిషన్ రెడ్డి గారి, మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీ గడ్డం వి వెంకటస్వామి గారు శ్రీధర్ బాబు గారు ఇతర మంత్రుల సహాయ సహకారాలు ఎంతో తోడ్పాటుఅందించారని తెలిపారు .వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను మెదక్ జిల్లాకు పరిచయం చేయాలని తూప్రాన్ లో అమూల్ ఇండస్ట్రీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. వ్యవసాయం చేస్తున్న రైతన్న తన దినసరి ఖర్చులకు ఎవరి మీద ఆధారపడకుండా పాడి పరిశ్రమను నమ్ముకున్నట్లయితే తప్పనిసరిగా దినదినాభివృద్ధి చెందవచ్చు అని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సాబర్ డైరీ చైర్మన్ శ్యామ్ లాల్ జి పటేల్, కోపరేటివ్ కమిషనర్ రాహుల్ రాజ్, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరి ఘాట్ రోడ్డులో ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలి బీఎస్పీ

వికారాబాద్ ఈశా హాస్పిటల్‌లో బాధితుల పరామర్శ

**లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా బ్యూరో :** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అనంతగిరి ఘాట్ రోడ్డు మృత్యుకూపంగా మారుతోందని, ఇక్కడ నిత్యం జరుగుతున్న ప్రమాదాలపై ప్రభుత్వం, అధికార యంత్రాంగం వెంటనే స్పందించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) డిమాండ్ చేసింది. శనివారం జరిగిన బస్సు ప్రమాదంలో గాయపడి వికారాబాద్‌లోని ఈశా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితులను ఆదివారం బీఎస్పీ






పార్టీ బృందం పరామర్శించింది.అధికారుల తీరుపై బీఎస్పీ నేతల ఆగ్రహంఈ సందర్భంగా పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ సయ్యద్ అమీర్, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కట్టెల మల్లేశం మాట్లాడుతూ ప్రభుత్వ అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జరిగిన బస్సు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రులను వ్యక్తిగతంగా పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ప్రభుత్వమే బాధితులకు పూర్తి వైద్య ఖర్చులు భరించి ఆర్థిక భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.భద్రతా చర్యల లేమిపై తీవ్ర ఆవేదనఇప్పటివరకు ఘాట్ రోడ్డులో భారీ వాహనాలు బోల్తా పడి పెద్ద సంఖ్యలో జనాలు ప్రాణాలు కోల్పోయినప్పటికీ, ప్రభుత్వంలో ఎలాంటి స్పందన లేకపోవడం శోచనీయమన్నారు. వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు ఎలాంటి కనీస చర్యలు తీసుకోవడం లేదని, ప్రమాదాల నివారణకు ఎన్నో సాంకేతిక మార్గాలు అందుబాటులో ఉన్నా ఎక్కడా వాటిని పరిగణనలోకి తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత ప్రమాదకరమైన ఈ ఘాట్ రోడ్డులో కనీస హెచ్చరిక సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయకపోవడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు.ప్రమాదాల నివారణకు బీఎస్పీ డిమాండ్లుఅనంతగిరి ఘాట్ రోడ్డులో నిర్లక్ష్యం కారణంగా జరుగుతున్న ప్రతి మరణానికి ముమ్మాటికీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని బీఎస్పీ నేతలు స్పష్టం చేశారు. ఇప్పటికైనా యంత్రాంగం మొద్దునిద్ర వీడి తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని హెచ్చరించారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై పలు డిమాండ్లు చేశారు:ఘాట్ రోడ్డు వెంబడి ప్రమాద హెచ్చరిక బోర్డులను వెంటనే ఏర్పాటు చేయాలి.వాహనాల వేగాన్ని తగ్గించేందుకు స్పీడ్ బ్రేకర్లతో పాటు ఆధునిక సాంకేతిక భద్రతా చర్యలను అమలు చేయాలి.ఘాట్ రోడ్డులో భారీ వాహనాల రాకపోకలపై ప్రత్యేక నిఘా ఉంచాలి. ప్రమాదాల నివారణకు శాశ్వత ప్రాతిపదికన ప్రణాళిక రూపొందించాలి.కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులుఈ కార్యక్రమంలో బీఎస్పీ వికారాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఫిరంగి జనార్ధన్, వికారాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు మహేందర్, కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ యు. రమేష్ బాబు, కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఎం. వెంకటేశం, ప్రధాన కార్యదర్శి బి. కేశవులు మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'సేవా జ్యోతి యాత్ర' ర్యాలీని విజయవంతం చేయాలి

-పెద్దపల్లిలో అక్టోబర్ 7న భారీ బైక్ ర్యాలీ.. 2 వేల బైక్‌లతో 'సేవా జ్యోతి యాత్ర'

-బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి

**పెద్దపల్లి , అక్టోబర్ 04: (లోకల్ గైడ్ ) :** సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అక్టోబర్ 7న పెద్దపల్లిలో నిర్వహించనున్న 'సేవా జ్యోతి యాత్ర' భారీ బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. సుమారు 2 వేల బైక్‌లతో నిర్వహించనున్న ఈ ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అక్టోబర్ 7వ తేదీ ఉదయం 9 గంటలకు పెద్దపల్లి కలెక్టరేట్ వద్ద సేవా జ్యోతి యాత్ర బైక్ ర్యాలీ ప్రారంభం కానుంది. కలెక్టరేట్ నుంచి కమాన్, అయ్యప్ప గుడి, శివాలయం మీదుగా జెండా చౌరస్తా వరకు ర్యాలీ



కొనసాగనుంది. అనంతరం జెండా చౌరస్తా వద్ద వికసిత్ భారత్ యాత్రలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగాన్ని వీక్షించే కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బీజేపీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని కర్రె సంజీవరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కట్కూరి సత్యనారాయణ రెడ్డి, జిల్లా కార్యదర్శి శివంగారి సతీష్, మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు రామగిరి అఖిల్, సేవా సంకల్ప్ అభియాన్ జిల్లా కన్వీనర్ ఊషణ అన్వేష్ యాదవ్, ఉపసర్పంచ్ వినోద్, కాసనగొట్టు విజయ్, కొమిరే లక్ష్మణ్, వేల్పుల రమేష్, సతీష్ సింగ్, వేముల శ్రావణ్ కుమార్, మధుకరన్, షిండే శివసాయి, శ్రీరామ్, మహేష్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి



# పీ.ఎం. సూర్య ఘర్ సోలార్ ప్యానెల్ తో డబ్బులు అదా చేసుకోండి.

### ఎస్.ఈ. నవీన్ కుమార్

### డిఈటి రాజు నాయక్ , ఆపరేషన్ డి.ఈ. శ్రీనివాస్ లు.




**నారాయణపేట అక్టోబర్ 4:** పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకం లో ప్రజలు భాగస్వాములు కావాలని అలాగే జిల్లాలో ని ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్తు వాడకంతో విద్యు త్ ఖర్చులు ఆదాచేసుకోవచ్చని స్థానిక ఎస్.ఈ. నవీన్ కుమార్ చెప్పారు. పి.ఎం. సూర్య ఘర్ సోలార్ ప్యానె ల్ తో విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవచ్చని అధికారు లు ఈ కార్యక్రమంలో విద్యుత్ వినియోగ దారుల కు పాఠశాల విద్యార్థులకు , స్థానిక ప్రజలకు సూచించా రు . విద్యుత్ సరఫరా నుండి విద్యార్థులకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే పి.ఎం. సూర్య ఘర్ పథకం పై వినియోగ దారు లకు విద్యుత్ ఏవిధంగా తయారు అవుతుంది. ఎలా వాడుకోవాలని ప్రజలకు వివరించారు. నారాయణ పేట జిల్లా ప్రజలకు అవగా హన కల్పించారు. వెండ ర్స్ ద్వారా నేరుగా వినియో గ దారులకు కల్పించారు. ఈ పథకం యొక్క నీయమ నిబంధనల గురించి వివరించారు. ప్రభుత్వ బ్యాంకుల నుండి పోందె లోన్ సౌకర్యం గురించి వివరించారు. ఈ కార్యక్ర మంలో విద్యుత్ అధికారు లు డి.ఈ.టి రాజు నాయక్, ఆపరేషన్ డి.ఈ. శ్రీనివాస్, ఏ.ఈ. టి. వెంకటకృష్ణ రెడ్డి, ఎల్.ఐ. యాషిన్ పాషా, ఆర్టీజన్ నర్సింహా రావు, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చెయ్యాలి

### ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయండి

### మక్తల్ ఎమ్మెల్సీ ఇంచార్జి బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి



నారాయణ పేట అక్టోబర్ 4 : రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేయాలని మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఇంఛార్జి బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు.ఆదివారం మాగనూరు మండలంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలువాలంటే ముందుగా పట్టభద్రుల ఓటర్ల నమోదు చేయించాలన్నారు.మనం చేయించిన ఓటర్ల తోనే గెలుపొందేలా వ్యూహ రచనచేయాలన్నారు.అందుకు ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు.ఈ సమావేశంలో మండల బిజెపి అధ్యక్షుడు జయానంద్ రెడ్డి,జిల్లా కార్యదర్శి మల్లేష్,కిసాన్ మోర్చా అధ్యక్షుడు నర్సింహారెడ్డి,నాయకులు నారాయణరెడ్డి,సుదర్శన్ రెడ్డి,పురుషోత్తం రెడ్డి,నరేందర్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,పూజారి ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# 51 శాతం ఫిట్మెంతో పిఆర్సి కోసం పోరాడుతాం

### నారాయణపేట జిల్లా జి ఎచ్ ఎం ల నూతన కార్యవర్గ తీర్మానశీ.




**నారాయణపేట అక్టోబర్ 4:** ఉద్యోగులకు 51 శాతం ఫిట్మెంట్ తో పిఆర్సి కోసం పోరాడుతామని నూతనంగా ఎన్నికైన జి ఎచ్ ఎం నాయకులు స్పష్టం చేశారు. ఆదివారం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా లో గల బి ఈ డి కాలేజ్ లో జరిగిన జి ఎచ్ ఎం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా రాగిరి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా గుండ్రాతి గోవర్ధన్ గౌడ్, కోశాధికారిగా బాదేపల్లి వెంకటయ్య గౌడ్ , గౌరవ అధ్యక్షులుగా జనార్దన్ రెడ్డి, మీర్జాపూర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నిజాముద్దీన్, కిషోర్ కుమార్ లు, మహిళా అధ్యక్షులుగా కుసుమ, గౌరమ్మ, భాగ్యలక్ష్మి,అసోసియేట్ అధ్యక్షులుగా రాంరెడ్డి, రఘుమోహన్, మీర్జా ఖలీముల్లా, కార్యదర్శులుగా చంద్రకళ, నీలిమ, వినోదాకుమారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ లుగా శంకర్ నాయక్, సురేష్ , హెడ్క్వార్టర్ సెక్రటరీ గా బాలాజీ లు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.ఈ సమావేశానికి రాష్ట్ర బాధ్యులు గిరిధర్ గౌడ్ ,కృష్ణ లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు.ఈ సమావేశంలో నారాయణపేట్ జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యా యులు,ఎం ఈ ఓ లు పాల్గొన్నారు.ఫోటో రైట్ అప్:9.ఎన్నికైన జిల్లా కార్యవర్గం

# సైబరాబాద్ లో వీకెండ్ స్పెషల్ డ్రంక్ డ డ్రైవ్..

# 119 మందిపై కేసులు నమోదు

### -మద్యం సేవించి వాహనం నడిపితే 10 ఏళ్ల జైలు

### -హెచ్చరించిన సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు



**సైబరాబాద్, అక్టోబర్ 04 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్ ఏడీసీపీ అడ్మిన్ జి. నరేందర్ తెలిపారు. ఈ డ్రైవ్ లో భాగంగా 119 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వీరిలో 101 ద్విచక్ర వాహనదారులు, 04 ఆటో డ్రైవర్లు, 14 కార్ల డ్రైవర్లు ఉన్నారు. హెవీ వాహనదారులు ఎవరూ లేరు. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బీఏసీ) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే 88 మంది 36 ఎంజి/100 ఎంఎల్ నుంచి 200 ఎంజి/100 ఎంఎల్ మధ్య, 22 మంది 201 ఎంజి/100 ఎం ఎల్ నుంచి 300 ఎంజి/100 ఎంఎల్ మధ్య, 09 మంది 301 ఎం జి/100 ఎంఎల్ నుంచి 550 ఎం జి/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. గతంలో 2026 సెప్టెంబర్ 28 నుంచి 2026 అక్టోబర్ 03 వరకు పట్టుబడిన 115 కేసులను కోర్టు పరిష్కరించింది. వీరిలో 06 మందికి జరిమానాతో పాటు జైలు శిక్ష, 109 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే భారతీయ న్యాయ సంహిత – 2023 లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్టంగా 10 ఏళ్ల జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు.

# మాదాపూర్ లో అక్రమ షెడ్ నిర్మాణం..

# చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు

### -హైటెక్ సిటీ రోడ్ లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం.. చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్




**సైబరాబాద్, అక్టోబర్ 04 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** మాదాపూర్ లోని చందా నాయక్ తండ, హైటెక్ సిటీ రోడ్, వైఎస్ఆర్ విగ్రహం సమీపంలో, ప్లాట్ నెంబర్ 459, వంద ఫీట్ రోడ్ వద్ద అక్రమంగా షెడ్ నిర్మాణం జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఈ అక్రమ షెడ్ ను నిర్మిస్తున్నారని, అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. దీనిపై ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని తెలిపారు. సిఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే స్పందించి ఆ ప్రాంతాన్ని పరిశీలించి అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని, షెడ్ ను తొలగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# సింప్లిసిటీ..! ప్రజల్లో ఒకరిగా..!!

### ఎమ్మెల్యే మేఘారెడ్డి పై వనపర్తి ప్రజల ప్రశంసలు.

**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి అక్టోబర్ 4 :** చిన్న పదవి ఉంటే చాలు వెనుక, ముందు పోలీసుల వాహనాల మధ్యన కారులో దూసుకపోయే నాయకులు ఉన్నారు. ఆర్భాటాలకు ఆకాశమే హద్దు వ్యవహరించే నేతలను చూశాం.కానీ, పబ్లిక్ లో ఏలా కలసిపోవాలి, వారిలో ఒకరిగా ఎలా మెలుగాలి , ఏలా జీవించాలి అనుకునే నాయుకులు చాల అరుదుగా ఉంటారు. జనంతో కలసి టీ, టిఫిన్లు చేస్తూ మాట్లాడే నాయకులు ఎంత మంది ఉంటారనేదే మన ముందున్న ప్రశ్న. కానీ, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి తీరే వేరు. జనం ఎక్కడ ఉంటే తాను అక్కడే వాలుతాడు. సామాన్య ప్రజల్లో ఒకరిగా కలసి బతకడం ఒక భాగ్యమంటాడు. జనంలో జీవిస్తేనే వారి సాదక బాదకాలు, నిజాలు తెలుస్తాయని భావిస్తారు. ఇది అందరి ప్రజా ప్రతినిధులకు సాద్యం కాదేమో. రైతు బిడ్డ, జనం నాడి ఎరిగి






రాజకీయ శిఖరాన్ని అందుకున్న మేఘా రెడ్డి ప్రజల్లో ఒకడిగా ఇమిడిపోయి వనపర్తి ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు.

**కాలనీలో నడుచుకుంటూ..! ప్రజలను చిరు నవ్వుతో పలకరిస్తూ..!!**

వనపర్తి పట్టణంలోని 17వ వార్డులో ఆదివారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నడుచుకుంటూ అందరినీ పలకరించి వారి సమస్యలు అడగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేగా ఉన్నా, సామాన్యుడిలా ప్రజల మధ్య కలిసిపోవడం, వారి కష్టసుఖాలను తెలుసుకోవడం, ప్రజలతో ఆత్మీయంగా మమేకమవడం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేకతగా నిలిచారు.ప్రజా ప్రతినిధి అంటే ప్రజలకు దూరంగా ఉండటం కాదని, ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని, వారి సుఖదుఃఖాల్లో భాగస్వామి కావడమే నిజమైన ప్రజాసేవకు నిదర్శనమని మేఘారెడ్డి వ్యవహారశైలి మరోసారి చాటిచెప్పిందని స్థానికులు చర్చించుకున్నారు.అదే విధంగా వనపర్తి పట్టణంలోని 27వ వార్డులో బొట్టు రాజేష్ ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను వ రా మ ర్శిం చా ర ు. అ న ం త ర ం మృతదేహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు.అక్కడి నుంచి కాలనీలో నడుచుకుంటూ ప్రజలను పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత రామాలయం ఆర్చ్ సమీపంలోని అతి సాధారణ టీ స్టాల్లో స్థానికులతో కలిసి టీ తాగుతూ వారితో ఆత్మీయంగా ముచ్చటించారు.ఆ తర్వాత బస్టాండ్ సమీపంలోని సాధారణ హెయిర్ కటింగ్ షాప్కు వెళ్లి అక్కడే కటింగ్ చేయించుకున్నారు. ఎమ్మెల్యే అయిన ఎక్కడ అలాంటి దర్పం కనిపించకుండా సామాన్య డిలా వ్యవహరించిన తీరు అక్కడి ప్రజలను ఆకట్టుకుంది. పదవి ఎంత పెద్దదైనా.. ప్రజల మధ్య మనిషిగా ఉండటమే గొప్పతనం" అన్నట్లుగా ఎమ్మెల్యే మేఘారెడ్డి నిరాడంబరత, అందరితో కలిసిపోయే స్వభావం వనపర్తి పట్టణ ప్రజలను ఆకట్టుకుంటుంది.

# “రైతు బిడ్డ నుంచి ‘డాక్టర్’ వరకు.. లయన్ పసుల లక్ష్మా రెడ్డి విజయ ప్రస్థానం!”

### విద్యారంగంలో సేవల ప్రస్థానం.. పరిశోధనతో డాక్టరేట్ సాధించిన లయన్ పసుల లక్ష్మా రెడ్డి

**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 4:** కల్వకుర్తికి చెందిన ప్రముఖ విద్యావేత్త, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ మాజీ అధ్యక్షులు లయన్ పసుల లక్ష్మా రెడ్డికి కాకతీయ విశ్వవిద్యాలయం విద్యా విభాగంలో డాక్టరేట్ లభించింది. “ఆంధ్రప్రదేశ్లో బాలికల విద్యా వ్యాప్తిలో సర్వశిక్షా అభియాన్ పాత్ర” అనే అంశంపై సమర్పించిన పరిశోధనా గ్రంథానికి గుర్తింపుగా విశ్వవిద్యాలయం ఆయనకు డాక్టరేట్ ప్రకటించింది. ఈ డాక్టరేట్ను నవంబర్ 28న కాకతీయ విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న స్నాతకోత్సవంలో ప్రదానం చేయనున్నారు.రైతు కుటుంబం నుంచి వచ్చిన లయన్ పసుల లక్ష్మా రెడ్డి, కల్వకుర్తికి చెందిన రైతు కీ.శే. పసుల బాల్ రెడ్డి--రాధమ్మ దంపతుల పెద్ద కుమారుడు. విద్యపై ఆసక్తితో ఉన్నత విద్యను అభ్యసించిన ఆయన ఎం.ఎస్సీ, ఎం.ఎడ్, డి.డి.ఈ, ఎల్.ఎల్.బీ విద్యార్హతలను సాధించారు.ప్రభుత్వ సేవలో సుమారు 10 సంవత్సరాల 4 నెలలు జూనియర్ లెక్చరర్గా పనిచేసిన అనంతరం పాఠశాల విద్యాశాఖలో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్గా హైదరాబాద్లో సుమారు 7 సంవత్సరాల 7 నెలలు సేవలందించారు. అనంతరం శ్రీకాకుళం, నల్గొండ, మెదక్ జిల్లాల్లో జిల్లా విద్యాశాఖాధికారిగా విధులు నిర్వహించారు. వరంగల్, హైదరాబాద్ ప్రాంతాల్లో ప్రాంతీయ సంయుక్త సంచాలకులుగా సుమారు 5 సంవత్సరాల 5 నెలలు సేవలందించారు. అనంతరం అదనపు సంచాలకులుగా పదోన్నతి పొంది 2013 మే 31న పదవీ విరమణ చేశారు.విద్యాశాఖలో అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా



శ్రీకాకుళం, నల్గొండ, మెదక్, వరంగల్ జిల్లాల్లో ఉత్తమ అధికారి పురస్కారాలను అందుకున్నారు. 2007లో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ చేతుల మీదుగా రెడ్క్రాస్ బంగారు పతకాన్ని కూడా అందుకున్నారు.సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్న లయన్ పసుల లక్ష్మా రెడ్డి 2024--25 సంవత్సరంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ అధ్యక్షులుగా సేవలందించారు. విద్యారంగంలో సుదీర్ఘ అనుభవం, పరిపాలనా నైపుణ్యం, బాలికల విద్యపై చేసిన పరిశోధనకు గుర్తింపుగా డాక్టరేట్ లభించడం పట్ల లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా లయన్ డాక్టర్ వి. దామోదర్ రెడ్డి, మల్టిపుల్ చైర్మన్ లయన్ సందడి నరేందర్ రెడ్డి, పీడీజీ లయన్ గ. చెన్నకిషన్ రెడ్డి, లయన్ జూలూరు రమేష్ బాబు, లయన్ డాక్టర్ మురళీధర్ పోల, లయన్ జూలూరు లింగయ్య, లయన్ జూలూరు రమేష్, లయన్ కృష్ణమూర్తి, లయన్ రామ్మోహన్ రావు, క్లబ్ అధ్యక్షులు లయన్ అంగలి బాలకృష్ణ, కార్యదర్శి లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి లయన్ గంప శ్రీనివాస్, లయన్ బండెల రాంచంద్రారెడ్డి, లయన్ వెంకటేష్ బావండ్ల, లయన్ కె. గోవర్ధన్ రెడ్డి, లయన్ పాషా తదితరులు అభినందించారు.రైతు కుటుంబం నుంచివ విద్యారంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి, పరిపాలనా రంగంలో విశిష్ట సేవలందించి, పరిశోధన ద్వారా డాక్టరేట్ సాధించడం కల్వకుర్తి ప్రాంతానికి, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు కు గర్వకారణమని వారు పేర్కొన్నారు.

# ఖమ్మం ఫోటోగ్రాఫర్ ముత్యాల నాగేశ్వరరావుకు జాతీయ కీర్తి!

### ఉత్తమ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ అవార్డు, భారత్ కళా పురస్కార్ --2026 అందుకున్న ముత్యాల నాగేశ్వరరావు






**ఖమ్మం రూరల్, అక్టోబర్ 4 (లోకల్ గైడ్ న్యూస్):** ఖమ్మం రూరల్ పెద్దతండా సాయిప్రభాత్ నగర్కు చెందిన ముత్యాల నాగేశ్వరరావు ఫోటోగ్రఫీ రంగంలో జాతీయ స్థాయిలో సత్తా చాటారు. ఉత్తమ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ ప్రతిభకు గుర్తింపుగా ఆయనకు ఉత్తమ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ అవార్డుతో పాటు భారత్ కళా పురస్కార్--2026 లభించాయి. హైదరాబాద్ శంషాబాద్లోని ఎస్.ఎస్. కన్వెన్షన్ హాల్లో అక్టోబర్ 2, 3, 4 తేదీల్లో నిర్వహిస్తున్న ఫోటో ట్రేడ్ షో సందర్భంగా సిగ్మా ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా, ట్రేడ్ షో నిర్వాహకులు సంయుక్తంగా జాతీయ స్థాయి వెడ్డింగ్ ఫోటోగ్రఫీ పోటీలను నిర్వహించారు. దేశవ్యాప్తంగా పలువురు ఫోటోగ్రాఫర్లు పాల్గొన్న ఈ పోటీల్లో నాగేశ్వరరావు తన ప్రత్యేక ఫోటోగ్రఫీ నైపుణ్యాన్ని ప్రదర్శించి అవార్డులకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నిర్వాహకులు, ఫోటోగ్రఫీ రంగ ప్రముఖుల చేతుల మీదుగా నాగేశ్వరరావు ఉత్తమ వెడ్డింగ్ ఫోటోగ్రఫీ అవార్డు, భారత్ కళా పురస్కార్--2026 అందుకున్నారు. జాతీయ స్థాయిలో ఒకేసారి రెండు ప్రతిష్టాత్మక గుర్తింపులు లభించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అవార్డులు అందుకున్న అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ తన ఫోటోగ్రఫీ ప్రతిభను గుర్తించి అవార్డులకు ఎంపిక చేసిన నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన ఫోటోగ్రఫీ ప్రయాణంలో సహకరిస్తున్న కుటుంబ సభ్యులు, మిత్రులు, సహచరులు, శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్లో మరింత నాణ్యమైన ఫోటోగ్రఫీతో ఈ రంగంలో ముందుకు సాగేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిగ్మా ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా చైర్మన్ ఎం.సి. శేఖర్, ట్రేడ్ షో నిర్వాహకులు ఎడిట్ పాయింట్ రమేష్, ఫోటోటెక్ అధినేత అభిమన్యురెడ్డి తదితరులతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# ఘనంగా పట్లోళ్ల ఇంద్రారెడ్డి 72వ జయంతి వేడుకలు

### గండిపేట ఇంద్రారెడ్డి చౌరస్తా వద్ద మహానేతకు ఘన నివాళులు



**గండిపేట, అక్టోబర్ 4 (లోకల్ గైడ్):** ( పజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత, మాజీ హోంమంత్రి పట్లోళ్ల ఇంద్రారెడ్డి 72వ జయంతి వేడుకలను ఆదివారం గండిపేటలోని ఇంద్రారెడ్డి చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.నార్సింగి సర్కిల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కే. విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ఇంద్రారెడ్డి ప్రజలకు చేసిన సేవలను, ఆయన ఆశయాలను స్మరించుకున్నారు. ప్రజా సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి, ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధం చిరస్మరణీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నార్సింగి సర్కిల్ బీఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షుడు షేక్ ముక్తార్, మాజీ సర్పంచ్ ముత్యాలు, ప్రభాకర్, మల్లేష్, ప్రశాంతి యాదవ్, నరసింహ, నాగరాజు, శ్రీనివాస్, గణేష్ ముదిరాజ్, గణేష్ రెడ్డి, మహిపాల్, రాజు, శ్రీకాంత్ రెడ్డి, శ్రీకాంత్, సంతోష్, అరుణ, జైసింహ, జయమ్మ, రజినీకాంత్, గంగుల మహేందర్, పరవేద నరసింహ, ఆసిఫ్, రాఘవేందర్ తదితరులు పాల్గొని మహానేతకు ఘనంగా నివాళులర్పించారు.

# బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ భరోసా

### మాదారంలో దశదినకర్మలకు 50 కిలోల బియ్యం అందజేత



**కారేపల్లి, అక్టోబర్ 4 (లోకల్ గైడ్ న్యూస్):** ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలుస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేయూత అందించారు. సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన మూడ్ లక్ష్మా దశదినకర్మల సందర్భంగా ఆదివారం బీఆర్ఎస్ గ్రామ, మండల కమిటీల ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం అందజేశారు. పెద్దదిక్కును కోల్పోయిన కుటుంబానికి కష్ట సమయంలో అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సహాయం చేసినట్లు పార్టీ నాయకులు తెలిపారు. గ్రామ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ, అవసరమైన సందర్భాల్లో తమవంతు సహాయ సహకారాలు అందించడం సామాజిక బాధ్యతలో భాగమని పేర్కొన్నారు. దశదినకర్మల నిర్వహణకు బియ్యం అందించడం ద్వారా కుటుంబానికి కొంతమేర అండగా నిలిచామని తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసి, మనోధైర్యం కల్పించారు. బీఆర్ఎస్ నాయకులు అందించిన సహాయంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాదారం గ్రామ శాఖ అధ్యక్షుడు కిలారి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ అజ్మీర రవి, 8వ వార్డు సభ్యుడు పాయం మునేందర్, బర్మావత్ కోటి, బర్మావత్ వీరన్న, బర్మావత్ వంశీ, రవి, మాజీ వార్డు సభ్యుడు లాలు, మోతిలాల్, రమేశ్, మురళి, బిక్కు, శ్రీకాంత్, దేవా, భాను తదితరులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.కావాలంటే ఇదే హెడ్లైన్ను మరింత దమ్మున్న ఫ్రంట్పేజ్ శైలిలో కూడా మార్చవచ్చు.

# ఆధ్యాత్మిక శోభతో గ్యార్మీ షరీఫ్ వేడుకలు

### మహబూబ్ సుభాని దర్గా వద్ద భక్తుల ప్రత్యేక ప్రార్థనలు.. ఘనంగా అన్నదాన కార్యక్రమం





**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 4:** ఆమనగల్లు పట్టణంలోని పీర్ల మసీదు కాలనీలో ఉన్న మహబూబ్ సుభాని దర్గా వద్ద ఆదివారం గ్యార్మీ షరీఫ్ వేడుకలను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అంజుమనే గులామే ముస్తఫా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు పట్టణంలోని ముస్లిం మైనార్టీ నాయకులు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహబూబ్ సుభాని దర్గా వద్ద నుంచి జెండాతో పట్టణంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం దర్గా వద్ద జెండాను ప్రతిష్ఠించి మంజర్ హుసేన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు, సలాం, దువా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం అంజుమనే గులామే ముస్తఫా కమిటీ ఆధ్వర్యంలో భక్తులు, ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ సోదరభావాన్ని చాటుకున్నారు.కార్యక్రమంలో మైనార్టీ సోదరులు మోహమ్మద్ మాసూమ్, జబ్బార్, సయ్యద్ ఖలీల్, నయీం, బురాన్, అఫ్జల్, మజీద్ ఖురేషి, అలీమ్, అప్సర్, హఫీజ్తో పాటు అంజుమనే గులామే ముస్తఫా కమిటీ సభ్యులు అక్రమ్ బేగ్, బాబా, అజర్, అంజాత్, అక్సిర్, అబ్బాస్, అహ్మద్, గౌస్, అక్బర్, అస్లాం, సమీర్, ఖలీల్, రౌషద్, రావుఫ్, పాషా, ముధసిర్, ముజమ్మిల్, ఆబేద్, ముబాషిర్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



# సమాజ నిర్మాణ శిల్పులు ఉపాధ్యాయులే మున్సిపల్ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి

ప్రైవేట్ ఉపాధ్యాయుల శ్రమకు తగిన గుర్తింపు, భద్రత అవసరం

ఘనంగా ఇబ్రహీంపట్నం జోనల్ స్థాయి 'ఉత్తమ ఉపాధ్యాయ ఆత్మీయ పురస్కారాల' ప్రదానోత్సవం




**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 4 ( లోకల్ గైడ్ ) :** సమాజ భవిష్యత్తును తీర్చిదిద్దే నిజమైన శిల్పులు ఉపాధ్యాయులేనని ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి కొనియాడారు. ఇబ్రహీంపట్నం జోనల్ స్థాయి ప్రైవేట్ 'ఉత్తమ ఉపాధ్యాయుల ఆత్మీయ పురస్కార' ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థి జీవితంలో తల్లిదండ్రుల తర్వాత అత్యంత విశిష్టమైన స్థానం ఉపాధ్యాయులదేనని అన్నారు. ఒక విద్యార్థిని ఉత్తమ పౌరుడిగా, సమాజానికి ఉపయోగపడే ఉన్నత వ్యక్తిగా మలచడంలో గురువుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమ వ్యక్తిగత సమస్యలను పక్కనపెట్టి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని ప్రశంసించారు. విద్యార్థుల ఉన్నతికి పునాది వేస్తున్న ప్రైవేట్ ఉపాధ్యాయుల శ్రమకు తగిన గుర్తింపు, గౌరవం, ఆర్థిక భద్రత లభించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయులకు గౌరవప్రదమైన వేతనాలు, ఉద్యోగ భద్రత, ఆరోగ్య సదుపాయాలు, చట్టబద్ధమైన సెలవులతో పాటు మెరుగైన పని వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల ఎదుగుదలతో పాటే ఉపాధ్యాయుల జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడాలని ఆకాంక్షించారు...ఉపాధ్యాయుల సమస్యలను కేవలం వినడమే కాకుండా, వాటి పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు... ఉపాధ్యాయులను గౌరవించే సమాజమే నిజమైన విద్యావంతమైన సమాజంగా ఎదుగుతుందని, ప్రైవేట్ ఉపాధ్యాయుల హక్కులు, ఆత్మగౌరవం కోసం అందరం బాసటగా నిలవాలని పేర్కొన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన పలువురు ఉపాధ్యాయులకు జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# జిమ్నాస్టిక్స్ పోటీలలో మెరిసిన మిరియాల ప్రీతమ్ కుమార్తెలు..గోల్డ్, సిల్వర్ మెడల్స్ కైవసం

-స్టేట్ ఓపెన్ జిమ్నాస్టిక్స్ లో సత్తా చాటిన కాంగ్రెస్ నేత మనుమరాళ్లు.. అభినందనలు వెల్లువ






**శేరిలింగంపల్లి, అక్టోబర్ 04 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** తెలంగాణ జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గండిపేట్, ఖానాపూర్ లో నిర్వహించిన స్టేట్ ఓపెన్ జిమ్నాస్టిక్స్ పోటీలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ కుమార్తెలు అద్భుత ప్రతిభ కనబరిచారు. మిరియాల నిహిర, మిరియాల ఐరా ఈ పోటీలలో పాల్గొని గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది చిన్నారులు పాల్గొన్న ఈ పోటీలలో నిహిర, ఐరా వివిధ విభాగాల్లో ప్రత్యర్థులను అధిగమించి పతకాలు సాధించడం విశేషం. వారి క్రమశిక్షణ, నిరంతర సాధన, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఈ విజయానికి కారణమని నిర్వాహకులు కొనియాడారు. చిన్న వయస్సులోనే జిమ్నాస్టిక్స్ లో ఇంతటి ప్రావీణ్యం సాధించడం పట్ల కోచ్ లు, న్యాయనిర్ణేతలు ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు మిరియాల రాఘవరావు తన మనుమరాళ్లు మిరియాల నిహిర, మిరియాల ఐరాలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వారు భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించి తెలంగాణ రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, స్థానిక ప్రజలు కూడా చిన్నారులను అభినందిస్తూ వారి భవిష్యత్ విజయాలకు శుభాకాంక్షలు తెలిపారు.

# పేటలో ఘనంగా నిడ్ జామ్ అథ్లెటిక్స్ ఎంపికలు



**నారాయణపేట అక్టోబర్ 4:** నారాయణపేట మినీ స్టేడియంలో ఆదివారం నిద్ జామ్ అథ్లెటిక్స్ ఎంపికలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లా నలు మూలల నుంచి దాదాపు 200 మంది క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ అథ్లెటిక్స్ విభాగాల్లో అండర్ 14 ట్రయాథ్లాన్ ఏ, బి , సి, అండర్ 16 లో 60 మీటర్లు, 600 ల మీటర్లు, 80 మీటర్స్ హర్డిల్, షాట్ పుట్, లాంగ్ జంప్, హై జంప్, జావెలిన్ త్రో , పెంటాత్లన్, పోటీలలో క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 13 మంది క్రీడాకారులను ఎంపిక చేస్తామని సెక్రటరీ రమణ తెలిపారు. ఈ కార్యక్రమానికి స్టేట్ అథ్లెటి క్స్ అబ్జర్వర్ శరత్ చంద్ర హాజరై క్రీడాకారుల ప్రతిభను పరిశీలించారు. అలాగే లయన్స్ క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్, తపస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గుంపు బాల రాజ్ , భీష్మ రాజ్ ఫౌండే షన్ సభ్యులు తిప్పన్న పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి గెలుపొందిన క్రీడాకారులు వచ్చే నవంబర్ 14, 15, 16 తేదీలలో హైదరాబాద్ లో జరగబోయే అంతర్ జిల్లాల జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ రమణ తెలిపారు. క్రీడాకారులకు మెరుగైన శిక్ష ణ, ప్రోత్సాహం అందించ డం ద్వారా జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో కోచ్ జగదీష్, బీరప్ప, మహేష్ , భరత్, వ్యాయామఉపాధ్యాయులు విద్యాసాగర్, యాద మ్మ ,సౌమ్య , లావణ్య, శశికళ, భాను ప్రకాష్, గణేష్, త్రివేణి, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలను ఉపేక్షించేది లేదు.. సీఎంసీ కమిషనర్ డాక్టర్ జి.సృజన హెచ్చరిక

-ఎంతటి వారైనా చర్యలు తప్పవు..అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించనున్న కమిషనర్




**సైబరాబాద్, అక్టోబర్ 04 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** ఎంతటి వారైనా అక్రమ కట్టడాలను ఉపేక్షించేది లేదని సీఎంసీ కమిషనర్ డాక్టర్ జి.సృజన స్పష్టం చేశారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్ చాట్ కార్యక్రమంలో ఆమె అక్రమ నిర్మాణాలపై తీవ్రంగా స్పందించారు. నగరంలో అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టౌన్ ప్లానింగ్ నిబంధనలను ఉల్లంఘించి ఎవరు నిర్మాణాలు చేపట్టినా వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని తేల్చి చెప్పారు. అక్రమ కట్టడాల విషయంలో అధికారులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపైనా శాఖాపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ప్రజలు కూడా అక్రమ కట్టడాలపై ఫిర్యాదు చేయడానికి ముందుకు రావాలని, వాటి వివరాలను కమిషనరేట్ కు అందించాలని కోరారు. వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నగరాన్ని అక్రమ నిర్మాణాలు లేని నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, ఇందుకు ప్రజల సహకారం అవసరమని కమిషనర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం ముందస్తు అనుమతులు తీసుకుని మాత్రమే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.

# వైద్యులపై దాడులు ఆపాలి.. లేదంటే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం!

ఒక్కరి తప్పును మొత్తం వైద్య వ్యవస్థకు ఆపాదించడం సరికాదు..

ప్రైవేటు ఆసుపత్రుల రాష్ట్ర నాయకుడు పత్య నాయక్







**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 4:** ప్రైవేటు ఆసుపత్రులపై అధికారులు చేపడుతున్న తనిఖీలు, దాడుల పేరుతో అనుభవజ్ఞులైన వైద్యులను అవమానించేలా వ్యవహరించడం సరికాదని ప్రైవేటు ఆసుపత్రుల రాష్ట్ర నాయకుడు, ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ అన్నారు. ఆదివారం ఆమనగల్లు పట్టణంలో కల్వకుర్తి డాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 40--50 సంవత్సరాలుగా వైద్య వృత్తినే నమ్ముకుని ప్రజలకు వైద్యం అందిస్తున్న అనుభవజ్ఞులైన వైద్యులపై తనిఖీల పేరుతో ఉన్నవి, లేనివి కల్పించి, స్టెరాయిడ్లు అంటూ పత్రికల్లో ప్రచారం చేయడం సమంజసం కాదని పత్య నాయక్ పేర్కొన్నారు. వైద్యుల గౌరవానికి భంగం కలిగించేలా వ్యవహరించకుండా అధికారులు వాస్తవాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా బీఏఎంఎస్, బీహెచ్ఎంఎస్, ఫార్మ్-డీ, బీయూఎంఎస్, బీపీటీ తదితర వైద్య విద్యలను ప్రభుత్వ, గుర్తింపు పొందిన కళాశాలల్లో చదివి పట్టాలు పొందిన వైద్యుల విషయంలో కూడా స్పష్టమైన విధానాన్ని ప్రభుత్వం, అధికారులు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆయా విద్యలను పూర్తి చేసి పట్టాలు పొందిన వారు తమ వృత్తిని కొనసాగించకుండా అడ్డంకులు సృష్టిస్తే వారు ఏం చేయాలనే దానిపై అధికారులే సమాధానం చెప్పాలని అన్నారు. ఏ వ్యవస్థలో అయినా అక్కడక్కడ తప్పులు జరగడం సహజమని, ఎవరో ఒక వ్యక్తి చేసిన తప్పిదాన్ని మొత్తం వైద్య వ్యవస్థకు ఆపాదించడం సరైంది కాదని పత్య నాయక్ అన్నారు. అధికారులు ఇప్పటికైనా వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని వ్యవహరించాలని, ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలా పరిస్థితులు సృష్టించవద్దని సూచించారు. ప్రైవేటు ఆసుపత్రులు, వైద్యులపై ఇదే విధంగా దాడులు కొనసాగితే వైద్యుల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన పరిస్థితి వస్తుందని పత్య నాయక్ హెచ్చరించారు. వైద్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, న్యాయమైన పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కల్వకుర్తి, ఆమనగల్లు, మాడ్గుల, వెల్దండ, తలకొండపల్లి, కడ్తాల్ తదితర మండలాలకు చెందిన సీనియర్ వైద్యులు స్వామి, శేఖర్, వెంకటాచారి, ప్రసాద్, రమేష్, రాంచందర్ నాయక్, వెంకటేష్, పర్వతాలు, శ్రీనివాస్ గుప్తా, కృష్ణా నాయక్, కృష్ణ విజయ్, శ్రీశైలం, తుమ్మల రమేష్, నాగరాజ్, విజయ్, భాస్కర్ రెడ్డి, భాస్కర్ తదితరులతో పాటు సుమారు 500 మంది వైద్యులు పాల్గొన్నారు.

# వనపర్తికి రూ.60 కోట్ల రైతు విజ్ఞాన కేంద్రం మంజూరు.

అయ్యవారిపల్లిలో 40 ఎకరాలలో నిర్మాణానికి శ్రీకారం.

సీ ఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి..



**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి అక్టోబర్ 4:** వనపర్తికి రైతు విజ్ఞాన కేంద్రం మంజూరైందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. మంజూరైన రైతు విజ్ఞాన కేంద్రంను పెబ్బేరు మండలం అయ్యవారిపల్లిలో 40 ఎకరాల్లో అన్ని హంగులతో నిర్మించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చరల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఏర్పాటయ్యే ఈ కేంద్రం ద్వారా రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, శాస్త్రీయ సలహాలు, వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, నిపుణుల మార్గదర్శకత్వం, శిక్షణ కార్యక్రమాలు అందుబాటులోకి రానున్నాయని ఆయన పెర్కొన్నారు. జిల్లాలో రైతులు ఎదుర్కొనే వ్యవసాయ సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు చూపడంతో పాటు కొత్త సాంకేతికతను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో రైతు విజ్ఞాన కేంద్రం కీలకంగా ఉపయోగపడుతుందని ఆయన వెల్లడించారు. వనపర్తి రైతుల అవసరాన్ని గుర్తించి ప్రభుత్వ స్థాయిలో ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లి, భూమి గుర్తింపు నుంచి అడ్వాన్స్ పొజెషన్ వరకు ప్రక్రియను వేగవంతం చేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కృషికి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బివ్యవసాయ శాఖ మాత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి,నాగర్కర్నూల్ ఎంపీ మల్లు రవి కృతజ్ఞతలు తెలిపారు.

**ఎమ్మెల్యేను సన్మానించిన పెబ్బేరు రైతులు.**

వనపర్తి పట్టణం లోని నంది హిల్స్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మేఘారెడ్డిని పెబ్బేర్ మండల, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో పెబ్బేరు మండలాధ్యక్షుడు యాపర్ల రామిరెడ్డి, అయ్యవారిపల్లి లక్ష్మణ్, వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు కదిరె రాములు, జిల్లా జర్నల్ సెక్రెటరీ బ్రహ్మంచారి, కౌన్సిలర్లు శరవంద, పరుశురాం, చీర్ల జనార్ధన్, రవి యాదవ్, రఫీక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

**బాధ్యత కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే...**

గోపాలపేట మండల కేంద్రానికి చెందిన బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందించారు. గోపాల్ పేటకు చెందిన కావలి బంగారి (72)కు రూ.5 వేలు, సౌడమోని పెంటమ్మ (56)కు రూ.5 వేల చొప్పున రెండు కుటుంబాలకు కలిపి మొత్తం రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు బాధిత కుటుంబాలను పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అలాగే పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు. బాధిత కుటుంబాలను పరామర్శించిన వారిలో రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ జనరల్ సెక్రటరీ కొంకి వెంకటేష్, వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ వింగ్ ఇన్చార్జ్ శివన్న, మాజీ ఎంపీపీ శేఖర్, కేతేపల్లి వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ మేస్త్రి బాలయ్య, వార్డు సభ్యులు పోడవు సురేష్, నాగరాజు, గొల్లపులయ్య, కృష్ణయ్య యాదవ్, బత్తుల శ్రీశైలం, వనపర్తి జిల్లా మీడియా కమ్యూనికేషన్ అండ్ పబ్లిసిటీ కోఆర్డినేటర్ మునిగళ్ల ప్రవీణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# గురుకులాల్లో మౌలిక వసతులు కల్పించాలి

-విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

-ఎమ్మెల్సీ మల్క కొమరయ్య డిమాండ్



**పెద్దల్లి , అక్టోబర్ 4: (లోకల్ గైడ్ ) :** రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్సీ, బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మల్క కొమరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు చదువుతున్న గురుకుల పాఠశాలలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఆదివారం పెద్దపల్లిలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ సంక్షేమ గురుకుల పాఠశాలను ఎమ్మెల్సీ మల్క కొమరయ్య సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులను పరిశీలించడంతో పాటు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న భోజనం, తాగునీరు, వసతి గదులు, పారిశుద్ధ్యం, పాఠ్యపుస్తకాలు, విద్యాబోధన తదితర అంశాలపై ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మల్క కొమరయ్య మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు మంచి వసతి, పరిశుభ్రమైన వాతావరణం, నాణ్యమైన భోజనం, స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ప్రభుత్వం అవసరమైన వసతులు, విద్యా వాతావరణాన్ని కల్పించాలన్నారు. కేవలం విద్యాబోధనతోనే కాకుండా విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, వసతి విషయంలోనూ ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. గురుకుల పాఠశాలలకు అవసరమైన నిధులు కేటాయించి, మౌలిక వసతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మల్క కొమరయ్య ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అవి పరిష్కారమయ్యే వరకు ప్రశ్నిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం రాజకీయాలకు అతీతంగా పనిచేస్తామని, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన చర్యలకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్సీ సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# లివర్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

యశోద క్లినికల్ డైరెక్టర్,

కాలేయ సంబంధిత డాక్టర్ నవీన్ పోలవరపు...వెల్లడిలి




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్04 (లోకల్ గైడ్ న్యూస్):** ఫ్యాటీ లివర్, హెపటైటిస్‌తో క్యాన్సర్ ప్రమాదం: పాంక్రియాస్ స్పెషలిస్ట్ డాక్టర్ కృష్ణ భరద్వాజ్, ముందస్తు పరీక్షలతో ప్రాణాలు కాపాడుకోవచ్చు అన్నారు. హనుమకొండ, ప్రపంచవ్యాప్తంగా శర వేగంతో పెరుగుతున్న క్యాన్సర్లలో లివర్ క్యాన్సర్ ఒకటిగా మారుతోందని యశోద హాస్పిటల్ హైటెక్ సిటీకి చెందిన క్లినికల్ డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, లివర్ వ్యాధుల నిపుణుడు డాక్టర్ నవీన్ పోలవరపు, పాంక్రియాస్ స్పెషలిస్ట్ డాక్టర్ కృష్ణ భరద్వాజ్ తెలిపారు. హనుమకొండలో ప్రత్యేక విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం క్లినికల్ డైరెక్టర్, డాక్టర్ నవీన్ పోలవరపు మాట్లాడుతూ 'నిశ్శబ్ద హంతకులు'గా ఫ్యాటీ లివర్, హెపటైటిస్ బి, సి వైరస్ లు వస్తున్నాయని అన్నారు. అధిక మద్యపానం వల్ల లివర్ తీవ్రంగా దెబ్బతింటోందని, ముదిరి పోయే వరకు వ్యాధి లక్షణాలు బయట పడక చాలామందికి తెలియదని వారు హెచ్చరించారు. కాళ్లు వాపులు, పొట్ట ఉబ్బరం, లివర్ క్యాన్సర్ వంటి లక్షణాలు ఆలస్యంగా వెలుగులోకి వస్తాయని వైద్యులు వెల్లడించారు. క్రమం తప్పకుండా రక్తపరీక్షలు, అల్ట్రాసౌండ్ స్కానింగ్ చేయించుకోవడం ద్వారా ముందస్తుగానే వ్యాధిని గుర్తించి వ్యాక్సినేషన్, సరైన చికిత్సలతో ప్రాణాపాయాన్ని తగ్గించవచ్చని సూచించారు. కొలెస్ట్రాల్, మధుమేహం, థైరాయిడ్ సమస్యలను అదుపులో ఉంచుకోవాలని, మద్యపానం మానడం లేదా తగ్గించడం ద్వారా లివర్, ప్యాంక్రియాస్ దెబ్బతినకుండా కాపాడుకోవచ్చని వారు తెలిపారు. పాంక్రియాస్ స్పెషలిస్ట్ డాక్టర్ కృష్ణ భరద్వాజ్ పెగట్రాజ్ మాట్లాడుతూ అనారోగ్యకరమైన ఆహార అలవాట్ల వల్ల గ్యాస్ట్రిక్ సమస్యలు పెరుగుతున్నాయని, మలవిసర్జనలో మార్పులు, రక్తస్రావం, పొట్ట ఉబ్బరం వంటి లక్షణాలు రెండు వారాలకు మించి ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆయన తెలిపారు. కొలనోస్కోపీ పరీక్ష ద్వారా పేగుల్లో ఏర్పడే పాలిప్స్‌ను తొలిదశలోనే గుర్తించి తొలగించడం వల్ల పెద్దపేగు క్యాన్సర్‌ను నివారించవచ్చని వివరించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ( డబ్ల్యూహెచ్ఓ) 2030 నాటికి హెపటైటిస్ నిర్మూలన లక్ష్యంగా చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ సిబ్బంది విజయ్ కుమార్, అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా అభివృద్ధి..

33 నెలల్లో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు

రూ.2.కోట్ల 60 లక్షల అభివృద్ధి పనులకు

శంకుస్థాపన...ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్(లోకల్ గైడ్ న్యూస్):** ప్రజల అభ్యున్నతి, అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ధ్యేయం, అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాల తప్పుడు ప్రచారం. హనుమకొండ, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన గడిచిన 33 నెలల్లో నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. 31వ డివిజన్ పరిధిలోని అవంతి స్కూల్ కాలనీ, హంటర్ రోడ్ విశాల్ మార్ట్ ఆవరణ, సూర్యోదయ కాలనీ, శ్రీరామ్ హిల్స్, హంటర్ హిల్స్ రోడ్ నంబర్ 3 ప్రాంతాల్లో సుమారు రూ.2.60 కోట్లతో చేపట్టనున్న అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నాయిని శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కాలనీ ప్రజలు, సంబంధిత అధికారులతో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను గుర్తించి ప్రతి డివిజన్‌లో ప్రాధాన్యత క్రమంలో రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తోందన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు అవసరమైన ప్రాంతాల్లో కొత్త పనులను కూడా వేగంగా చేపడుతున్నామని తెలిపారు. ప్రజల అభ్యున్నతి, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అభివృద్ధి పనులు జరుగుతుండటాన్ని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా తప్పుడు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, క్షేత్రస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలు స్వయంగా పరిశీలించాలని కోరారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీ లేకుండా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ బత్తిని శ్రీనివాస్ రావు,డివిజన్ ఇంచార్జ్ మార్క విజయ్ కుమార్,మాజీ కార్పొరేటర్ మామిండ్ల రాజు,వేల్పుల మోహన్ రావు, జిల్లా నాయకులు సురేష్,డివిజన్ అధ్యక్షుడు సత్తు రమేష్,మాజీ అధ్యక్షులు సురేందర్, పార్టీ నాయకులు మామిండ్ల రాజు,వేణు,కృష్ణ,అభిలాష్, స్థానిక నాయకులు, వీరమనేని రవీందర్ రావు, మారినేని రామారావు, కార్యకర్తలు, అధికారులు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి




# కరాటే గురువు జగదీష్ రెడ్డి మృతి

### చిన్నారులకు కరాటే శిక్షణలో విశిష్ట సేవలు.. పట్టణ ప్రముఖుల నివాళి



**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 4:** ఆమనగల్లు మున్సిపాలిటీకి చెందిన ప్రముఖ కరాటే మాస్టర్ చింతల జగదీష్ రెడ్డి మృతి చెందారు. ఆయన మృతితో ఆమనగల్లు పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న బీజేపీ నేత, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, రాష్ట్ర ఫుడ్ కమిషనర్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, ప్రముఖ సంఘ సేవకుడు కౌన్సిలర్ పాపిశెట్టి రాము, మాజీ వార్డ్ మెంబర్ పూసల సత్యం, సురేష్, కిరణ్, జగదీష్ రెడ్డి పార్థివదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.జగదీష్ రెడ్డి ఆమనగల్లు పట్టణంలో కరాటే మాస్టర్‌గా ఎంతోకాలంగా సేవలందించారు. చిన్నారులు, యువతతో పాటు పెద్దలకు కూడా కరాటేలో శిక్షణ అందిస్తూ ఎంతోమందిని నైపుణ్యం కలిగిన క్రీడాకారులుగా తీర్చిదిద్దారు. వయసు పెరిగినప్పటికీ కరాటేపై ఉన్న మక్కువతో చిన్నారులకు శిక్షణ అందించడం కొనసాగించారు.అదేవిధంగా జగదీష్ అయ్యప్ప స్వామి భక్తుడిగా కూడా ప్రత్యేక గుర్తింపు పొందారు. ప్రతి సంవత్సరం అయ్యప్ప మాల ధరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడంతో పాటు గురుస్వామిగా బాధ్యతలు నిర్వర్తించేవారు.ఆయన పార్థివదేహాన్ని పట్టణ ప్రముఖులు, బంధుమిత్రులు, శిష్యులు, రాజకీయ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దాపూర్ డంపింగ్ యార్డు జీవో 641 రద్దు చేయాలి

### మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

### నిరవధిక నిరాహార దీక్షలకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్






**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** సిద్దాపూర్ గ్రామంలో ఎకో టౌన్ పేరుతో ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 641ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మద్దతు తెలిపారు. దీక్షా శిబిరాన్ని సందర్శించి ఉద్యమకారులకు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ విజయ్ హాజరుకాగా, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ... డంపింగ్ యార్డు ఏర్పాటుతో ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, భూగర్భ జలాలకు తీవ్ర ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాల కాలుష్య సమస్యలు ఉన్నాయని, ప్రజలకు నష్టం కలిగించే డంపింగ్ యార్డు ఏర్పాటును ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల అభిప్రాయాలకు గౌరవం ఇచ్చి జీవో 641ను రద్దు చేయాలని, ప్రజల న్యాయమైన పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ రాంబల్ నాయక్, కన్వీనర్ పినపాక ప్రభాకర్, సామాజికవేత్త వనమాల, జేఏసీ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, యువత, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓబీసీ సింహగర్జన సభకు కాంగ్రెస్ శ్రేణులు

### "ఓబీసీల హక్కులు, సమస్యలపై గళమెత్తేందుకు భారీగా శంషాబాద్ కు భారీగా పయనం





**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 4:** శంషాబాద్ గొల్లపల్లిలో టీపీసీసీ ఓబీసీ చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఓబీసీ సింహగర్జన సభకు ఆమనగల్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆమనగల్లులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జెండా ఊపి సభకు బయలుదేరిన వాహనాలను ప్రారంభించారు. ఓబీసీల హక్కులు, సమస్యలపై నిర్వహిస్తున్న సింహగర్జన సభను విజయవంతం చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా శంషాబాద్ కు పయనమయ్యారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ కల్వకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి శివారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, కళ్లు రమణారెడ్డి, విజయ్ నాయక్, అంజన్‌రెడ్డి, భగవాన్‌రెడ్డి, అంబర్‌సింగ్, బుచ్చిరెడ్డి, ఎంగలి ప్రసాద్, ఫరీద్, సురేష్ నాయక్, దేవరశెట్టి, శ్రీశైలం, హరిలాల్, నాగిళ్ల, వెంకటేష్, పత్య నాయక్, సీతారాం, రామకృష్ణ, శ్రీనునాయక్, షఫీ, గౌస్, చంద్రు, అంజాత్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓం చాముండేశ్వరి ఎగ్జిబిషన్
# ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని, కూడా చైర్మన్...

### ఎగ్జిబిషన్ నిర్వాహకులు శ్రీకాంత్...వెల్లడి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్04(లోకల్ గైడ్ న్యూస్):** వరంగల్‌లో దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకొని హంటర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి , కూడా చైర్మన్ గుండు సుధారాణి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం నిర్వాహకులు ప్రత్యేకమైన కాన్సెప్ట్‌తో ప్రజలను ఆకర్షించేలా, వారికి ఉపయోగపడేలా ఎగ్జిబిషన్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లి చూడలేని ప్రముఖ దేవాలయాలు, ప్రత్యేక నిర్మాణాలు, వివిధ ప్రదర్శనలు, వినూత్న కార్యక్రమాలను వరంగల్‌లోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమన్నారు. ఈసారి కూడా ఎగ్జిబిషన్‌ను ఎంతో చక్కగా, ఆకర్షణీయంగా రూపొందించారని ప్రశంసించారు. ప్రజలకు ఆహ్లాదంతో పాటు ప్రత్యేక అనుభూతిని అందించేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలియజేస్తూ, ఎగ్జిబిషన్ విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో మాజీ కార్పొరేటర్లు మామిండ్ల రాజు,వేల్పుల మోహన్ రావు,డివిజన్ అధ్యక్షులు సత్తు రమేష్,మాజీ అధ్యక్షులు సురేందర్,నాయకులు సురేష్,వరుణ్, వేణు, నిర్వాహకులు శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

### జాజాల సురేందర్



**కామారెడ్డి జిల్లా, అక్టోబర్ 4 లోకల్ గైడ్ :** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలో ఆదివారం రోజున మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ బాధిత కుటుంబాలను కట్లకుంట సుధాకర్ తల్లి, కార్యకర్త అయినటువంటి మంగలి రామస్వామి, అలాగే చతార బోయిన సుధాకర్ వాళ్ళ అత్తమ్మ ఇటీవల మరణించినందున వారి కుటుంబాలను పరామర్శించి ధైర్యంగా ఉండాలి తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆయన వెంట మర్కంటి బుచ్చన్న, నారాయణరెడ్డి, దశరథ్ రెడ్డి, రాజేందర్ గౌడ్, సుధాకర్, నర్సారెడ్డి, మైపాల్, శ్రీకాంత్, సుద్దాల లింగం, రాజయ్య, రాజారెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్ర నగర్ గిరిజన బాలుర వసతి గృహంలో సమస్యల తిష్ట.

### హాస్టల్లో అధ్వాన్న పరిస్థితులు
### -- పదేళ్లుగా సమస్యలతో విద్యార్థుల అవస్థలు.
### కలెక్టర్ గారు ఒక్కసారైనా వచ్చి చూడండి, సమస్యలు పరిష్కరించాలని 'కామన్ ప్లాట్‌ఫామ్' డిమాండ్.






**రాజేంద్రనగర్, అక్టోబర్ 4, ( లోకల్ గైడ్ ):** రాజేంద్రనగర్ పరిధిలోని ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహం విద్యార్థులు పలు సమస్యలతో ఏళ్ళుగా సహవాసం చేస్తున్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం విచారకరమని "కామన్ ప్లాట్‌ఫామ్" (స్వచ్ఛంద సంస్థ) బృందం అభిప్రాయపడింది. ఆదివారం క్షేత్రస్థాయిలో వసతి గృహాన్ని సమగ్రంగా పరిశీలించింది. సమాజంలో అత్యంత వెనుకబడిన గిరిజన విద్యార్థులకు ఆసరాగా నిలవాల్సిన ప్రభుత్వ వసతి గృహం నేడు తీవ్ర నిర్లక్ష్యానికి గురై, కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు హృదయ విదారకంగా ఉన్నాయని సంస్థ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు.క్షేత్రస్థాయి పరిశీలనలో వెలుగుచూసిన తీవ్ర లోపాలు:పదేళ్లుగా రాని మరమ్మతులు -- శిథిలావస్థలో భవనం:ఈ హాస్టల్ భవనానికి మరమ్మతులు జరిగి దాదాపు 10 సంవత్సరాలు గడుస్తున్నట్లు తెలిసింది. గోడలు పెచ్చులూడిపోయి, బీటలు వారి భవనం అత్యంత దయనీయంగా మారింది. దశాబ్ద కాలంగా కనీస రంగులు గానీ, అవసరమైన సివిల్ రిపేర్లు గానీ చేయకపోవడం అధికార యంత్రాంగం నిర్లక్ష్యానికి నిదర్శనం.ఉక్కపోతతో అల్లాడుతున్న విద్యార్థులు -- గదుల్లో ఫ్యాన్ల కొరత:విద్యార్థులు నివసించే, చదువుకునే గదుల్లో సరైన ఫ్యాన్లు లేకపోవడంతో విద్యార్థులు తీవ్రమైన ఉక్కపోత, అసౌకర్యానికి గురవుతున్నారు. కనీస విద్యుత్ పరికరాలు లేని వాతావరణంలో విద్యార్థులు చదువుపై ఏకాగ్రత ఎలా నిలపగలరని సంస్థ ప్రశ్నించింది.అధ్వానంగా మారిన డ్రైనేజీ -- వ్యాధుల భయం:హాస్టల్ ప్రాంగణంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీరు సరిగ్గా బయటకు వెళ్లడం లేదు. మురుగు నిల్వ ఉండడం వల్ల తీవ్రమైన దుర్వాసన రావడమే కాకుండా దోమలు, ఈగలు పెరిగి విద్యార్థులు డెంగ్యూ, మలేరియా, ఇతర విష జ్వరాల బారిన పడే ప్రమాదం పొంచి ఉంది.తలుపులు లేని మరుగుదొడ్లు -- ఆత్మగౌరవానికి భంగం:మరుగుదొడ్లకు సరైన తలుపులు లేవు, శానిటరీ పైపులు పగిలిపోయి అధ్వానమైన పారిశుద్ధ్యం నెలకొంది. విద్యార్థుల ప్రాథమిక అవసరాలు తీర్చుకోవడానికి కూడా కనీస గోప్యత, ఆత్మగౌరవం లేకుండా పోయింది.పర్యవేక్షణ కరవు -- పదేళ్లలో ఒక్కసారైనా కలెక్టర్ చూశారా?:గత పదేళ్ల కాలంలో జిల్లా స్థాయి అధికారులు గానీ, జిల్లా కలెక్టర్ గానీ ఈ హాస్టల్‌ను ఒక్కసారి కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించిన దాఖలాలు లేకపోవడం అత్యంత విచారకరం. అధికారులు కేవలం కార్యాలయాలకే పరిమితం కావడం వల్లే విద్యార్థుల సమస్యలు గాలికొదిలేసినట్లయింది.భవిష్యత్ పౌరులకు ఈ దుస్థితా? -- కామన్ ప్లాట్‌ఫామ్ డిమాండ్లు:"నేటి బాలలే రేపటి దేశానికి వెన్నుముక. సమాజంలో ఉన్నత స్థానానికి ఎదగాలని ఎన్నో ఆశలతో ప్రభుత్వ హాస్టళ్లకు వచ్చే పేద గిరిజన బిడ్డలకు చక్కటి విద్యా వాతావరణం, పరిశుభ్రమైన (హైజీనిక్) వసతులు కల్పించాల్సిన రాజ్యాంగబద్ధమైన, నైతిక బాధ్యత ప్రభుత్వానిది, జిల్లా కలెక్టర్ గారిది."కలెక్టర్ గారు నెలకు ఒక్కసారైనా హాస్టల్‌ను సందర్శించాలి:జిల్లా కలెక్టర్ స్వయంగా నెలకు ఒకసారైనా హాస్టల్‌ను క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల సమస్యలను, వసతులను స్వయంగా తెలుసుకోవాలి.తక్షణ అత్యవసర మరమ్మతులు:వెంటనే హాస్టల్ గదులకు అవసరమైన ఫ్యాన్లు బిగించాలి, డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి, మరుగుదొడ్లకు వెంటనే బలమైన తలుపులు వేసి పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలి.భవన పునరుద్ధరణ:పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న భవన మరమ్మతు పనులకు వెంటనే ప్రత్యేక నిధులు మంజూరు చేసి యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి.ఈ సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు మరియు సంబంధిత ఉన్నతాధికారులకు త్వరలోనే సమగ్ర నివేదికతో కూడిన అధికారిక వినతిపత్రం సమర్పిస్తామని, ప్రభుత్వం తక్షణమే స్పందించి హాస్టల్‌ను ఆధునికీకరించకపోతే విద్యార్థుల సంక్షేమం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళనలు చేపడతామని కామన్ ప్లాట్‌ఫామ్ ప్రతినిధులు హెచ్చరించారు.

# అసమానతలు లేని సమాజ నిర్మాణమే లక్ష్యం

### అక్టోబర్ 6న ఓయూలో ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రతినిధుల మహాసభ.. మాదిగ విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలిరావాలి





**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 4:** తరతరాలుగా కొనసాగుతున్న సామాజిక అసమానతలు, పేదరికం, అణిచివేతల నుంచి విముక్తి పొంది అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణం కోసం ఉద్యమించాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు. ఆ దిశగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గ్రామస్థాయి నుంచి పునర్నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు.ఆమనగల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ విభాగాల సమావేశం మండల అధ్యక్షుడు వస్పూల శ్రీరామ్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాగల్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మూడు దశాబ్దాలుగా సాగిన పోరాటం విజయవంతమైన నేపథ్యంలో, ఇకపై అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రజా పోరాటాలను కొనసాగిస్తామని తెలిపారు.విద్యార్థి ఉద్యమాన్ని బలోపేతం చేసి మాదిగ విద్యార్థులను ఒక శక్తిగా తీర్చిదిద్దేందుకు ఎమ్మార్పీఎస్ అనుబంధ విద్యార్థి సంఘమైన ఎంఎస్ఎఫ్‌ను మరింత బలోపేతం చేయాలని అన్నారు. ఎంఎస్ఎఫ్ ఇప్పటికే అనేక విద్యార్థి సమస్యలపై పోరాటాలు నిర్వహించి సామాజిక ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు.ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగ విద్యార్థులకు విద్యా రంగంలో అవకాశాలు లభించాయని, ఆ అవకాశాలను పొందుతున్న విద్యార్థులు భవిష్యత్ తరాల కోసం ఎంఎస్ఎఫ్‌లో భాగస్వాములై విద్యార్థి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యారంగ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో మాదిగలతో పాటు అన్ని వర్గాల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారం కోసం ఎంఎస్ఎఫ్ భవిష్యత్‌లో ప్రజా పోరాటాలు చేపడుతుందని తెలిపారు.అక్టోబర్ 6న ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రతినిధుల మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతారని వెల్లడించారు. ఆమనగల్లు మండలంలోని మాదిగ విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై మహాసభను విజయవంతం చేయాలని రాగల్ల ఉపేందర్ మాదిగ కోరారు.ఈ సమావేశంలో ఎంఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షులు రావుగల్ల బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు కావలి శ్రీశైలం మాదిగ, విజయ్ మాదిగ, ఉపాధ్యక్షులు మంద రాకేష్ మాదిగ, జంతిక విజయ మాదిగ, కావలి సూరి మాదిగ, ప్రధాన కార్యదర్శి పసుపుల సాంసంగ్, వస్పూల్ శివరాం మాదిగ, కంబాలపల్లి పర్వతాలు మాదిగ, భరత్ మాదిగ, సైదులు మాదిగ, పసుపుల చరణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ ను తొలగించాలి

### 7న వరంగల్ జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ
### ప్రజాస్వామ్య పరిరక్షణకు నిరంతరం పోరాడుదాం
### ఇండియా కూటమి పార్టీల ఉమ్మడి పిలుపు
### ఓట్లతో ప్రజాస్వామ్యాన్ని మోసం చేసే కుట్రలను ప్రజలు సహించరు



**వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, అక్టోబర్4(లోకల్ గైడ్ న్యూస్):** వరంగల్ పోచమ్మ మైదాన్‌లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ అధ్యక్షతన ఏ వన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఇండియా కూటమి పార్టీల సమావేశానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరై కేంద్ర ఎన్నికల సంఘం, ఎన్నికల నిర్వహణ తీరుపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ.. ఈ నెల 7వ తేదీన వరంగల్ పోచంమైదన్ నుండి వరంగల్ కాశీ బుగ్గ అంబేద్కర్ వరకు అఖిలపక్ష ఆధ్వర్యంలో తలపెట్టిన ర్యాలీలో పెద్దసంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పునాది వంటివని, ప్రజలు తమ ఓటు ద్వారా ఎన్నుకునే ప్రభుత్వాలే ప్రజాస్వామ్యానికి అసలైన ప్రతినిధులని అన్నారు. అలాంటి పవిత్రమైన ఓటు హక్కు విషయంలో ఎలాంటి అనుమానాలు, అపోహలు, పారదర్శకతపై ప్రశ్నలు తలెత్తినా వాటిని ఎన్నికల సంఘం అత్యంత బాధ్యతగా పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల వ్యవస్థపైనే ప్రజలకు అనుమానాలు కలిగే పరిస్థితి రావడం బాధాకరమని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలు, ఓటు హక్కు, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశాల్లో పూర్తి పారదర్శకత ఉండాలని, రాజకీయ పార్టీలకు సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఓటు అనేది ప్రతి భారతీయుడి రాజ్యాంగ హక్కు. ఆ ఓటును కాపాడటం ఎన్నికల సంఘం బాధ్యత. ప్రజల ఓటు హక్కుపై అనుమానాలు కలిగించే పరిస్థితులు ఏర్పడితే వాటిని నివృత్తి చేయాల్సిందే. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ఏ ప్రయత్నాన్నీ చూస్తూ ఇండియా కూటమి ఊరుకోదు" అని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇండియా కూటమి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు, నిరసనలు చేపడతామని తెలిపారు. ప్రజల ఓటు హక్కు, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణ కోసం ఇండియా కూటమి ముందుండి పోరాడుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మేరా కార్పొరేషన్ చైర్మన్ వెంకట రాజ్యం,జిల్లా ఎస్సీ సెల్ చైర్మెన్ సిలువేరు శ్రీనివాస్, బీఎస్పీ వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ వనం మహేందర్, సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ బాష్మియా, ఎంసిపిఐ జిల్లా సెక్రెటరీ మాలోత్ సాగర్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ లీడర్ హకీమ్ నవీద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా కేంద్రం లో మాతా శిశు ఆసుపత్రి
# కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని, కాంట్రాక్ట్ రద్దు చేయాలి

### వికారాబాద్ జిల్లా సీపీఎం కార్యదర్శి ఆర్ మైపాల్ డిమాండ్




**లోకల్ గైడ్,వికారాబాద్ జిల్లా బ్యూరో :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రిలో రోగులకు కుళ్ళిపోయిన కూరగాయలతో నాణ్యత లేని వంటకాలు చేసి పెడుతున్న కాంట్రాక్టర్‌పై వెంటనే కఠిన చర్యలు తీసుకుని, కాంట్రాక్ట్‌ను రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్. మహిపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం సీపీఎం నాయకులు ఆసుపత్రిని సందర్శించి, అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. అనంతరం భోజన తయారీ వంటగదిని పరిశీలించారు.నాణ్యత లేని ఆహారం -- పట్టించుకోని కాంట్రాక్టర్ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్. మహిపాల్ మాట్లాడుతూ... మాతా శిశు ఆసుపత్రిలో రోగులకు అందించాల్సిన భోజనం, కూరగాయలు, పండ్లు, గుడ్లు, పాలు, టిఫిన్లు ఏవీ సక్రమంగా అందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుళ్ళిపోయిన కూరగాయలతో వంటలు చేస్తూ రోగుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు.అధికారులకు ఫిర్యాదు చేసినా మారని వైఖరిఈ విషయమై గతంలో అనేకసార్లు ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో పాటు జిల్లా కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ కాంట్రాక్టర్, వంట సిబ్బంది వైఖరిలో ఎలాంటి మార్పు రాకపోవడం విచారకరమన్నారు.చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు తీవ్రం చేస్తాంప్రభుత్వం తక్షణమే స్పందించి సదరు కాంట్రాక్టర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్ట్‌ను రద్దు చేసి నూతన కాంట్రాక్టర్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వానికి, అధికారులకు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మరియు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రాచకొండ దసరా ఉత్సవాల
# గోడ పత్రికను ఆవిష్కరించిన ఇవల్ వి భాస్కర్



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 4 చౌటుప్పల్ (లోకల్ గైడ్):** రాచకొండ దసరా ఉత్సవాల సమితి, ఇవల్వి భాస్కర్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించబోయే రాచకొండ దసరా ఉత్సవాల కరపత్రికను ఆదివారం రాచకొండలోని రామాలయం వద్ద ఇవల్వి భాస్కర్ ఫౌండేషన్ అధినేత ఇరుగుదిండ్ల భాస్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ అక్టోబర్ 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు మునుగోడు నియోజకవర్గంలోని ఆరు మండలాలలో సినీ జానపద కళాకారులచే ఆటపాటలు,బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నామని,అక్టోబర్ 22వ తేదీన దసరా సంబరాలను ఘట్టుప్పల మండలంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా దసరా ఉత్సవాలను నిర్వహించబోతున్నామని అన్నారు.రాచకొండను పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దడమే తన అంతిమ లక్ష్యమని భాస్కర్ అన్నారు.హైదరాబాదుకు కూత వేటు దూరంలో ఉండే రాచకొండను అభివృద్ధి చేసుకోవడం ద్వారా సమీపంలోని గ్రామాలు అభివృద్ధి చెంది ఈప్రాంత ప్రజలు ఉపాధి పొందగలుగుతారని అన్నారు.రాచకొండలోని ప్రాచీన దేవాలయాల పునర్నిర్మాణానికి తన కృషి ఎప్పటికీ ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రచప్ప సమితి అధ్యక్షుడు బద్దుల కృష్ణ కుమార్,అల్లపురం సర్పంచ్ టేకుల మంజుల దిలీప్ రెడ్డి,వివిధ గ్రామాల ప్రజలు, ఇవల్వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# రావిర్యాలలో మద్యం అమ్మకాలను అరికట్టాలి.

### గ్రామస్తులు, యువకుల డిమాండ్.

**లోకల్ గైడ్, జిల్లేడు చౌదరిగూడెం :** మండల పరిధిలో రావిర్యాల గ్రామంలో మద్యం అమ్మకాలను కొనసాగించేందుకు కొంతమంది వ్యక్తులు ప్రయత్నాలు చేస్తున్నారని గ్రామస్తులు, యువకులు తీవ్ర ఆందోళన చెందున్నారు.గతంలో మద్యం విక్రయాలను జోరుగా చేపట్టుట వలన మధ్య తరగతి కుటుంబాలు రోజు వారిగా త్రాగుటకు బానిసలుగా మారి కుటుంబాల్లో గొడవలు తీవ్రతరంగా మారి గ్రామాల్లో పంచాయతీలు,అలాగే పోలీస్ స్టేషన్ వరకు ఫిర్యాదు చేసే వరకు వెళ్లిన సంఘటనలు చోటుచేసున్నాయి. ఓ ప్రముఖ కాంగ్రెస్ నేత జోక్యం చేసుకుని గ్రామంలో మద్యం అమ్మకాలు చేయకుండా చొరవ తీసుకోవడం ద్వారా గ్రామంలో ప్రశాంత వాతావరణం ఏర్పడిందని కొంతమంది యువత ఆరోపిస్తున్నారు.కొందరు వ్యక్తులు మద్యం అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని యువత, గ్రామస్తులు వాపోతున్నారు.సంబందిత అధికారులు స్పందించి రావి ర్యాల గ్రామంలో మద్యం విక్రయాలను అరికట్టాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీశైలం, తిరుమల భక్తులతో సోమనాథ్‌కు ప్రత్యేక రైలు..




**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ నుంచి గుజరాత్‌లోని సోమనాథ్ క్షేత్రానికి ‘సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్’ ప్రత్యేక రైలు యాత్ర ఘనంగా ప్రారంభమైంది. భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి, విశ్వాసానికి ప్రతీక అయిన శ్రీ సోమనాథ్ దేవాలయంపై దాడి జరిగి వెయ్యేళ్లు, ఆలయ పునర్నిర్మాణం జరిగి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈ వేడుకలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఏపీ ప్రభుత్వం, దేవాదాయ, భాషా-సాంస్కృతిక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ రైల్వే స్టేషన్ నుంచి 18 బోగీలతో కూడిన ప్రత్యేక ఎఫ్‌టీఆర్ రైలును వేరావల్‌కు పంపించారు. ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, దేవాదాయ శాఖ కమిషనర్ కే. రామచంద్ర మోహన్ ఈ యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 21 ప్రముఖ దేవాలయాల నుంచి ఎంపిక చేసిన 1,060 మంది భక్తులు ఈ యాత్రలో ఉచితంగా పాల్గొంటున్నారు. శ్రీశైలం, తిరుమల, ఇంద్రకీలాద్రి, సింహాచలం, అన్నవరం, కాణిపాకం, శ్రీకాళహస్తి వంటి వివిధ ప్రముఖ పుణ్యక్షేత్రాల నుంచి భక్తులు ఈ ప్రత్యేక రైలు ద్వారా తరలివెళ్లారు. వీరితో పాటు రాష్ట్ర సంస్కృతి, కళారూపాలను ప్రదర్శించేందుకు 100 మందితో కూడిన సాంస్కృతిక బృందం కూడా ఈ యాత్రలో పాలుపంచుకుంటోంది. భక్తుల సౌకర్యం కోసం రైలులో భోజనం, వసతి, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించారు. ప్రతి బోగీకి ప్రత్యేక పర్యవేక్షకులను, ప్రతి 22 మంది భక్తులకు ఒక గ్రూప్ లీడర్‌ను నియమించారు. గుజరాత్‌లో రెండు రోజుల పాటు భక్తులకు స్థానిక రవాణా, వసతి, ప్రసిద్ధ క్షేత్రాల దర్శన ఏర్పాట్లను అక్కడి ప్రభుత్వం సమకూరుస్తోంది. జాతి సమగ్రతను, సాంస్కృతిక వైభవాన్ని చాటే ఈ చారిత్రక యాత్రలో పాల్గొనడం అదృష్టమని భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దేవాదాయ, సాంస్కృతిక, రైల్వే శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది.

## వాహనదారులకు శుభవార్త..
## అమరావతిలో సరికొత్త స్మార్ట్ రోడ్లు.. ఈ ప్రాంతాల్లో..



**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో సరికొత్త రోడ్ల నిర్మాణానికి ఏపీసీఆర్డీఏ శ్రీకారం చుట్టింది. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా గ్రీన్ మొబిలిటీకి పెద్దపీట వేస్తూ పాదచారులు, సైక్లిస్టుల కోసం ప్రత్యేక రహదారులను అభివృద్ధి చేస్తున్నారు. ప్రస్తుతం ఈ9 రోడ్డు సమీపంలో మోడల్ వాకింగ్, సైక్లింగ్ ట్రాక్‌ల నిర్మాణం జరుగుతోంది. సాధారణ నగరాల్లో మాదిరిగా కేవలం వాహనాల మార్గమే కాకుండా, మాస్టర్‌ప్లాన్‌లో నాన్-మోటరైజ్డ్ ట్రాన్స్‌పోర్ట్‌కు అత్యంత ప్రాధాన్యత కల్పించారు. కారు లేదా బైక్ లేకపోయినా సురక్షితంగా ప్రయాణించేలా ఈ స్మార్ట్ రోడ్లను డిజైన్ చేస్తున్నారు. ఈ ప్రత్యేక స్మార్ట్ రోడ్లలో 3 మీటర్ల ఫుట్‌పాత్, 3 మీటర్ల సైకిల్ ట్రాక్, వీటి మధ్య మరో 3 మీటర్ల గ్రీన్ బెల్ట్ ఉండేలా ప్రణాళిక రూపొందించారు. ఫుట్‌పాత్‌ను సైకిల్ ట్రాక్ కంటే కొంత ఎత్తులో లేదా ఒకే స్థాయిలో ఉంచే రెండు రకాల డిజైన్లను అధికారులు పరిశీలిస్తున్నారు. సైక్లిస్టులకు ప్రత్యేక గుర్తింపు ఉండేలా ప్రత్యేక రంగులు లేదా పిగ్మెంటేషన్‌ను ఉపయోగించనున్నారు. దీనివల్ల ఏది వాహనాల మార్గం, ఏది సైకిల్ లేదా పాదచారుల మార్గం అనేది స్పష్టంగా తెలుస్తుంది. అంతేకాకుండా.. స్టార్మ్ వాటర్ డ్రైన్ల పైన సైకిల్ ట్రాక్‌లు, ఐసీటీ యుటిలిటీ డక్టు, సీవర్ లైన్ల పైన పాదచారుల మార్గాలను ఏర్పాటు చేసే వినూత్న విధానాన్ని పరిశీలిస్తున్నారు. రోడ్డు, డ్రైనేజీ, పాదచారులు, సైకిల్ ట్రాక్‌లన్నింటినీ ఒకే సమగ్ర డిజైన్‌లో ఇక్కడ అమర్చుతున్నారు. ఏపీసీఆర్డీఏ ప్రణాళిక ప్రకారం అమరావతిలో సుమారు 3,200 కిలోమీటర్ల మేర పాదచారుల మార్గాలు, సైకిల్ ట్రాక్‌ల నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయనున్నారు. పార్కులు, ఓపెన్ స్పేస్‌లు, గ్రీన్ ఏరియాలను ఈ నెట్‌వర్క్‌తో అనుసంధానం చేయనున్నారు. వ్యక్తిగత వాహనాల వినియోగం పెరిగే కొద్దీ ట్రాఫిక్ ఒత్తిడి, కాలుష్యాన్ని తగ్గించేందుకు నడక, సైక్లింగ్, ప్రజా రవాణాను మిళితం చేసి గ్రీన్ మొబిలిటీని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ స్మార్ట్ రోడ్లలో అందమైన టైల్స్‌తో పాటు భద్రత, వెలుతురు, వర్షపు నీటి పారుదల, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. అమరావతి మొత్తం ఈ స్మార్ట్ రోడ్లు విస్తరిస్తే, రాజధాని రూపురేఖలతో పాటు ప్రజల ప్రయాణ విధానం పూర్తిగా మారిపోనుంది.

## చంద్రబాబు నాయుడు డైనమిక్ లీడర్..
## ఏపీ దేశంలోనే నంబర్ వన్ అవుతుంది!




**అమరావతి,:** గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలోని బుర్రిపాలెంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో కలిసి పర్యటించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్-2.0 పథకం కింద రాష్ట్రంలో మూడు లక్షల ఇళ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అలాగే దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపడుతున్న 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ ఇళ్ల పైలట్ ప్రాజెక్టుకు కూడా శ్రీకారం చుట్టారు. బుర్రిపాలెం, ఓబులనాయుడుపాలెం గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టు కింద మొత్తం 177 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై ప్రశంసలు కురిపించారు. తెనాలి ప్రాంతం ప్రతిభకు మారుపేరని, తెనాలి రామకృష్ణ పేరు దేశవ్యాప్తంగా అందరికీ సుపరిచితమని శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు డైనమిక్ లీడర్ అని కొనియాడారు. అమరావతి నిర్మాణాన్ని పరిశీలించానని, నగర అభివృద్ధి ప్రణాళికలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు. అమరావతి భవిష్యత్తులో ఏఐ, డేటా సెంటర్లు, క్వాంటం కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో ముందంజలో ఉండబోతుందని పేర్కొన్నారు. అమరావతిని చూసి తాను అబ్బురపడ్డానని, చంద్రబాబు ప్రజలతో మమేకమయ్యే తీరు తనను ఆకట్టుకుందని అన్నారు. సీఎం నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా నిలుస్తుందని కేంద్ర మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి పదవుల విషయంలోనూ శివరాజ్‌సింగ్ చౌహాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గ్రామీణ ప్రాంతాలపై అవగాహన లేని వ్యక్తికి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ బాధ్యతలు ఎలా ఇస్తారని తాను తొలుత భావించానని.. అయితే పెమ్మసాని చంద్రశేఖర్‌కు ఆ శాఖ బాధ్యతలు ఇవ్వడం ద్వారా చంద్రబాబు మంచి నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను తీసుకొచ్చారని తెలిపారు. గత ప్రభుత్వం ఆ పథకాలను సక్రమంగా అమలు చేసి ఉంటే ప్రతి పేద కుటుంబానికీ సొంత ఇల్లు ఉండేదని వ్యాఖ్యానించారు. దేశంలోని ప్రతి పేదవాడికి సొంత ఇల్లు కల్పించే లక్ష్యం సాకారం అయ్యే వరకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని శివరాజ్‌సింగ్ స్పష్టం చేశారు. తెలుగు భాష తేనెకంటే తియ్యనిదని శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రశంసించారు. తెలుగు నేల ప్రతిభకు, సంస్కృతికి నిలువుటద్దమని అన్నారు. భాషా సమస్య ఉన్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రజలు చూపిస్తున్న ప్రేమాభిమానాలు తనను మళ్లీ మళ్లీ రాష్ట్రానికి రావాలనిపించేలా చేస్తున్నాయని చెప్పారు. ఏపీ ప్రజల మమకారం, అభిమానం తనకు చిరకాలం గుర్తుండిపోతాయని కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చెప్పుకొచ్చారు.

# ఫిరాయింపు ప్రజాద్రోహమే..!




భారతదేశంలో ఎన్నికలు ముగిసిన తర్వాత రాజకీయ సమీకరణాలు మారడం కొత్తేమీ కాదు.. కానీ, ఒక పార్టీ గుర్తుపై ప్రజల వద్దకు వెళ్లి, ఆ పార్టీ సిద్ధాంతా లను నమ్మి ఓట్లేసిన ఓటర్ల మద్దతుతో గెలిచి, పదవి చేపట్టిన తర్వాత మరో రాజకీయ పార్టీలోకి మారడం మాత్రం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎప్పటికప్పుడు పెద్ద చర్చనీయాంశంగానే సాగుతోంది. తాజాగా అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ నేషనల్ ఎలక్షన్ వాచ్ ఉమ్మడిగా విడుదల చేసిన తాజా నివేదిక ఈ చర్చకు మరింత బలాన్ని చేకూర్చింది. ఓటర్ల తీర్పుకు ప్రజాప్రతినిధులు ఇస్తున్న విలువ ఎంత, రాజకీయ స్వార్థం కోసం రాజ్యాంగ స్ఫూర్తిని ఎంతవరకు పణంగా పెడుతున్నారనే ప్రశ్నలను ఈ నివేదిక మన ముందు ఉంచింది.

### మూడేళ్లలో వందకు పైగా ఫిరాయింపులు..

ఏడీఆర్ విశ్లేషణ ప్రకారం 2022 నుంచి 2026 జూలై 12 వరకు దేశంలో ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఏకంగా 111 మంది సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు పార్టీలు మార్చారు. వీరిలో 26 మంది లోక్‌సభ సభ్యులు, ఏడుగురు రాజ్యసభ సభ్యులు కాగా 78 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ దేశవ్యాప్త ఫిరాయింపులు మొత్తం 17 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నమోదయ్యాయి. కేవలం రెండు మూడు ఏళ్ల స్వల్ప కాలంలోనే ఇంత పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు ఫిరాయింపులకు పాల్పడటం భారత రాజకీయాల్లో నెలకొన్న నైతిక క్షీణతకు అద్దం పడుతోంది.

### తెలంగాణలోనూ అదే వరుస..

ఈ జాతీయ నివేదికలో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అంశం కూడా ప్రత్యేకంగా ప్రస్తావనకు వచ్చింది. ఏడీఆర్ లెక్కల ప్రకారం, తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి ఎన్నికైన తొమ్మిది మంది ప్రజాప్రతినిధులు ఇతర పార్టీలకు మారినట్లు అధికారికంగా నమోదైంది. తెలంగాణ రాజకీయాల్లో గత కొంతకాలంగా కొనసాగుతున్న ఫిరాయింపుల చర్చకు, ఆరోపణలకు ఈ నివేదిక ఒక స్పష్టమైన గణాంక ఆధారాన్ని అందించింది. అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీలు తమకు అనుకూలంగా, ప్రత్యర్థులకు ప్రతికూలంగా వాదించుకోవడం సర్వసాధారణం. ఎంతమంది పార్టీ మారారు అని కాదు. వారు ఎందుకు మారారు, ప్రజలకు ఇచ్చిన రాజకీయ హామీకి, వారి నైతికతకు ఈ పార్టీ మార్పు అనుగుణంగా ఉందా అనేదే ప్రధాన ప్రశ్న.

### ఫిరాయింపులు వ్యక్తిగతం కానే కాదు!

భారతదేశం లాంటి బహుళ పార్టీల ప్రజాస్వామ్యంలో ప్రజలు ఒక అభ్యర్థికి ఓటు వేసేటప్పుడు వ్యక్తిగత పరిచయం కంటే ఆ అభ్యర్థి ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ గుర్తుకు అత్యంత కీలకమైన ప్రాధాన్యత ఇస్తారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నికల అనంతరం స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ మారితే, అది కేవలం ఒక వ్యక్తిగత రాజకీయ నిర్ణయంగా ఎలా చూడగలం? అది ఓటర్ల నమ్మకాన్ని వంచించడమే.

### పదవిలో ఉంటూనే గోడలు దూకడం..

ఏడీఆర్ తన నివేదికలో ఈ 111 కేసులను నాలుగు విభిన్న రకాలుగా వర్గీకరించింది. వ్యక్తిగతంగా పార్టీ మారడం, రెండు పార్టీల విలీనం, పదవికి రాజీనామా చేసి ఉపఎన్నికలో కొత్త పార్టీ తరపున గెలవడం, అనర్హత వేటు పడిన తర్వాత ఉపఎన్నికలో తిరిగి గెలవడం వంటి సంద ర్భాలను వేర్వేరుగా పరిగణించింది. కాబట్టి ప్రతి పార్టీ మార్పు వెనుక ఉన్న రాజకీయ, చట్టపరమైన పరిస్థితులను విడివిడిగా పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వీటిలో పదవికి రాజీనామా చేసి మళ్లీ ప్రజా తీర్పు కోరడం అనేది ప్రజాస్వామ్యబద్ధమైన ప్రక్రియగా అంగీకరించవచ్చు, కానీ పదవిలో కొనసాగుతూనే గోడలు దూకడం మాత్రం ముమ్మాటికీ ప్రజాద్రోహమే.

### చట్టంలోని లొసుగులే కారణం!

పార్టీ ఫిరాయింపులను కఠినంగా నియంత్రించేందుకు రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ద్వారా ‘ఫిరాయింపుల నిరోధక చట్టం’ అమల్లో ఉంది. అయినప్పటికీ రాజకీయంగా పార్టీ మార్పులపై వివాదాలు నిరంతరం కొనసాగుతూనే ఉన్నాయి. చట్టం ఉన్నప్పటికీ నాయకులు దొడ్డిదారిన తప్పించుకోవడానికి చట్టంలోని లొసుగులే కారణం. ముఖ్యంగా అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునే ప్రక్రియ, దానికి పట్టే సుదీర్ఘ సమయం, ఇందులో స్పీకర్ పోషిస్తున్న వివాదాస్పద పాత్ర వంటి అంశాలు తరచూ న్యాయస్థానాల వరకు వెళ్తున్నాయి. అందుకే కేవలం కాగితాల మీద చట్టం ఉండటం సరిపోదని, దాని అమలులో మరింత స్పష్టత, నిర్దిష్ట కాల పరిమితి అత్యంత అవసరం చేయాలి.

### ఎంపీలు, ఎమ్మెల్యేలు అంగడి సరుకులా మారి..

రాజకీయ వ్యూహాల పేరుతో ప్రజా తీర్పును క్రయవిక్రయ వస్తువుగా మార్చి, రాజకీయాన్ని ఒక వ్యాపారంగా మారిస్తే సామాన్య ప్రజల్లో మొత్తం రాజకీయ వ్యవస్థపైనే నమ్మకం దెబ్బతినే ప్రమాదం ఉంది. ఎన్నికల ముందు చెప్పిన మాటకు, ఎన్నికల తర్వాత తీసుకునే నిర్ణయానికి మధ్య కనీస నైతిక సంబంధం ఉండాలనేదే ఓటరు ఆకాంక్ష. రాజకీయాలు ఎన్ని మలుపులు తిరిగినా, ఏ పార్టీలు అధికారంలోకి వచ్చినా చివరికి పౌరుడి ఓటే ప్రజాస్వామ్యానికి అసలైన తీర్పు. ఆ తీర్పుకు సంపూర్ణ విలువ ఉండేలా, చట్టాలను మరింత బలోపేతం చేయడం ఫిరాయింపుదారులను సామాజికంగా బహిష్కరించడం ద్వారా వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలతో పాటు రాజ్యాంగ సంస్థలు, న్యాయవ్యవస్థ, పౌర సమాజంపై సమానంగా ఉంది.

### ఫిరాయింపులకు ఏ పార్టీ అతీతం కాదు..

వివిధ పార్టీల నుంచి బీజేపీ, ఎన్డీఏ కూటమిలో చేరిన వారి సంఖ్యనే ఎక్కువగా ఉంది. రాజకీయ పార్టీల ఫిరాయింలకు ఏ పార్టీ అతీతంగా లేకుండా లేదు. తమ రాజకీయ బలాన్ని, ఆధిపత్యాన్ని పెంచుకోవాలనే ఆలోచనలతో ప్రజల ఓటు తీర్పుకు విలువ లేకుండా చేసి ప్రజా ద్రోహానికి రాజకీయ ఫిరాయింపులు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. ఇటువంటి ఫిరాయింపు రాజకీయాలకు భవిష్యత్తులో గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉంది.

# సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ బాట!
# 42 రోజుల ఉద్యమానికి ఫలితం దక్కేనా?




శంషాబాద్ నుండి అమరావతి మీదుగా చెన్నై వెళ్లే బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట స్టేషన్ గా అలైన్మెంట్ దరిదాపుగా ఖరారు అయినట్టే. చదవడానికి, వినడానికి ఇది కొంత ఆశ్చర్యం కలిగించే విషయమే కావచ్చు. కానీ జరగబోయేది ఇదే. ఎవరూ పట్టించుకోరు అనుకొని రాష్ట్ర ప్రభుత్వం తనకు నచ్చినట్టు శంషాబాద్- చెన్నై రైల్వే కారిడార్ అలైన్మెంట్‌ను మార్చే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. కానీ నలభై రెండు రోజులుగా సూర్యాపేట కేంద్రంగా ఉద్యమ రూపకల్పన, అఖిలపక్షం తీసుకున్న కార్యాచరణ ఈ విధమైన మార్పుకు బాటలు వేసింది.

### నెరవేరనున్న చిరకాల వాంఛ..

మొత్తానికి సూర్యాపేట ప్రజల చిరకాలవాంఛ నెరవేరనునట్లు అర్థం అవుతుంది. అదే జరిగితే సూర్యాపేట జిల్లా యావత్ విద్యా, వైద్యం, వాణిజ్య, వ్యాపార, ఉపాధి, రవాణా రంగాలలో దూసుకు వెళ్తుంది. ఏదో ఒకదారిలో రైలు మార్గం ఏర్పడటాన్ని స్వాగతిద్దాం. ఉద్యమాల ద్వారానే ప్రజలు హక్కులు సాధించుకోగలరనేందుకు ఒక ప్రత్యక్ష ఉదాహరణగా తెలంగాణ రాష్ట్ర చరిత్రలో చిరస్తాయిగా నిలిచిపోతుంది.

### హోరెత్తిన సూర్యాపేట..

జులై మొదటికే పత్రికలలో వ్యాసాలు ప్రచురింపబడటం,జూలై మాసం మూడవ వారంలో అఖిలపక్షం ఏర్పాటు చేయడం చక చకా జరిగింది. వెనువెంటనే కలెక్టర్ కార్యాలయంలో మెమోరండం సమర్పించడం, జాతీయ రహదారిపై రాస్తారోకో, చీ.ఎ. 65 వెంట ఉన్న ఎమ్మెల్యేలకు, జిల్లా మంత్రికి, కేంద్ర మంత్రి కిషనరెడ్డికి వినతి పత్రాలు ఇవ్వడం చకచకా జరిగిపోయాయి. నిరవధిక నిరాహార దీక్షా శిబిరం ప్రారంభమైంది. అన్నివర్గాల ప్రజలు ర్యాలీలలో భాగస్వాములయ్యారు..

### ప్రభుత్వం కూడా కదిలింది!

ఈ పోరాటం ఉధృతమైతే రాష్ట్ర ప్రభుత్వం, ఆ పార్టీ ప్రజాప్రతినిధులు ఇరకాటంలో పడటం ఖాయమనే నిర్ణయానికి వచ్చినట్లు చూస్తున్నది. వెను వెంటనే తేరుకున్న రాష్ట్ర ప్రభుత్వం పావులు కలపడం ప్రారంభించింది. భువనగిరి పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మల్లు రవి, సురేష్ షట్కార్, గడ్డం వంశీలు కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి నకిరేకల్ మీదుగా బుల్లెట్ ట్రైన్ నడపాలని విజ్ఞాపన పత్రం అందజేశారు. గతంలో సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్వర్ రెడ్డి కూడా నల్లగొండ సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ రావాలని కోరారు..

### రెండు మార్గాల్లో విస్తరణ..

యాదృచ్ఛికంగానైనా ఈ రెండు ప్రతిపాదనలలో కొంత పోలిక ఉంది. అదెలాగంటే శంషాబాద్, ఫ్యూచర్ సిటీ, యాచారం, మాల్, మర్రిగూడ నాంపల్లి, గుర్రంపాడు నుండి నల్లగొండ, సూర్యాపేట (స్టేషన్ ) మీదుగా జాతీయ రహదారి వెంట అమరావతి వెళ్తే సరిపోతుందనేది వీరిద్దరి భావన. కేవలం సూర్యాపేటలో మాత్రమే ఉద్యమం ఉధృతంగా సంపూర్ణమైన సూర్యాపేట పట్టణ బంద్ ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచింది. జాతీయ రహదారి 65ను విస్తరించడం కూడా కలిసి వచ్చి అంశమే. ఉద్యమం కొత్త రూపాలలో కొనసాగుతున్నది కాబట్టి ఈ ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒక అవగాహనకు వచ్చినట్లు అర్థం అవుతుంది. అదే జరిగితే శంషాబాద్ టు చెన్నై రైల్వే కారిడార్ తో పాటు, సూర్యాపేట స్టేషన్ గా జాతీయ రహదారి వెంట అమరావతి మీదుగా చెన్నైకి రైల్వే మార్గం ఏర్పడడం ఖాయంగా కనబడుతున్నది. ఐతే రైల్వేశాఖా మంత్రి అధికారికంగా ప్రకటించాల్సింది.

### చిరస్థాయిగా నిలిచిపోయే ఉద్యమం!

ఏది ఏమైతేనేమి సూర్యాపేట ప్రజల చిరకాలవాంఛ నెరవేరనునట్లు అర్థం అవుతుంది. అదే జరిగితే సూర్యాపేట జిల్లా యావత్ విద్యా, వైద్యం, వాణిజ్య, వ్యాపార, ఉపాధి, రవాణా రంగాలలో దూసుకు వెళ్తుంది. ఏదో ఒకదారిలో రైలు మార్గం ఏర్పడటాన్ని స్వాగతిద్దాం. ఉద్యమాల ద్వారానే ప్రజలు హక్కులు సాధించుకోగలరనేందుకు ఒక ప్రత్యక్ష ఉదాహరణగా తెలంగాణ రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.

# తెలంగాణలో కొత్త పార్టీకి చోటుందా?



తెలంగాణ రాజకీయాల్లో కొత్త రాజకీయ ప్రయోగాల చర్చ మళ్లీ వేడెక్కుతోంది. ఇప్పటికే ప్రధాన పార్టీలకు ప్రత్యామ్నాయంగా వివిధ వేదికలు తమ రాజకీయ స్థానం కోసం ప్రయత్నిస్తున్నాయి. ప్రత్యేక రాష్ట్రం కోసం ఒక తరం పోరాడింది. ఆ పోరాటం ఫలితంగా తెలంగాణ ఏర్పడింది. కానీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా నిరుద్యోగ యువకుడి కళ్లలో ఉద్యోగం కోసం ఎదురుచూపు ఉంది. రైతు జీవితంలో ఆదాయ భద్రతపై ఆందోళన ఉంది. పేద కుటుంబానికి నాణ్యమైన వైద్యం, విద్యపై ప్రశ్నలు ఉన్నాయి. మహిళకు భద్రత, యువతకు భవిష్యత్తు, బీసీ-ఎస్సీ-ఎస్టీ-మైనారిటీలకు సముచిత రాజకీయ ప్రాతినిధ్యం వంటి ప్రశ్నలు ఇంకా ప్రజా చర్చలోనే ఉన్నాయి.

### మరో కొత్త పార్టీకి అవకాశముంది కానీ..

మాజీ ఎమ్మెల్సీ కవిత నేతృత్వంలో తెలంగాణ రక్షణ సేన ఏర్పడింది. తీన్మార్ మల్లన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ ద్వారా సామాజిక న్యాయం, బీసీల రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలను ముందుకు తెస్తున్నారు. మరోవైపు మాజీ మావోయిస్టులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజాస్వామికవాదులు కలిసి కొత్త రాజకీయ వేదిక నిర్మాణానికి ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇవన్నీ చూస్తే ఒక ప్రశ్న సహజంగానే వస్తుంది. తెలంగాణలో మరో కొత్త పార్టీకి రాజకీయ భవిష్యత్తు ఉందా? సమాధానం ఒక్కటే కాదు. కానీ అవకాశం మాత్రం ఉంది. ఆ అవకాశాన్ని వాస్తవ రాజకీయ శక్తిగా మార్చుకోవడం పూర్తిగా ఆ పార్టీ నిర్మాణం, నాయకత్వం, విధానాలు, ప్రజలతో సంబంధాలపై ఆధారపడి ఉంటుంది.

### కొత్త రాజకీయ సంస్కృతి రావాలి..!

కొత్త పార్టీ కేవలం అధికార పార్టీలను విమర్శించడానికి ఏర్పడితే ఎక్కువ కాలం నిలబడటం కష్టం. ప్రజలు ఇప్పుడు “వాళ్లు ఎవరు” అన్నదానికంటే “వాళ్లు ఏం చేస్తారు” అని అడుగుతున్నారు. అందుకే కొత్త పార్టీ మొదటి నుంచే ఒక స్పష్టమైన విధాన పత్రాన్ని ప్రజల ముందు పెట్టాలి. విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, పరిశ్రమలు, మహిళల భద్రత, పట్టణాభివృద్ధి, పర్యావరణం, అవినీతి నియంత్రణ.. ప్రతి అంశంపై ఏం చేస్తాం, ఎలా చేస్తాం, ఎంత ఖర్చవుతుంది, ఎప్పటిలో చేస్తాం అనే నాలుగు ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలి. అప్పుడు మాత్రమే అది సాధారణ రాజకీయ పార్టీ కాకుండా విధాన ఆధారిత ప్రత్యామ్నాయంగా కనిపిస్తుంది.

### ఏం చేయాలి.. ఏం చేయకూడదు?

కొత్త పార్టీకి మూడు విషయాలు అత్యవసరం. మొదటిది అంతర్గత ప్రజాస్వామ్యం. అధ్యక్షుడు, కొద్దిమంది నాయ కులు మాత్రమే నిర్ణయాలు తీసుకునే నిర్మాణం కాకుండా సంస్థాగత నిర్ణయ ప్రక్రియ ఉండాలి. రెండోది ఆర్థిక పారదర్శకత. పార్టీకి వచ్చే నిధులు, ఖర్చులు, ఎన్నికల వ్యయం వంటి అంశాల్లో సాధ్యమైనంత పారదర్శకత ఉండాలి. మూడోది క్షేత్రస్థాయి పని. సోషల్ మీడియాలో వేల పోస్టులు పెట్టడం కంటే గ్రామంలో ఒక సమస్య పరిష్కరించడం, ప్రభుత్వ పాఠశాలలో ఒక సమస్యపై పోరాడటం, ఆసుపత్రిలో ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందిని పరిష్కరించడానికి ఉద్యమించడం ఎక్కువ రాజకీయ విలువను సృష్టిస్తుంది. అదే సమయంలో వ్యక్తిపూజ, కుటుంబ ఆధిపత్యం, డబ్బు రాజకీయాలు, నిరాధార ఆరోపణలు, కేవలం ప్రత్యర్థులను తిట్టే రాజకీయ సంస్కృతికి దూరంగా ఉండాలి. ముఖ్యంగా ఇప్పటివరకు ఏ రాజకీయ పార్టీలోనూ పనిచేయని కొత్త వ్యక్తులకు అవకాశం ఇవ్వాలి. టికెట్ ఇవ్వడం మాత్రమే కాదు పార్టీ విధానాల రూపకల్పనలో, జిల్లా కమిటీల్లో, పాలసీ టీముల్లో, నిర్ణయ ప్రక్రియలో భాగస్వామ్యం కల్పించాలి. ఇదే కొత్త పార్టీకి ఇతర పార్టీలతో ఉన్న అసలు తేడాగా మారవచ్చు.

### కొత్త ఆలోచనకు భవిష్యత్తు ఉందా?

కొత్త పార్టీకి భవిష్యత్తు ఉందా లేదా అన్నది ఎన్నికల ఫలితాలు వచ్చే వరకు ఎవ్వరూ ఖచ్చితంగా చెప్పలేరు.. కానీ కొత్త రాజకీయ ఆలోచనకు తెలంగాణలో స్థలం ఉందా? అంటే ఆ ప్రశ్నను తప్పించుకోలేం. ఎందుకంటే ప్రజలు కేవలం జెండాలను కోరుకోవడం లేదు. తమ జీవితాల్లో మార్పును కోరుకుంటున్నారు. కేవలం నినాదాలు వినాలని లేదు. తమ పిల్లలకు మంచి విద్య, యువతకు ఉపాధి, రైతుకు గౌరవప్రదమైన జీవితం, పేదలకు నాణ్యమైన వైద్యం, మహిళలకు భద్రత, ప్రతి సామాజిక వర్గానికి గౌరవప్రదమైన ప్రాతినిధ్యం కావాలని కోరుకుంటున్నారు..

### ప్రత్యామ్నాయ పాలనే శరణ్యం!

కవిత పార్టీ తన రాజకీయ అజెండాలో తెలంగాణ గుర్తింపు, మహిళల రాజకీయ భాగస్వామ్యం వంటి అంశాలను ప్రస్తావిస్తోంది. రాజ్యాధికార పార్టీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, సామాజిక న్యాయం వంటి అంశాలను ప్రధానంగా ముందుకు తెస్తోంది. ప్రతిపాదిత ‘జన తెలంగాణ వేదిక’ ఉద్యమ అనుభవాన్ని ప్రజాస్వామ్య రాజకీ యాల్లోకి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నట్లు వార్తలు ఉన్నాయి. కాబట్టి కొత్తగా వచ్చే ఏ పార్టీ అయినా తన ప్రత్యేకత ఏమిటో మొదటి రోజే స్పష్టం చేయాలి. మేము కూడా ఉన్నాం” అనడం సరిపోదు. మిగతా పార్టీలకు భిన్నంగా మేము ఇలా పనిచేస్తాం” అని నిరూపించాలి.

### నినాదంతో ప్రజలను ఆకర్షించలేరు..

అందుకే కొత్త పార్టీ ముందున్న అసలు సవాలు ఎన్నికల్లో ఎన్ని సీట్లు గెలుస్తామన్నది కాదు.. ప్రజల మనసుల్లో ఎంత విశ్వాసం సంపాదిస్తామన్నది. గత ఉద్యమాల అనుభవం దానికి పునాది కావచ్చు. కానీ భవిష్యత్తును నిర్మించేది కొత్త తరం నాయకత్వం. సిద్ధాంతం దిశ చూపవచ్చు. కానీ ప్రజల్లో నిరంతర పని మాత్రమే విశ్వాసాన్ని నిర్మిస్తుంది. నినాదం ప్రజలను ఆకర్షించవచ్చు. కానీ నిజాయితీ, పారదర్శకత, ఆచరణాత్మక విధానాలు మాత్రమే రాజకీయ భవిష్యత్తును నిలబెడతాయి. తెలంగాణకు మరో పార్టీ రావడం పెద్ద విషయం కాదు. తెలంగాణ ప్రజలకు “మాకు కూడా ఒక రాజకీయ వేదిక ఉంది” అనే నమ్మకం కలిగించడం అదే అసలు చరిత్ర. అప్పుడు అది కేవలం మరో పార్టీ కాదు..మరో రాజకీయ మార్గం. మరో నాయకత్వం కాదు.. మరో రాజకీయ సంస్కృతి. మరో ఎన్నికల ప్రయోగం కాదు.. ప్రజల ఆశలకు ఒక కొత్త చిరునామా.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com



## పక్షపాతం చూపితే ప్రశ్నిస్తాం.. కాకాణి హెచ్చరిక



నెల్లూరు జిల్లా: మనుబోలులో 19 గ్రామపంచాయతీల వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలతో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కీలక సమావేశం నిర్వహించారు. కాకాణి పూజిత సమావేశానికి హాజరయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల కార్యాచరణపై పార్టీ శ్రేణులకు కాకాణి దిశానిర్దేశం చేశారు. స్థానిక సమస్యల పరిష్కారంపై నేతలు, కార్యకర్తల నుంచి సూచనలు, సలహాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేసి స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలని పిలుపునిచ్చారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు చంద్రబాబు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని కాకాణి మండిపడ్డారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే వైఎస్సార్సీపీ అభ్యర్థులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకుండా అడ్డుకోవద్దని.. బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల నామినేషన్లను అడ్డుకునే ప్రయత్నాలు చేయొద్దని అధికారులను కాకాణి కోరారు. పోలీస్, రెవెన్యూ, ఎన్నికల అధికారులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని డిమాండ్ చేసిన కాకాణి.. అధికారులు పక్షపాత వైఖరి ప్రదర్శిస్తే చట్టపరంగా ప్రశ్నిస్తామని హెచ్చరించారు. వైఎస్సార్సీపీకి చట్టబద్ధంగా రావాల్సిన హక్కులు, పారదర్శక సేవలు అందించాల్సిందేనని కాకాణి స్పష్టం చేశారు.

## టీడీపీ నేతల నుంచి నాకు ప్రాణహాని ఉంది: కేతిరెడ్డి



అనంతపురం: టీడీపీ నేతల నుంచి తనకు ప్రాణహాని ఉందని.. టీడీపీ ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, జేసీ ప్రభాకర్ రెడ్డి తనను చంపేందుకు కుట్రలు చేస్తున్నారంటూ వైఎస్సార్సీపీ తాడిపత్రి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లకు తెలిసే ఇదంతా జరుగుతోందా?" అంటూ ఆయన ప్రశ్నించారు. జేసీ అరాచకాలపై అనంతపురం ఎస్పీ జగదీష్ ఎందుకు మౌనంగా ఉన్నారంటూ నిలదీసిన కేతిరెడ్డి.. తన ఇంటి వద్ద అనుమానాస్పదంగా సంచరించే వారిని చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. "నా గన్‌మెన్‌ను ట్రాప్ చేసి ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటున్నారు. నా కదలికలపై జేసీ ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. సాక్షాత్తూ పోలీసులే జేసీ ప్రభాకర్‌రెడ్డికి కోవర్ట్‌గా మారడం దురదృష్టకరం" అని కేతిరెడ్డి పేర్కొన్నారు. "పోలీసులు జేసీ తొత్తులుగా వ్యవహరించడం దుర్మార్గం. మాజీ ఎమ్మెల్యేకే రక్షణ కల్పించలేని పోలీసులు ఎందుకు?. థర్డ్ పార్టీ విచారణ జరిగితే అన్ని విషయాలు బయటకు వస్తాయి. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు చర్యలు తీసుకోవాలి" అని మాజీ కేతిరెడ్డి పెద్దారెడ్డి డిమాండ్ చేశారు.

## మద్యం ప్రియులకు అలెర్ట్.. తెలంగాణలో బార్లు బంద్!




హైదరాబాద్: ప్రివిలేజ్ ఫీజు పేరుతో ప్రభుత్వం తమపై విపరీతమైన ఆర్థిక భారం మోపుతోందని మండిపడుతూ తెలంగాణ రాష్ట్ర రెస్టారెంట్, బార్ ఓనర్స్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. రేపటి నుంచి తెలంగాణలో బార్లు బంద్ పాటించేందుకు పిలుపునిచ్చాయి. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు ఆందోళనలు ఉధృతం చేయాలని నిశ్చయించుకున్న బార్ల యజమానులు, సోమవారం (అక్టోబర్ 5) నుంచి రాష్ట్ర వ్యాప్తంగా బార్ అండ్ రెస్టారెంట్లను పూర్తిగా మూసి వేయనున్నట్లు ప్రకటించారు. ఈ బంద్ పిలుపుతో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న దాదాపు 1,200లకు పైగా బార్ అండ్ రెస్టారెంట్లు మూతపడనున్నాయి. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో బార్ స్లాబ్స్ ప్రకారం ప్రివిలేజ్ ఫీజును 8 శాతం నుంచి ఏకంగా 20 శాతానికి పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం బార్ యజమానుల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. ఇప్పటికే లైసెన్సు ఫీజుల రూపేణా ఏటా రూ.33 లక్షల నుంచి రూ.56 లక్షల వరకు చెల్లిస్తున్నామని, ఇప్పుడు కొత్తగా తెచ్చిన ప్రివిలేజ్ ఫీజు వల్ల ఒక్కో బార్‌పై అదనంగా మరో రూ.30 లక్షల వరకు భారం పడుతుందని యజమనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై స్పందించిన తెలంగాణ రాష్ట్ర రెస్టారెంట్, బార్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు నేరుగా ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి తమ గోడును వెళ్లగక్కారు. బార్ల నిర్వహణ నిబంధనలు, లైసెన్స్ ఫీజులు మరియు అడ్డగోలుగా పెంచిన ప్రివిలేజ్ ఫీజు జీవోను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం నుంచి స్పందన వచ్చే వరకు బంద్ కొనసాగుతుందని, డిమాండ్లు నెరవేరకపోతే నిరాహార దీక్షలతో పాటు భవిష్యత్తులో మరింత ఉధృతమైన ఆందోళన కార్యక్రమాలకు దిగుతామని అసోసియేషన్ స్పష్టం చేసింది.

## తల్లికి వందనం 2వ విడతపై బిగ్ అప్‌డేట్ - ఖాతాల్లో రూ.13,000 జమ ఎప్పుడంటే?




**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం రెండో విడత నిధుల విడుదలకు రంగం పూర్తిగా సిద్ధమైంది. మొదటి విడతలో లబ్ధి పొందని అర్హులైన విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు పాఠశాల విద్యాశాఖ పంపిన ప్రతిపాదనలకు రాష్ట్ర ఆర్థిక శాఖ ఇప్పటికే అధికారికంగా ఆమోద ముద్ర వేసింది. ఈ తాజా విడతలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 3.29 లక్షల మంది విద్యార్థుల తల్లులకు లబ్ధి చేకూరనుండగా, సీఎంవో (ముఖ్యమంత్రి కార్యాలయం) నుంచి తుది క్లియరెన్స్ రాగానే రాబోయే ఒకటి లేదా రెండు వారాల్లో నేరుగా డీబీటీ (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) ద్వారా తల్లుల బ్యాంకు ఖాతాల్లో రూ.13,000 చొప్పున జమ చేయనున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మొత్తం రూ.15,000 ఆర్థిక సాయంలో పాఠశాల మౌలిక వసతుల నిర్వహణ నిధి కోసం రూ.2,000 మినహాయించి మిగిలిన రూ.13,000 మొత్తాన్ని జమ చేయనున్నారు. ఈ రెండో విడత ద్వారా ముఖ్యంగా ఈ విద్యాసంవత్సరం ఒకటో తరగతిలో చేరిన విద్యార్థులు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందినవారు, అలాగే గతంలో బ్యాంక్ ఖాతా లింకేజ్, ఆధార్ సీడింగ్, ఈ-కేవైసీ వంటి సాంకేతిక సమస్యల కారణంగా మొదటి విడతలో లబ్ధి అందని వారికి పూర్తిస్థాయిలో నగదు అందనుంది. బ్యాంక్ ఖాతాలు యాక్టివ్‌గా ఉండి ఆధార్ ఎన్‌పీసీఐ లింక్ అయి ఉన్నాయో లేదో సరిచూసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# మెరిట్‌కు అసలు కొలమానం..



'మెరిట్' అనే మాట వినగానే మనకు సాధారణంగా ఒక పరీక్ష గుర్తుకొస్తుంది. ఎక్కువ మార్కులు సాధించినవాడు మెరిట్‌లో ముందుంటాడు. తక్కువ మార్కులు వచ్చినవాడు వెనుకబడతాడు. ఈ లెక్కలో ఎవరి కులమూ, కుటుంబమూ, స్కూలూ, తల్లిదండ్రుల విద్యార్హతలూ, ఆర్థిక పరిస్థితులూ ఏవీ కనిపించవు; కాగితంపై మిగిలే మార్కులు తప్పించి. ఒకే పరీక్ష రాసిన ఇద్దరు విద్యార్థులకూ పరీక్షా సమయం, ప్రశ్నపత్రం ఒకటే ఉండొచ్చు. కానీ ఆ పరీక్షకు చేరుకునే దారి మాత్రం ఒకటేనా? ఒకరికి చిన్నప్పటి నుంచే పుస్త కాలతో నిండిన ఇల్లు, చదువుకున్న తల్లిదండ్రులూ, ప్రైవేట్ స్కూలూ, ట్యూషనూ, ఇంటర్నెట్, పర్సనల్ రూమ్, కాంపిటీటివ్ కోచింగ్... ఇవన్నీ ఉంటే, మరొకరికి మొదటి తరంలోనే చదువు మొదలై ఉంటే; పరీక్ష హాలులోకి వచ్చినప్పుడు ఇద్దరి మధ్య ఉన్న తేడాని కేవలం 'మెరిట్' అన్న ఒక్క పదంతోనే వివరించగలమా? మెరిట్ అన్నది వ్యక్తి ప్రతిభకు మాత్రమే కొల మానమా, లేక వ్యక్తికి లభించిన అవకాశాల ఫలితమూ అందులో కలిసే ఉంటుందా? భారతదేశంలో విద్యా అవ కాశాలు గతంతో పోలిస్తే విస్తరించాయి. కానీ అందరికీ ఒకే స్థాయి ప్రయాణం మొదలు కాలేదు. 2017--18 విద్యా సర్వే ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో 15 ఏళ్లు పైబడిన వారిలో కేవలం 5.7 శాతం మంది మాత్రమే గ్రాడ్యు యేట్లు లేదా అంతకంటే పై స్థాయి విద్య పూర్తి చేశారు. పట్టణ ప్రాంతాల్లో ఈ శాతం 21.72. అదే సర్వే గ్రామీణ ప్రాంతాల్లో సెకండరీ పాఠశాల ఒక కిలోమీటర్ పరిధిలో ఉందని చెప్పిన కుటుంబాలు సుమారు 38 శాతం మాత్ర మేనని నమోదు చేసింది. పట్టణాల్లో అది దాదాపు 70 శాతం. ఇది కేవలం పేదరికం సమస్య కాదు. కులం కూడా విద్యా అవకాశాల పంపిణీలో భాగమే. భారత విద్యాశాఖకు చెందిన ఒక అధ్యయనం సామాజికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు మొదటి తరం విద్యార్థులుగా ఉండే అవకాశం ఎక్కువగా ఉందనీ, వారికి విద్యా వ్యవస్థలో అవసరమైన సామాజిక--సాంస్కృతిక మూలధనం తక్కు వగా ఉండవచ్చునీ, ప్రవేశ దశలోనే విద్యా అసమానతలు ఉంటాయనీ గుర్తించింది. ఇక్కడ 'సామాజిక మూలధనం' అన్న మాట ముఖ్యమైనది. ఐఐటీలపై చేసిన ప్రసిద్ధ పరి శోధనలో సామాజికంగా లభించిన కుల మూలధనం ఆధు నిక విద్యా మెరిట్‌గా ఎలా మారుతుందనే ప్రశ్నను పరిశీలించారు. చదివి మంచి మార్కులు సాధించిన విద్యార్థి నిజంగానే ప్రతిభావంతుడై ఉండవచ్చు. ప్రశ్న వ్యక్తిగత ప్రతిభను నిరాకరించడం కాదు, ఆ ప్రతిభ పెరగడానికి లభించిన పరిస్థితులు సమానంగా ఉన్నాయా అని అడగడం.

సామాజిక మూలధనం

ఇదే తేడా అర్థం కాకపోవడం వల్ల 'మెరిట్ వర్సెస్ రిజర్వేషన్' అనే చర్చ పదేపదే ఒకే చోటికి వచ్చి ఆగిపోతుంది. రిజర్వేషన్‌ను ప్రతిభను తొలగించే వ్యవస్థగా చూడటం సరికాదు. భారత రాజ్యాంగ వ్యవస్థలో రిజర్వేషన్ అనేది సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఉపయోగపడే ఒక సాధనం. 2026 మార్చిలో సుప్రీంకోర్టు కూడా ఈ విషయాన్ని స్పష్టం చేసింది. రిజర్వేషన్‌కు అర్హులైన అభ్యర్థులకు వయస్సు, ఫీజు వంటి సడలింపులు ఇవ్వడం మెరి ట్‌ను తగ్గించడం కాదనీ, అవి పోటీకి చేరుకునే పరి స్థితులను సమానం చేసే చర్యలనీ కోర్టు పేర్కొంది. అంటే 'సమాన పోటీ' అనే మాటకు కూడా ఒక ముందస్తు అర్థం ఉంది. అందరూ ఒకే స్టార్టింగ్ లైన్ వద్ద నిలబడి ఉన్నప్పుడు మాత్రమే పందెం ఫలితాన్ని పూర్తిగా వ్యక్తిగత సామర్థ్యంగా చూడటం సాధ్యం. కానీ సమాజంలో స్టార్టింగ్ లైన్లే వేర్వేరుగా ఉంటే? అప్పుడు చివర్లో వచ్చిన మార్కును మాత్రమే చూసి 'ఎవరు ఎక్కువ మెరిట్?' అని అడగటం అనేది ఫలితాన్ని కొలవడం మాత్రమే అవుతుంది; ఫలితం ఏర్పడిన సామాజిక ప్రక్రియను కొలవడం కాదు. అయితే అవకాశాల అసమానతలను తగ్గించడానికి రిజర్వేషన్ ఒక్కటే సరిపోతుందా? పిల్లవాడు పోటీ పరీక్షకు వచ్చేలోపు పది సంవత్సరాల విద్యలోనే అసమానతలు ఏర్పడితే, చివర్లో సీట్లను పంచడం మాత్రమే సమానత్వం ఎట్లా అవుతుంది? ప్రభుత్వ పాఠశాలల నాణ్యత, ఉపాధ్యా యుల లభ్యత, ప్రాథమిక విద్య, భాషా సామర్థ్యం, డిజి టల్ సదుపాయాలు, పోటీ పరీక్షల ఉచిత శిక్షణ, మొదటి తరం విద్యార్థులకు మార్గదర్శకత్వం-- ఇవన్నీ బలపడాలి. అందువల్ల 'మెరిట్'ను సామాజిక నేపథ్యం లేని స్వచ్ఛమైన వ్యక్తిగత ప్రతిభగా ఊహించడం మాత్రం సమస్య. 'మెరిట్ ఎవరిది?' అనే ప్రశ్న కంటే ముందు 'మెరిట్ ఏర్పడటానికి అవకాశం ఎవరికెంత దొరికింది?' అన్న ప్రశ్న వేయాలి.

# గురువు విలువే సమాజ విలువ..

## అక్టోబరు 5న ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం



ప్రతి విద్యార్థి మనిషిగా రూపొందడానికీ, సమాజానికి కావల సిన నైపుణ్యాలు, ఉత్తమ సమాజ నిర్మాణానికి దోహదపడే వ్యక్తిత్వం, పని--అభ్యసన సమ్మేళనం, జీవితానికి సిద్ధపడే వ్యక్తిత్వ నిర్మాణానికీ సాధికారత కలిగిన ఉపాధ్యాయుడు అవసరం. ఈ లక్ష్యాలను సాకారం చేసు కోవడం సమాజాలు ఉపాధ్యాయులను, ఉపా ధ్యాయ వృత్తిని ఎంత విలువైనదిగా భావిస్తా యనే దానిపై ఆధారపడి ఉంటుంది. నిజానికి, మనం ఉపాధ్యాయులకు ఇచ్చే విలువ, మనం భవిష్యత్ తరాలకు ఇచ్చే విలువను ప్రతిబింబిస్తుంది. అరవై ఏళ్ల క్రితం, యునెస్కో, అంతర్జా తీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) ఉపాధ్యాయుల స్థితికి సంబంధించిన సిఫార్సులను ఆమోదించాయి. బోధన అనేది ప్రజల గుర్తింపునకు అర్హమైన వృత్తి అని, దాని బాధ్యతలను నెర వేర్చడానికి అవసరమైన సహకారం, మద్దతు ఉండాలనే అభి ప్రాయాన్ని తెలియజేశాయి. అరవై ఏళ్ల తర్వాత కూడా, ఆ సిఫార్సుల ప్రధాన ఉద్దేశ్యం ప్రాసంగికంగా ఉంది. ఉపాధ్యాయులకు అండగా నిలబడటం అనేది వారు తమ పనిని సమర్థవంతంగా నిర్వహించడానికి అవసరమైన పరిస్థి తులు ఉన్నాయని నిర్ధారించడంతో ప్రారంభమవుతుంది. ఇందులో అధిక-- నాణ్యతగల ఉపాధ్యాయ విద్య, శిక్షణ, నిరంతర వృత్తిపరమైన అభ్యాసానికి అవకాశాలు, సురక్షితమైన, సహాయకరమైన పని పరిస్థితులు ఉంటాయి.

### అరవై ఏళ్ల తర్వాత కూడా...

ప్రపంచానికి 2030 నాటికి 5 కోట్ల అదనపు ఉపాధ్యా యులు అవసరమని అంచనా. కొత్త ఉపాధ్యాయులను నియ మించడం ఎంత అవసరమో, అనుభవజ్ఞులైన వారిని నిలుపు కోవడం, ప్రేరణాత్మకమైన, ప్రతిఫలదాయకమైన, స్థిరమైన వృత్తి మార్గాలను అందించేలా చూడటం కూడా అంతే అవసరం. ఇందులో మహిళా ఉపాధ్యాయులు నాయకత్వ స్థానాలను చేపట్టే అవకాశాలు కూడా ఉన్నాయి. బోధనలో, బోధన ద్వారా లింగ సమానత్వాన్ని ముందుకు తీసుకెళ్లడం అనేది నిరంతర లింగ వైరుధ్యాలు, అసమా నతలను పరిష్కరించడానికి చాలా అవసరం. ఉపాధ్యాయుల అంతస్తు/స్థాయిని కాపా డటం, ప్రోత్సహించడం అనేది వృత్తి ప్రాము ఖ్యతను గుర్తించడం కంటే ఎక్కువ అవసరం. ఉపాధ్యాయుల స్థితికి సంబంధించిన సిఫార్సుల 60వ వార్షికోత్సవం జరుపు కొంటున్న సందర్భంలో ఉన్నాం. 1966 నాటి సిఫార్సులను సవరించడానికి... ఇరవై ఒకటవ శతాబ్దంలో బోధన వాస్తవాల్ని ప్రతిబింబించేలా చూడటంలో ప్రాథమిక ఉద్దేశ్యం మారలేదు. నేడు, ఉపాధ్యాయులు కృత్రిమ మేధస్సుతో సహా వాతావరణ మార్పు, సంఘర్షణ, స్థానభ్రంశం, నిరంతర అసమానతలు, పెరుగుతున్న వైవిధ్యమైన అభ్యాస వాతావర ణాలతో రూపుదిద్దుకున్న ప్రపంచంలో విద్యార్థులకు విద్యను అందిస్తున్నారు. ఉపాధ్యాయ వృత్తి స్థాయిని ముందుకు తీసు కెళ్లడం ద్వారా... ప్రతి ఉపాధ్యాయుడు, ప్రతిచోటా, మరింత అంకిత భావంతో పని చేసేలా అండగా నిలబడాలి.

# హార్మూజ్ ఉద్రిక్తతల వేళ.. వ్యూహాత్మక ప్రత్యామ్నాయంగా ఐమెక్




హార్మూజ్ జలసంధి ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన, వాణిజ్య భద్రతకు సవాళ్లు విసురుతున్న సమయంలో.. భారత్ ప్రతిపాదించిన ఇండియా-మిడిల్ ఈస్ట్-యూరప్ ఎకనామిక్ కారిడార్ (ఐమెక్)పై మరోసారి దృష్టి పడుతోంది. పశ్చిమాసియాలో సముద్ర మార్గాలపై పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ముప్పులు, బాబ్-అల్-మండేబ్ సంక్షోభం నేపథ్యంలో.. గల్ఫ్ ప్రాంతాన్ని భూమార్గం ద్వారా యూరప్‌తో అనుసంధానించే ఐమెక్ ప్రత్యామ్నాయ వాణిజ్య మార్గంగా ప్రాధాన్యం సంతరించుకుంటోంది. భారత్ నుంచి గల్ఫ్, అక్కడి నుంచి సౌదీ అరేబియా, జోర్డాన్ మీదుగా ఇజ్రాయెల్ తీరానికి, అక్కడి నుంచి యూరప్‌కు చేరే ఈ మల్టీమోడల్ కారిడార్ భవిష్యత్ సరఫరా గొలుసుల్లో కీలక మార్పులకు దారితీసే అవకాశాలను తెరపైకి తెస్తోంది.

### మన పశ్చిమ తీరం నుండి ప్రారంభమై..

ఇటీవల న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి సాధారణ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా, గల్ఫ్ సహకార మండలి (జీసీసీ) భేటీలో ఇరాన్ నియంత్రణకు దూరంగా మిడిల్ ఈస్ట్ ఇంధన మౌలిక వసతులను విస్తరించాల్సిన అవసరంపై అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యలు ఐమెక్ ప్రాధాన్యతను మరోసారి తెరపైకి తెచ్చాయి. దీంతో ఐమెక్ కేవలం వాణిజ్య మార్గమే కాకుండా, వ్యూహాత్మక భద్రతా ప్రత్యామ్నాయంగా కూడా ప్రాధాన్యం పొందుతోంది. కాగా ఐమెక్ కారిడార్ మనదేశంలోని పశ్చిమ తీరం (ముంబై) నుండి ప్రారంభమై, సముద్ర మార్గం ద్వారా యూఏఈలోని ఫ్యుజిరా పోర్టుని చేరుకుంటుంది. అక్కడి నుండి సౌదీ అరేబియా, జోర్డాన్ మీదుగా ఇజ్రాయెల్‌లోని హైఫా ఓడరేవుకు రైలు మార్గం ద్వారా సరుకు రవాణా చేస్తారు. మళ్లీ హైఫా నుంచి సముద్ర మార్గం ద్వారా యూరప్ (గ్రీస్/ఇటలీ) దేశాలకు అనుసంధానించబడుతుంది.

### హార్మోజ్‌పై ఇరాన్ పట్టుతో చిక్కులు...

ప్రపంచవ్యాప్తంగా రవాణా అయ్యే ముడి చమురులో దాదాపు 20 శాతం హార్మూజ్ జలసంధి గుండానే సాగుతుంది. పర్షియన్ సింధుశాఖను, ఒమన్ సింధుశాఖతో కలిపే ఈ ఇరుకైన సముద్ర మార్గంపై ఇరాన్‌కు గల పట్టు వల్ల ఎప్పుడు ఏ చిన్న ఉద్రిక్తత తలెత్తినా ప్రపంచ ఇంధన మార్కెట్లు అల్లకల్లోలమవుతున్నాయి. భారత్‌కు సైతం తన చమురు దిగుమతులకు ఈ మార్గమే కీలకం కావడం వల్ల ఇక్కడ జరిగే ప్రతిష్టంభన దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఈ భౌగోళిక-రాజకీయ దుర్బలత్వానికి శాశ్వత పరిష్కారంగానే 2023 జీ-20 సదస్సులో భారత్, అమెరికా, యూఏఈ, సౌదీ అరేబియా, యూరప్ దేశాలు కలిసి 'ఐమెక్'కు పునాది వేశాయి. సముద్ర మార్గాలు, రైలు లింకులు, విద్యుత్ కేబుళు ,, క్లీన్ హైడ్రోజన్ పైప్‌లైన్లతో కూడిన ఈ మల్టీ-మోడల్ కారిడార్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే రవాణా సమయం 40 శాతానికి పైగా తగ్గడమే కాకుండా, ప్రమాదకరమైన జలసంధులపై ఆధారపడాల్సిన అవసరం తప్పుతుంది.

### ఇరాన్ సంక్షోభంతో పెరిగిన అవసరం...

గత కొంతకాలంగా గాజా, ఇరాన్ ఘర్షణలతో మిడిల్ ఈస్ట్‌లో నెలకొన్న అస్థిరత, ఇజ్రాయెల్‌తో గల్ఫ్ దేశాల సంబంధాల్లో వచ్చిన ఒడిదుడుకులు, నిధులపై సందిగ్ధత కారణంగా ఐమెక్ పురోగతి కొంత మందగించింది. అయితే ప్రస్తుత ఇరాన్ సంక్షోభం ఈ ప్రాజెక్టు అవసరాన్ని మరింత పెంచింది. ఇటలీ వంటి యూరప్ దేశాలు కూడా ట్రీస్టేను లాజిస్టిక్స్ హబ్‌గా అభివృద్ధి చేస్తూ ఐమెక్‌లో భాగస్వామ్యం కావడానికి ఆసక్తి చూపుతున్నాయి. చైనా 'బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్'కి ప్రత్యామ్నాయంగా, ఇటు ఇరాన్ బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు అడ్డుకట్ట వేయడానికి ఐమెక్ ఒక అస్త్రంగా మారింది. భారత ఎగుమతులకు సురక్షితమైన, వైవిధ్యభరితమైన సరఫరా మార్గాన్ని అందించే ఐమెక్‌ను కేవలం ప్రణాళికగా కాకుండా, నిధులు, మౌలిక వసతుల నిర్మాణంతో వేగంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది.

### బాబ్-అల్-మండేబ్ సంక్షోభానికి కూడా చెక్...

హార్మూజ్‌తో పాటు బాబ్-అల్-మండేబ్ జలసంధిపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు 'ఐమెక్' వ్యూహాత్మక ప్రత్యామ్నాయంగా నిలవనుంది. హౌతీ దాడుల కారణంగా ప్రస్తుతం ప్రపంచ నౌకాయానం తీవ్రంగా దెబ్బతింది. దీంతో చాలా నౌకలు సుయెజ్ కాలువ గుండా వెళ్లకుండా, వేల కిలోమీటర్ల అదనపు దూరాన్ని చుడుతూ ఆఫ్రికా ఖండం (కేప్ ఆఫ్ గుడ్ హోప్) మీదుగా ప్రయాణించాల్సి వస్తోంది. దీనివల్ల సమయం, రవాణా ఖర్చులు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత పశ్చిమ తీరంలోని పోర్టుల నుంచి యూఏఈలోని జెబెల్ అలీ లేదా ఫుజైరాకు చేరే సరుకును, అక్కడి నుంచి సౌదీ అరేబియా-జోర్డాన్ మీదుగా రైల్వే మార్గంలో ఇజ్రాయెల్‌లోని హైఫా పోర్టుకు తరలించి, ఆపై యూరప్‌కు చేరుకుంటుంది. అంటే, ఇటు హార్మూజ్ జలసంధిని నియంత్రిస్తున్న ఇరాన్ ముప్పును, అటు బాబ్-అల్-మండేబ్‌ను అల్లకల్లోలం చేస్తున్న హౌతీల ముప్పును ఈ ఒకే ఒక్క కారిడార్ ఏకకాలంలో బైపాస్ చేస్తుంది. ఈ విధంగా పశ్చిమాసియాలోని అత్యంత ప్రమాదకరమైన రెండు సముద్ర జలసంధుల భౌగోళిక-రాజకీయ చదరంగంలో 'ఐమెక్' ఒక తిరుగులేని వ్యూహాత్మక అస్త్రంగా మారుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

లోకల్ గైడ్
www.localguidenews.com

సోమవారం - 05 - అక్టోబర్ - 2026

# ఫోన్ చూస్తే అంత ప్రమాదమా?

మా పాప వయసు ఒక సంవత్సరం. ఆరోగ్యంగా ఉంది. వ్యాక్సిన్ వేయించడానికి హాస్పిటల్‌కి వెళ్లినప్పుడు పిల్లలకు ఫోన్ ఇవ్వడం, టీవీ చూపించడం చేయొద్దని పీడియాట్రీషియన్ చెప్పారు. మా పాప ఇప్పుడిప్పుడే ఫోన్ చూస్తున్నది. ఫోన్ చూస్తే మరీ అంత ప్రమాదమా? దయచేసి సలహా ఇవ్వగలరు? ఇది మంచి ప్రశ్న. ఒకటి నుంచి మూడు సంవత్సరాల వయసులోపు పిల్లల్లో భాష బాగా అభివృద్ధి చెందుతుంది. చుట్టుపక్కల వాళ్లు మాట్లాడే మాటలు వింటూ పిల్లలు భాషను నేర్చుకుంటారు. పిల్లలు ఎన్నిసార్లు మాట్లాడటానికి ఎక్స్‌పోజ్ అయితే అంత మంచిది. దురదృష్టవశాత్తు ఈ తరం పిల్లలు వాళ్ల వయసు ఉన్న చిన్నారులతో కలిసి ఉండే సమయం తగ్గిపోతున్నది. ఫోన్, టీవీకి పరిమితమయ్యే పిల్లల్లో అర్థం చేసుకునే శక్తి తగ్గుపోతుంది. విన్న మాటలను ఏ సందర్భంలో ఎలా మాట్లాడాలన్నా గ్రహింపు శక్తిని కోల్పోతారు. సామాజిక అవగాహన పొందలేరు. అందువల్ల పిల్లల ప్రవర్తనలో విపరీత ధోరణి పెరుగుతుంది. కొందరిలో ఇది ఆటిజానికి దారితీయొచ్చు. మీ పీడియాట్రీషియన్ హెచ్చరించినట్టు.. దయచేసి పిల్లలకు ఫోన్, టీవీ అలవాటు చేయకండి. అది



వ్యసనంగా మారుతుంది. చుట్టుపక్కల ఉన్న మనుషులతో మాట్లాడుతూ మాటలు నేర్చుకోవడానికి దూరమవుతారు. కాబట్టి, ఒకటి నుంచి మూడు సంవత్సరాల లోపు పిల్లలు శారీరకంగా, మానసికంగా, సాంఘికంగా ఎదిగేటువంటి ప్రత్యేకమైన స్థితిలో ఉండాలి. వాళ్లు నడవడం, పరుగెత్తడం చేయాలి. సమాజంలో అందరినీ పరిశీలిస్తూ ఉండాలి. ఇతరుల మాటలు, భాషను వినడం వల్ల సమాజాన్ని అర్థం చేసుకుంటారు. ఫోన్, ట్యాబ్, టీవీకి అలవాటైతే అలాంటి అవకాశాన్ని కోల్పోతారు. కాబట్టి వైద్యులు చెప్పిన సలహా పాటించండి. మీకు తెలిసిన వాళ్లకు చెప్పండి. టీవీ, ఫోన్ చూడొద్దని చెప్పి, మీరు చూస్తూ ఉంటే.. పిల్లలు మీ మాటలు అంగీకరించరు, ఆచరించరు. కాబట్టి పెద్దలు కూడా స్వీయ నియంత్రణ పాటించాలి.

# బ్యాక్టీరియా, వైరస్ ఇన్‌ఫెక్షన్లకు పనిచేసే సహజసిద్ధమైన పదార్థాలు.. రోజూ తీసుకుంటే ఎంతో మేలు..

బ్యాక్టీరియా లేదా వైరస్ ఇన్‌ఫెక్షన్లు వచ్చినప్పుడు మనకు భిన్న రకాల రోగాలు వస్తాయి. చాలా మందికి ఈ ఇన్‌ఫెక్షన్లతో ముందుగా జ్వరం వస్తుంది. అది తీవ్రతరం అయ్యాక మనం చికిత్స తీసుకుంటాం. డాక్టర్లు మనకు బ్యాక్టీరియా అయితే యాంటీ బయాటిక్స్, వైరస్ ఇన్‌ఫెక్షన్ అయితే యాంటీ వైరల్ మందులను ఇస్తారు. దీని వల్ల ఇన్‌ఫెక్షన్ తగ్గిపోతుంది. సూక్ష్మ క్రిములను తట్టుకునే శక్తి మనకు లభిస్తుంది. అయితే ఈ ఇన్‌ఫెక్షన్లు వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. కానీ ఇన్‌ఫెక్షన్ ఏదైనా సరే మన ఇంట్లోనే ఉండే కొన్ని పదార్థాలు సహజసిద్ధమైన యాంటీ బయాటిక్స్, యాంటీ వైరల్ మందులుగా పనిచేస్తాయి. కనుక ఇన్‌ఫెక్షన్ వచ్చిన వారు డాక్టర్ ఇచ్చిన మందులతోపాటు ఆయా పదార్థాలను తీసుకోవాలి. దీని వల్ల ఇన్‌ఫెక్షన్ నుంచి త్వరగా బయట పడవచ్చు. జ్వరం కూడా త్వరగా తగ్గిపోతుంది. రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారు.

## అల్లం..

అల్లాన్ని మనం తరచూ వంటల్లో వేస్తుంటాం. దీని వల్ల వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. అయితే అల్లం సహజసిద్ధమైన యాంటీ బయాటిక్, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటుంది.



అలాగే ఇందులో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు కూడా ఉంటాయి. కనుక ఇది ఒక్కటే అనేక ఇన్‌ఫెక్షన్లకు మందుగా పనిచేస్తుంది. అల్లంలో జింజరాల్, టర్పెనాయిడ్స్, షోగోల్స్, జెరుమ్‌బొన్, జింజరోన్ అనే సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. అలాగే శక్తివంతమైన ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవన్నీ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. బ్యాక్టీరియా, వైరస్‌లపై పోరాటం చేస్తాయి. కనుక అల్లం రసంను రోజూ తీసుకుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. దీన్ని రోజుకు 2 సార్లు భోజనానికి ముందు ఒక టీస్పూన్ మోతాదులో తాగాలి. దీని వల్ల అన్ని రకాల ఇన్‌ఫెక్షన్లు తగ్గిపోతాయి. ముఖ్యంగా బ్యాక్టీరియా, వైరస్ ఇన్‌ఫెక్షన్‌ల వల్ల వచ్చే జ్వరం తగ్గుతుంది. అల్లం రసం తాగకపోయినా నేరుగా చిన్న అల్లం ముక్కను తీసుకుని నోట్లో వేసుకుని బాగా నమిలి మింగాలి. ఇలా రోజుకు రెండు సార్లు చేస్తున్నా కూడా ఉపయోగం ఉంటుంది.

## ఉల్లిపాయలు..

ఉల్లిపాయలను కూడా మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. ఉల్లిపాయలు లేకుండా అసలు కూరలను చేయరు. ఉల్లిపాయల్లో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. వీటిల్లో సల్ఫర్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఈ సమ్మేళనాలను సిస్టీన్ సల్ఫాక్సైడ్స్ అని పిలుస్తారు. అలాగే ఉల్లిపాయల్లో శక్తివంతమైన ఫ్లేవనాయిడ్స్ కూడా ఉంటాయి. ఇవన్నీ యాంటీ బయాటిక్, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటాయి. కనుక రోగాలను తగ్గిస్తాయి. రోజూ భోజనంలో పచ్చి ఉల్లిపాయలను రెండు పూటలా తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఉల్లిపాయల్లో ఫైటో న్యూట్రియెంట్స్ సైతం అధికంగా ఉంటాయి. ఇవి ఇన్‌ఫెక్షన్లపై నేరుగా పోరాటం చేస్తాయి. వ్యాధులను తగ్గేలా చేస్తాయి. కనుక బ్యాక్టీరియా, వైరస్ ఇన్ఫెక్షన్లు ఉన్నవారు ఉల్లిపాయలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. వ్యాధులను త్వరగా తగ్గించుకోవచ్చు.

## వెల్లుల్లి, తేనె, పసుపు..

ఉల్లిపాయల్లాగే వెల్లుల్లి కూడా మనకు ఎంతో మేలు చేస్తుంది. దీన్ని కూడా మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. ఇది వంటలకు చక్కని రుచి, వాసనను అందిస్తుంది. వెల్లుల్లిలో ఆల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది బ్యాక్టీరియా, వైరస్‌లపై పోరాటం చేస్తుంది. ఇన్ఫెక్షన్లను తగ్గిస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే రెండు పచ్చి వెల్లుల్లి రెబ్బలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. వీటిని నేరుగా తినవచ్చు. లేదా కాస్త వేయించి కూడా తినవచ్చు. అలాగే తేనె కూడా ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్ గుణాలు ఉంటాయి. ఇవి రోగాలను నయం చేస్తాయి. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోజూ రెండు పూటలా ఒక టీస్పూన్ మోతాదులో తేనెను తీసుకుంటుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. అలాగే ఇన్‌ఫెక్షన్లను తగ్గించడంలో పసుపు కూడా అద్భుతంగా పనిచేస్తుంది. రోజూ రాత్రి పూట ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో కొద్దిగా పసుపు కలిపి తాగుతుంటే ఇన్‌ఫెక్షన్లను తగ్గించుకోవచ్చు. ఇలా ఆయా వంటింటి పదార్థాలు ఇన్‌ఫెక్షన్లను తగ్గించడంలో, రోగ నిరోధక శక్తిని పెంచడంలో అద్భుతంగా పనిచేస్తాయి.

# లక్షల్లో వేతనాలు.. ఉంటే చాలు ఈ స్కిల్!

నేడు కృత్రిమ మేధ (ఏఐ) వాయు వేగంతో విస్తరిస్తోంది. ప్రతిరోజూ ఏదో ఒక సరికొత్త ఏఐ టూల్ పుట్టుకొస్తోంది. ప్రతి ఒక్క పనికి ఏఐ చాట్‌బాట్స్ అందుబాటులోకి వస్తున్నాయి. ఇవి చాలా తేలిగ్గా, తక్కువ వ్యయంతో అధిక సమర్థతతో పనిచేస్తున్నాయి. నలుగురు చేయాల్సిన పని ఒక్కరితోనే పూర్తవుతోంది. దీంతో ఇప్పుడు ప్రతి ఒక్క వృత్తిలో సమర్థత పెంపులో ఏఐ నైపుణ్యం అత్యంత ఆవశ్యకంగా మారుతోంది. ఏఐ వృత్తి పరంగా, వ్యక్తిగతంగా పని విధానాలను సమూలంగా మార్చివేస్తోంది. పని ప్రదేశాన్నే కాదు జీవన విధానాలనే మార్చివేస్తున్న కృత్రిమ మేధ నైపుణ్యం.. తాజా సర్వేల్లో టాప్ స్కిల్‌గా నిలుస్తోంది. ఏఐ స్కిల్ ఉన్న నిపుణుల కోసం కంపెనీలు అన్వేషణ సాగిస్తున్నాయి. కృత్రిమ మేధపై పట్టున్న వారికి లక్షల్లో వేతనాలు ఇచ్చేందుకు కూడా వెనుకాడటంలేదు. అందుకే ఇప్పుడు కెరీర్ పరంగా ఏఐ కీలక నైపుణ్యంగా మారింది.

**మరింత విస్తరణ దిశగా**

మైక్రోసాఫ్ట్, మెటా, గూగుల్, ఓపెన్ ఏఐ వంటి పెద్ద టెక్ కంపెనీలు డేటా కేంద్రాలు, ఏఐ మౌలిక వసతులపై బిలియన్ల డాలర్లు వెచ్చిస్తున్నాయి. ఇది రాబోయే రోజుల్లో ఏఐ రంగం మరింతగా విస్తరిస్తుందనేందుకు నిదర్శనమని పేర్కొంటున్నారు. ఇంతటి భారీ స్థాయిలో ఏఐపై పెట్టుబడులు పెడుతున్న కంపెనీలు.. వీటి నిర్వహణకు అవసరమైన మానవ వనరుల నియామకాలు అదే స్థాయిలో చేపట్టనున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. అంటే భవిష్యత్తులో జాబ్ మార్కెట్‌లో కృత్రిమ మేధ కీలకమైన నైపుణ్యంగా మారనుంది.

**తాజా నివేదిక అంచనాలు**

ద వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 'ద ఫ్యూచర్ ఆఫ్ జాబ్ రిపోర్ట్–2025' ప్రకారం.. అన్ని రంగాలను డిజిటల్ టెక్నాలజీ కమ్మేయనుంది. 2030 నాటికల్లా తమ వ్యాపారాలు పూర్తిగా డిజిటల్‌గా మారతాయని భావిస్తున్నట్లు 60 శాతం మంది పేర్కొనడం విశేషం. అత్యాధునిక సాంకేతికత ముఖ్యంగా ఏఐ అండ్ ఇన్ఫర్మేషన్ ప్రాసెసింగ్ 86 శాతం, రోబోటిక్స్ అండ్ ఆటోమేషన్ 58 శాతం, ఎనర్జీ జనరేషన్, స్టోరేజ్ అండ్ డిస్ట్రిబ్యూషన్ 41 శాతం డిజిటల్ మార్పులకు కారణం కానున్నాయి. డిజిటల్ టెక్నాలజీ విస్తరణతో ఏఐ, బిగ్‌డేటా, నెట్‌వర్క్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ నైపుణ్యాలకు భారీ డిమాండ్ ఏర్పడనుందని ఈ నివేదిక అంచనావేసింది. డిజిటల్ టెక్నాలజీ విస్తరణతో.. ఏఐ అండ్ మెషిన్ లెర్నింగ్ స్పెషలిస్ట్‌లు, బిగ్ డేటా స్పెషలిస్ట్‌లు, ఫిన్‌టెక్ ఇంజనీర్స్, సాఫ్ట్‌వేర్ అండ్ అప్లికేషన్ డవలపర్స్, అటానమస్ అండ్ ఈవీ స్పెషలిస్ట్‌లు తదితర ఉద్యోగాలకు డిమాండ్ నెలకొంటుందని తాజా పేర్కొంది. మరోవైపు క్లరికల్, సెక్రటేరియల్ ఉద్యోగాలు భారీగా తగ్గనున్నాయి. ముఖ్యంగా క్యాషియర్స్, టికెట్ క్లర్క్స్, డేటా ఎంట్రీ క్లర్క్స్, బ్యాంక్ టెల్లార్ కొలువుల్లో కోతపడనుంది. అత్యంత వేగంగా డిమాండ్ పెరుగుతున్న నైపుణ్యాల్లో ఏఐ అండ్ బిగ్ డేటా టాప్‌లో ఉన్నట్లు ఈ నివేదిక స్పష్టం చేసింది. ఆ తర్వాతి స్థానాల్లో నెట్‌వర్క్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ, టెక్నాలజీ లిటరసీ నిలిచాయి. ఈ మూడు టెక్ నైపుణ్యాలతోపాటు 2025%–%2030 మధ్యకాలంలో సృజనాత్మక ఆలోచన (క్రియేటివ్ థింకింగ్) ఒత్తిళ్లను తట్టుకొనే సామర్థ్యం (రెజిలియెన్స్), సరళత్వం–చురుకుదనం (ఫ్లెక్సిబిలిటీ అండ్ ఎజిలిటీ), కుతూహలం (క్యూరియాసిటీ), జీవితాంతం నేర్చుకోవాలి అనే అభిలాష ఉన్న వారికి కంపెనీలు నియామకాల్లో ప్రాధాన్యం ఇవ్వనున్నాయి.




నిపుణుల కొరత

ఏఐ నిపుణుడిగా మారాలంటే.. ఐఐటీల్లో చదవాలి, టాప్ యూనివర్సిటీల నుంచి సర్టిఫికెట్‌లు ఉండాలి అనేది అపోహ మాత్రమే అంటున్నారు నిపుణులు. ఓ వైపు ఏఐ నైపుణ్యాలకు డిమాండ్ పెరుగుతుంటే.. మరోవైపు ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా నిపుణులు అందుబాటులో లేరని నివేదికలు పేర్కొంటున్నాయి. దీంతో మానవ వనరుల నైపుణ్యాలు, కంపెనీల అవసరాల మధ్య తీవ్ర అంతరం నెలకొంది. ఏఐ నిపుణుల కొరత తీర్చేందుకు పెద్ద ఎత్తున అప్‌స్కిల్లింగ్ చేపట్టాలని సూచిస్తున్నారు. ఏఐ రంగంలో ప్రవేశించాలనుకునే వారు వ్యక్తిగతంగా స్వీయ అసెస్‌మెంట్ చేసుకోవాలి. జాబ్ మార్కెట్‌లో డిమాండ్‌కు అనుగుణంగా తమలో నైపుణ్యాలు లేకుంటే వాటిని మెరుగుపరచుకునే దిశగా ప్రయత్నం చేయాలి. మొదట యూట్యూబ్ తదితర ఆన్‌లైన్ మార్గాల ద్వారా ప్రాథమిక అవగాహన పెంచుకోవాలి. ఆ తర్వాత బేసిక్ ఆన్‌లైన్ షార్ట్‌టర్మ్ కోర్సుల ద్వారా ప్రాథమిక అంశాలు నేర్చుకోవచ్చు. స్వయం, ఎన్‌పీటీఈఎల్ తదితర మార్గాల ద్వారా ఐఐటీలు వంటి ప్రముఖ ఇన్‌స్టిట్యూట్స్ అందిస్తున్న ఉచిత కోర్సుల ద్వారా ఏఐపై పట్టు పెంచుకొని జాబ్ మార్కెట్‌లో అవకాశాల కోసం అన్వేషించొచ్చు!!

# రాత్రి పూట త్వరగా భోజనం చేయాలని చెబుతున్న సైంటిస్టులు.. ఎందుకో తెలిస్తే మీరు కూడా అలాగే చేస్తారు..

పూర్వం ప్రజలు రోజూ శారీరక శ్రమ చేసే వారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను కలిగి ఉండేవారు. రోజూ బలవర్ధకమైన ఆహారం తినేవారు. అంతేకాదు రాత్రి పూట త్వరగా భోజనం చేసేవారు. త్వరగా నిద్రించేవారు. ఉదయం త్వరగా నిద్రలేచేవారు. ఇలా అన్ని రకాలుగా వారు ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించేవారు. కనుకనే ఎన్నో ఏళ్ల పాటు వారు ఆరోగ్యంగా జీవించగలిగారు. అయితే అప్పట్లో ప్రజలు అంత ఆరోగ్యంగా ఉండడానికి కారణం పౌష్టికాహారం తీసుకోవడం మాత్రమే కాకుండా రాత్రి పూట త్వరగా భోజనం చేయడమే అని చెప్పవచ్చు. సైంటిస్టులు ఈ విషయంపై అధ్యయనాలు కూడా చేపట్టి వాస్తవమే అని తేల్చారు. ఈ క్రమంలోనే రాత్రి పూట త్వరగా భోజనం చేయాలని, దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని సూచిస్తున్నారు.

**బరువు తగ్గేందుకు..**

రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల అనేక వ్యాధులు, అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. భోజనాన్ని కనీసం రాత్రి 7.30 గంటల లోపు ముగించాల్సి ఉంటుంది. రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు కచ్చితంగా రాత్రి పూట త్వరగా భోజనం చేయాలి. దీని వల్ల మనం తిన్న ఆహారం నుంచి వచ్చే శక్తిని ఖర్చు పెట్టేందుకు శరీరానికి తగిన



సమయం లభిస్తుంది. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలని చూస్తున్నవారు తప్పనిసరిగా ఈ సూచనను పాటించాల్సి ఉంటుంది. రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల శరీరంలో కొవ్వు అధికంగా చేరకుండా చూసుకోవచ్చని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. దీని వల్ల ఊబకాయం బారిన పడకుండా ఉంటారు.

**క్యాన్సర్ రాకుండా..**

రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చని సైంటిస్టులు చెబుతున్నారు. రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే క్యాన్సర్లు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని అంటున్నారు. త్వరగా భోజనం ముగించే పురుషులకు 26 శాతం వరకు క్యాన్సర్ ముప్పు తగ్గుతుంది. అదే స్త్రీలకు అయితే 16 శాతం వరకు క్యాన్సర్ వచ్చే ముప్పు తగ్గుతుంది. రాత్రి త్వరగా భోజనం చేసి త్వరగా నిద్రించడం వల్ల ఉదయం త్వరగా నిద్రలేస్తారు. దీని వల్ల నిద్రలేమి ఉండదు. పైగా ఉదయం నిద్ర లేచిన వెంటనే యాక్టివ్‌గా ఉన్నట్లు ఫీలవుతారు. శరీరానికి శక్తి లభించినట్లు ఉత్సాహం వస్తుంది. రోజంతా శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. యాక్టివ్‌గా పనిచేస్తారు. ఉత్సాహంగా ఉంటారు. బద్దకం పోతుంది.

**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**

రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే జీర్ణ వ్యవస్థకు కావల్సినంత విశ్రాంతి లభిస్తుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయగలుగుతుంది. జీర్ణ వ్యవస్థలో ఉండే అవయవాలు సులభంగా మరమ్మత్తులకు గురవుతాయి. దీని వల్ల జీర్ణ సమస్యలు తగ్గిపోతాయి. ముఖ్యంగా గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం, అజీర్తి తగ్గుతాయి. అలాగే రాత్రి త్వరగా భోజనం చేస్తే నిద్రించే సమయానికి ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. రాత్రి పూట భోజనానికి, నిద్రకు మధ్య కనీసం 3 గంటల వ్యవధి ఉండాలని వైద్యులు చెబుతుంటారు. కనుక త్వరగా భోజనం చేయడం వల్ల నిద్రకు భంగం కలగదు. పైగా మరుసటి రోజు ఉదయం కూడా త్వరగా నిద్రలేస్తారు. ఇలా ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుంది. ఇక రాత్రి పూట త్వరగా భోజనం చేసేవారికి గుండె జబ్బులు వచ్చే అవకాశాలు సైతం చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. కనుక రాత్రి పూట త్వరగా భోజనం చేస్తుంటే ఎన్నో లాభాలను పొందవచ్చు.

## తుక్కుగూడ ఏ డి ఇ కార్యాలయం లో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన

కార్యక్రమం లో పాల్గొన్న ప్రజలు విద్యుత్ శాఖ రంగా రెడ్డి, జిల్లా ఎస్ ఇ రవి ప్రసాద్,అధికారులు.



**పహాడిషరీఫ్, అక్టోబరు 4. (, లోకల్ గైడ్):** పీఎం సూర్య ఘర్ ముఫ్ బిజిలీ యోజన, రూఫ్టాప్ సోలార్ విద్యుత్ టీజీఎస్ పీడీసీఎల్ ఆధ్వర్యంలోఆదివారం ఆఖరి రోజూ మామిడిపల్లి ఏడీఈ కార్యాలయం లో నిర్వహించామని విద్యుత్ శాఖ రంగా రెడ్డి జిల్లా ఎస్ ఇ రవి ప్రసాద్అన్నారు . ఈ కార్యక్రమంలో ఆమనగల్, కందుకూరు, కడ్తాల్, మాడ్గుల, తలకొండపల్లి, బాలా పూర్, పహాడీషరీఫ్, మహేశ్వరం మండలాల పరిధిలోమూడు రోజులలో 184 మంది హాజరు కాగా 57 మంది అర్హత సాధించారన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకర్లు, అధీకృత సోలార్ విక్రేతలు పాల్గొని, వినియోగదారులకు రూఫ్టాప్ సోలార్ ఏర్పా టు, ప్రభుత్వ సబ్సిడీ, బ్యాంక్ రుణ సదుపాయాలు, దర ఖాస్తు విధానం, పీఎం సూర్య ఘర్ పథకానికి సంబంధిం చిన అంశాలను వివరించరు, ఈరోజుతో కార్యక్రమం ముగిసుందన్నారు , ఈ కార్యక్రమం లో కందుకూరు డివిజన్ డి ఇ గోపాల కృష్ణ.తుక్కు గూడ ఏ డి ఇ, శంకర్, అమంగల్ ఏ డి ఇ,బాలకృష్ణ,ఏ ఇ లు తదితరులు పాల్గొన్నారు,

## కౌలుదారుడి పొలంలో అక్రమ చొరబాటు జామాయిల్ మొక్కలు ధ్వంసం!

ముగ్గురిపై అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

**లోకల్ గైడ్ : అశ్వారావుపేట :** కష్టపడి సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూమిలోకి ఎటువంటి హక్కులు లేకుండా దౌర్జన్యంగా చొరబడి, సాగు చేసిన జామాయిల్ మొక్కలను ధ్వంసం చేసిన ఘటన మండల పరిధిలోని కావిడిగుండ్ల గ్రామ శివారులో చోటుచేసుకుంది. ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటన పూర్వాపరాలుపోలీసులు, బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. కావడిగుండ్ల గ్రామానికి చెందిన బాడిస సంకురమ్మ కుటుంబం గ్రామ శివారులోని సర్వే నంబర్ 69/1/9/4 లో గల 7.00 ఎకరాల వ్యవసాయ భూమిని అదే గ్రామానికి చెందిన కుక్కల సోమేశ్వరరావుకు కౌలుకు తీసుకున్నారు. గత కొద్దిరోజుల క్రితం ఆ ఏడెకరాల భూమిలో జామాయిల్ మొక్కలు నాటారు. కాగా, సెప్టెంబర్ 29వ తేదీ ఉదయం సుమారు 10:20 గంటల సమయంలో మొక్కలను చూసేందుకు పొలానికి వెళ్లగా, అదే గ్రామానికి చెందిన సున్నం కన్నయ్య, సున్నం జోగమ్మ, సున్నం చెల్లెమ్మ అనే ముగ్గురు వ్యక్తులు అక్రమంగా పొలంలోకి చొరబడి నాటిన జామాయిల్ మొక్కలను పీకివేస్తూ కనిపించారు.




అడ్డుకున్నందుకు ప్రాణహాని బెదిరింపులు

పొలంలోకి చొరబడి మొక్కలను పీకివేయడాన్ని గమనించిన సంకురమ్మ, సోమేశ్వరరావు వెంటనే వారిని నిలదీసి అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయితే నిందితులు ఏమాత్రం వెనక్కి తగ్గకపోగా ఈ భూమి మాది, మీరు మళ్ళీ ఈ భూమిలోకి వస్తే మిమ్మల్ని ఎటూకాకుండా చేస్తాం అంటూ తీవ్రస్థాయిలో హెచ్చరిస్తూ ప్రాణహాని కలిగిస్తామని బెదిరింపులకు దిగారు. అనంతరం వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ దాడిలో సుమారు 30 వేల విలువైన జామాయిల్ మొక్కలు ధ్వంసమై తీరని ఆర్థిక నష్టం వాటిల్లిందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు.

కేసు నమోదు చేసిన పోలీసులు

బాధితురాలి లిఖితపూర్వక ఫిర్యాదు మేరకు అశ్వారావుపేట పోలీసులు అక్టోబర్ 2వ తేదీన రంగంలోకి దిగారు. అక్రమ చొరబాటు, పంట ధ్వంసం, బెదిరింపులకు పాల్పడిన సున్నం కన్నయ్య (ఏ1), సున్నం జోగమ్మ (ఏ2), సున్నం చెల్లెమ్మ (ఏ3) లపై భారతీయ న్యాయ సంహిత (బి ఎన్ ఎస్ ) సెక్షన్లు 329(3), 324(4), 351(2) ఆర్/డబ్ల్యూ 3(5) కింద క్రైమ్ నంబర్ 242/2026 తో కేసు నమోదు చేశారు. ఈ కేసుపై హెడ్ కానిస్టేబుల్ మొలుగురి రమేష్ విచారణ చేపడుతున్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవు!ఏదైనా భూమి విషయంలో వివాదాలు లేదా యాజమాన్య హక్కుల సమస్యలు ఉంటే రెవెన్యూ యంత్రాంగాన్ని గానీ, న్యాయస్థానాలను గానీ ఆశ్రయించి చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలి. అలా కాకుండా అమాయక రైతులపై దౌర్జన్యాలకు దిగడం, చేతికందే పంటలను నాశనం చేయడం, ప్రాణహాని బెదిరింపులకు పాల్పడటం చట్టరీత్యా తీవ్రమైన నేరం. సమాజంలో ఇటువంటి అరాచక ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే నిందితులపై నిష్పాక్షికమైన విచారణ జరిపి బాధితులకు న్యాయం చేకూర్చడంతో పాటు, నేరస్థులకు చట్టపరంగా తగిన గుణపాఠం చెప్పాల్సిన బాధ్యత యంత్రాంగంపై ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

## అంతక్రియలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 4 లోకల్ గైడ్ :** కామారెడ్డి జిల్లా, రామారెడ్డి మండలం ఉప్పల్వాయి గ్రామంలో ఆదివారం రోజున మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు గురజాల నారాయణరెడ్డి తల్లి నరసవ్వ మరణించినందున ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అంత్యక్రియలు పాల్గొని పార్థివ దేహానికి పూలమాల వేశారు, బాధలో ఉన్న నారాయణరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యంగా ఉండాలని చెప్పారు, మాజీ ఎమ్మెల్యే వెంట మర్కంటి బుచ్చన్న, కపిల్ రెడ్డి, దశరథ్ రెడ్డి, సుద్దాల లింగం, తంకర్ రవి, లింగం, తిరుపతి, సంతోష్ రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తిలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకలు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు, రక్తదాన శిబిరం.

278 యూనిట్ల రక్త సేకరణ.

200 మందికి కంటి పరీక్షలు.

బీ ఆర్ ఎస్ నాయకుల, అభిమానుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకున్న సింగిరెడ్డి.

**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి అక్టోబర్ 4:** వనపర్తి పట్టణంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదివారం బీ ఆర్ ఎస్ నాయకుల,కార్యకర్తల, అభిమానుల మధ్యన ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ముందుగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పట్టణంలోని చింతల హనుమాన్ ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన కు ఆలయ అర్చకులు ఆశీర్వచనం ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి..

బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు,అభిమానులు, శ్రేయోభిలాషులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు . 278 రక్తదానం చేశారు. అదే విధంగా కంటి వైద్య శిబిరంలో




200మందికి కంటి పరీక్షలు చేశారు. కంటి పరీక్షల్లో 30 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని వైద్యులు నిర్ధారించారు. జోడులు అవసరమనీ, 72 మందికి కళ్ల జోడులు అవసరమని డాక్టర్లు చెప్పారు. రక్తదానం చేసిన వారిని మాజీ మంత్రి అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. వనపర్తి నియోజకవర్గంలోని బీ ఆర్ ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన ఆయన అభిమానులు పెద్దఎత్తున మాజీ మంత్రి



జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. నిరంజన్ రెడ్డి జన్మదినం సందర్భంగా భారీ ఏర్పాట్లు చేశారు. ఈ కార్య క్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు పలుస రమేష్ గౌడ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, రాజేష్ గౌడ్, వడ్డెమాన్ రవి, సర్పంచ్ శేఖర్, మన్నే నాయక్,చిట్యాల రాము, సూర్యవంశీ గిరి, హేమంత్ ముదిరాజ్, గోపాల్ పేట కర్రోళ్ల స్వప్న బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేయాల్సిన అవసరం ఉంది.




రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ అన్నారు. ఆదివారం కాటేదాన్ సీఐటియు కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన అయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకుపై ఎప్పటికప్పుడు కార్మికులను చైతన్యం పరచాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి జీవో నెంబర్ 6 ను రంగారెడ్డి జిల్లాలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాలిటీ, గ్రామీణ ప్రాంతాలలో అమలు చేయకుండా పరిశ్రమ యజమానులు వివిధ షాపింగ్ కాంప్లెక్స్ యాజమాన్యాలు అనేక రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనాల సవరణ జీవో ఆధారంగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిహెచ్ఎంసి పరిధిలో అను స్కిన్లు వర్కర్ కు కనీసం ఏ పని చేసినా 16 వేల రూపాయలు నుండి పైచిలుకు కేటగిరి వారిగా వేతనాలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవోను మాత్రమే విడుదల చేసి దాని అమలు చేయించే విధానంలో మంది చేయి చూపుతూ యాజమాన్యాల వత్తాసు పలుకుతుందన్నారు. ఆ జీవో కార్మికులందరూ అమలు చేసే విధంగా అక్టోబర్ 25 26న జరగబోయే ఇందిరాపార్క్ ధర్నాకు పారిశ్రామిక కార్మికులు ఇతర రంగాల్లో పనిచేస్తున్నటువంటి కార్మికులు స్కీం వర్కర్లు అత్యధిక వేల సంఖ్యలో కార్మికులందరికీ కదిలించాలన్నారు. కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసి పెరిగిన ధరల కనుగుణంగా పాత కార్మిక 29 చట్టాలని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి జి కవిత. ఉపాధ్యక్షులు రాజు. డి జగదీష్. వీరయ్య. సహాయ కార్యదర్శిలు. ఎల్లయ్య పెంటయ్య. మల్లేష్. జిల్లా కమిటీ సభ్యులు టి నరసింహ. బి వెంకటయ్య. చుక్కమోహన్, బచ్చలకూర స్వామి, పిసికే భాస్కర్, జగన్. శ్రీనివాస్, గోపాల్, సాయిబాబా, పుల్లారావు, సత్యనారాయణ. కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్యం ప్రజల పక్షాన ఉండాలి.

సమాజ శ్రేయస్ కోసం ఈనాటి యువత సహిత రంగంలో ముందుండాలి.

ప్రముఖ కవి, విమర్శకులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మేరెడ్డి యాదగిరిరెడ్డి.

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్.:** సాహిత్యం ప్రజల పక్షాన ఉండాలని, ప్రముఖ కవి, విమర్శకులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మేరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. యుటిఎఫ్ భవనంలో ఆదివారం నిర్వహించిన తెలంగాణ సాహితీ నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో దశాబ్ది సాహిత్య ప్రత్యేక ఆవిష్కరణ కార్యక్రమానికితెలంగాణ సాహితి జిల్లా అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్ అధ్యక్షత వహించారు.దశాబ్ది ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తూ ప్రముఖ కవి విమర్శకులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మేరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాహితి పదేళ్ల కాలపు సాహిత్య కార్యక్రమాలను సమీక్షిస్తూ దశాబ్ది సాహిత్య ప్రత్యేక సంచికను 532 పేజీలతో ముద్రించడం అభినందనీయమని ,ఈ దశాబ్ద కాలంలో కాలంలో తెలంగాణ వ్యాప్తంగా జరిగిన వివిధ సాహిత్య కార్యక్రమాలకు సంబంధించి అనేక కవితా ప్రక్రియల్లో జరిగిన వివిధ సదస్సులు సమూహాలు చర్చా గోష్టులలో నూతనంగా



వివిధ కవులు రాసినటువంటి వారి వారి రచనలు ప్రస్తావిస్తూ ప్రశంసించడం జరిగింది. యువ రచయితల ప్రాముఖ్యతను త్వరిస్తూ రాసిన వ్యాసాలు చాలా అద్భుతంగా ఉన్నాయని , సమాజ శ్రేయస్ కోసం ఈనాటి యువత సాహిత్య రంగంలో ముందుండాలని సమాజంలో జరుగుతున్న సంఘటనలను పరిశీలించి సమాజానికి దిక్సూచిగా నిలవాలని ప్రభుత్వ వైఫల్యాలను సాహితీవేత్తలు మాత్రమే తమ రచనల ద్వారా ప్రశ్నిస్తారని, ప్రశ్నించే గొంతుక లేకపోతే సమాజంలో ప్రశాంతి ప్రబలుతుందని సాహిత్యమే సమాజానికి మార్గదర్శకంగా నిలబడి చేత ప్రజల సంక్షేమానికి ఉపయోగపడుతుందని అన్నారు.ముఖ్యఅతిథిగా సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ఆనందాచారి మాట్లాడుతూ తెలంగాణ సాహితి దశాబ్ది సాహిత్య ప్రత్యేక సంచిక అధ్యయనం ద్వారా అనేక మంది యువకులు చైతన్యం పొంది సేవా కార్యక్రమాలలో భాగస్వాములు అవుతారని అన్నారు.విశిష్ట అతిథులుగా విచ్చేసిన ప్రొఫెసర్ బెల్లి యాదయ్య మాట్లాడుతూ తెలంగాణ సాహితీ ఈ రంగంలో చేస్తున్న కృషి అభినందనీయమని ముఖ్యంగా యువతను సమాజంలో ఉన్న అందరిని భాగస్వాములను చేస్తూ సాహిత్యాన్ని ప్రజలకు చేరవేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో దశాబ్ది సాహిత్య ప్రత్యేక సంచిక పుస్తక సమీక్షకులు రామన్నపేట డిగ్రీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సాహిత్య కార్యక్రమాలను నిర్వహించడంలో ప్రభుత్వం కంటే ఎక్కువ మన సాహితీ కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తూ విద్యావంతులను యువకులను చైతన్య పరుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనంతోజు మోహన్ కృష్ణ, తెలంగాణ సాహితీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ హసేన, ప్రముఖ బాలసాహిత్య వేత్త పుప్పాల కృష్ణమూర్తి, పున్న అంజయ్య,ప్రముఖ నవల రచయిత భూతం ముత్యాలు, సృజన సాహితీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పెరుమాళ్ళ ఆనంద్ ,డా.సాగర్ల సత్తయ్య, యోగా గురువు మాదగాని శంకరయ్య, బాల సాహిత్య వేత్త కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, ముక్కామల జానకిరామ్, దాసరి శ్రీరాములు పూర్ణ గోపికృష్ణ బరిగెల శ్రవణ్ కుమార్, చెరుపల్లి సంధ్య,పందిరి శ్యాంసుందర్ తదితరు పాల్గొన్నారు.

## పేరూరు ప్లాంటేషన్ లో ఘనంగా జాతీయ వన్యప్రాణి వారోత్సవాలు..




**వాజేడు లోకల్ గైడ్ ప్రతినిధి :-** మండల కేంద్రంలో పేరూరు ప్లాంటేషన్ లో జాతీయ వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా ఆదివారం విద్యార్థులకు వాజేడు రేంజ్ ఆఫీసర్ పి నరేందర్, సెక్షన్ ఆఫీసర్ నారాయణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు వ న్య ప్రా ణు ల సం ర క్ష ణ గురించి మాట్లాడుతూ వన్యప్రాణులను సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఈనెల 2 నుంచి 8 వరకు వారోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. జంతువులను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వన్యప్రాణులు జన సంచరం లోకి వచ్చినట్లయితే తమకు ఫిర్యాదు చేయాలని అన్నారు. అడవులు వన్యప్రాణులు ప్రకృతి సమతుల్యతకు ఎంతో అవసరమని,వన్యప్రాణులను వేటాడటం చట్టరిత్య నేరమని, వన్యప్రాణుల రక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ బిక్షపతి, ఎం పద్మ, టి ప్రణవి, హై స్కూల్ ఉపాధ్యాయులు బద్రి నరసింహారావు, పాఠశాల విద్యార్థులు, ఫారెస్ట్ బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## నిరుపేద కుటుంబానికి అండగా మంచిర్యాల ఎమ్మెల్యే



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గాంధీనగర్ కు చెందిన ఎ ప్రవళిక కుటుంబ సభ్యులకు మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదివారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేసారు.ఈ సందర్భంగా ఆమె చికిత్స నిమిత్తం 3లక్షల50వేల విలువైన ఎల్ఓసి కుటుంబ సభ్యులకు అందజేసి త్వరలో ఆమె కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి.

బ్యాంకు రుణాలు మాఫీ చేయాలి

రైతులను ఆదుకోవడంలో

ప్రభుత్వం నిర్లక్ష్యం చేయొద్దు .

పాలడుగు నాగార్జున డిమాండ్.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. :** గ్రామంలో నీరు లేక పంట పొలాలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని పాలడుగు నాగార్జున అన్నారు . ఆదివారం నల్లగొండ మండలం అన్నారెడ్డి గూడెం గ్రామంలో పంట నష్టాన్ని పరిశీలించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్నారెడ్డిగూడ గ్రామానికి చెందిన సైదిరెడ్డి అనే రైతు వరి పొలం పూర్తిగా ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో సుమారు 100 ఎకరాల వరకు పంట నష్టం జరిగిందని తెలిపారు.రైతులు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తే, నీటి కొరత కారణంగా పంటలు ఎండిపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికే వ్యవసాయ పెట్టుబడుల కోసం చేసిన అప్పులు తీర్చలేక రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అన్నారెడ్డిగూడ గ్రామంతో పాటు నల్లగొండ మండలంలోని ఇతర గ్రామాల్లో సమగ్ర పంట నష్టం సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు.నష్టపోయిన ప్రతి రైతును గుర్తించి ఎకరాకు తగిన నష్టపరిహారం చెల్లించాలని, రైతుల బ్యాంకు రుణాలను మాఫీ చేయాలని కోరారు. రైతులకు తక్షణ ఆర్థిక సహాయం అందించి, భవిష్యత్తులో ఇలాంటి నష్టాలు జరగకుండా సాగునీటి సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొండా అనురాధ, కొండా వెంకన్న, పోలీస్ సత్యనారాయణ, బతుల బక్కయ్య, బతుల వెంకులు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## లీజు అగ్రిమెంట్ గడువు ముగిసినా ఖాళీ చేయకుండా హంగామా.....

మాదాపూర్ లక్కీ రెస్టారెంట్ వివాదంలో కీలక ఆధారాలు బయటకు..



भारतीय गैर न्यायिक
एक सौ रुपये Rs. 100 ONE HUNDRED RUPEES
रु. 100
भारत INDIA
INDIA NON JUDICIAL
తెలంగాణ तेलंगाना TELANGANA
BL 810683
V SRIKANTH LICENSED STAMP VENDOR

LEASE AGREEMENT

This Lease agreement is made and executed on this 31st day of January 2025 at Hyderabad.

BETWEEN

1. Sri. Eran Srihari S/o Late Sri. Eran Muthyalu, aged about 29 years, Occ: Business, resident of H.No. 1-18, Harijan Basthi, Madhapur, Serilingampally Mandal, Rangareddy District Aadhaar No. 3952 3350 4331. 500081, Telangana.
2. Sri. Eran Dasaradha S/o Sri. Eran Masaiah, aged about 59 years, Occ: Business, resident of H.No. 1-17, Harijan Basthi, Madhapur, Serilingampally Mandal, Rangareddy District 500081, Telangana. Aadhaar No. 4343 3456 0639.

(Hereinafter referred to as "LESSORS" which expression shall include his heirs, executors, administrators, legal representatives and assignees of the ONE PART.

AND

1. Mr. Mohd Mansoor S/o Sri. Mohd Masthan Sab, aged about 41 years, Occ: Business, resident of Plot No. 119, Safdar Nagar, Borabanda, Hyderabad 500018, Telangana. Aadhar No. 8539 6437 0875.
2. Mrs. Rehana W/o. Mr. Mohd. Mansoor, aged about 44 years, occ: Business, resident of Plot No.544, Flat No.101, 1st Floor, Avenue-3, Road No.11, Kakatiyahills, Madhapur, Hyderabad, Telangana-500081. Aadhaar No. 5253 6204 5168.

Page 1 of 3



(Hereinafter referred to as "LESSEES" which expression shall include his heirs, executors, administrators, legal representatives and assignees of the OTHER PART.

WHEREAS the LESSORS is the land owner of the property bearing H.No. 1-74/1 & 1-74/2, total land admeasuring 300 Sq. yards along with RCC Structure of Ground + 2 Floor, situated at Guttala Begumpet Village, Madhapur, Serilingampally Mandal, Rangareddy District, Telangana-500081.

AND WHEREAS the LESSOR agreed to grant lease of the premises and the LESSEE has agreed to accept the lease of the premises H.No. 1-74/1 & 1-74/2, total land admeasuring 300 Sq. yards along with RCC Structure of Ground + 1 Floor, situated at Guttala Begumpet Village, Madhapur, Serilingampally Mandal, Rangareddy District, Telangana-500081, consisting of Ground and First Floor. (Hereinafter called the Schedule Property) for Business Purpose subject to the following terms and conditions.

Whereas the LESSORS are in possession of the premises as owner is entitled to let out the same.

BOTH THE PARTIES HAVE AGREED FOR THE TERM SET BELOW:

1. The LESSORS hereby confirms they are the absolute owner of the said property and in connection to lease the same on rent basis.
2. That the LESSEES shall pay a monthly rent of Rs.3,50,000/- (Rupees Three Lakhs Fifty Thousand Only) to the owner on or before 10th day of every English calendar month, for a period of 11 months by enhancing 10% of yearly rent at every renewal and shall be extended with the mutual consent to the parties subject to enhancement of rent by mutual consent.
3. The LESSORS agreed to let out the LESSEES hereinafter referred to as the leased property and more specifically described in the schedule appended below on a monthly rent.
4. The agreement period will commence from 01st January 2025 and it is valid for a period of 11 months i.e. upto 30th November 2025.
5. The LESSORS shall clear all the outstanding dues to any statutory agency, governmental agency or any other agency and handover the property to the LESSEES free from all encumbrances by 01st January 2025.
6. That the LESSEES shall pay the electricity, maintenance and water charges to the concerned departments and shall handover the original bills and receipts to the owner for record purpose.
7. That the LESSEES shall use the leased premises for business purpose to run restaurant in the name and style of M/s. LUCKY MULTI CUISINE RESTAURANT and shall not use for any other purposes.
8. The LESSEES hereby agreed paid a refundable deposit of Rs.3,00,000/- (Rupees Three Lakhs Only) to the LESSORS. The above said deposit will not carry any interest and shall be refundable at the time of Vacating the premises or expiry of this lease agreement.

Page 2 of 3



**లోకల్ గైడ్ మాదాపూర్:** మాదాపూర్ లో ని లక్కీ మల్టీ కుజిన్ రెస్టారెంట్ వివాదంలో యజమానుల వాదనకు బలం చేకూర్చే అసలు డాక్యుమెంట్లు వెలుగులోకి వచ్చాయి. ఇది దాడి కాదు, అద్దె ఎగవేత వ్యవహారమని యజమానులు ఆధారాలతో సహా పోలీసులకు ఫిర్యాదు చేశారు.పిల్లర్ నెం. 1723 వద్ద ఉన్న తమ స్థలాన్ని రవి, హరి తదితరులు మహమ్మద్ మన్సూర్ కు లీజుకు ఇచ్చారు. ఇందుకు సంబంధించి రూ.100 స్టాంప్ పేపర్ పై లీజు అగ్రిమెంట్ కూడా రాసుకున్నారు. అయితే అగ్రిమెంట్ గడువు ముగిసి సంవత్సరాలు అయినా, అద్దె చెల్లించకుండా, ఖాళీ చేయకుండా మన్సూర్ తాత్సారం చేస్తున్నాడని యజమానులు చెబుతున్నారు.అద్దె బకాయిలు, అగ్రిమెంట్ పత్రాలు, గతంలో చెల్లించిన చెక్కుల ఫోటోలు, ఫుడ్ సేఫ్టీ అధికారులు జారీ చేసిన మేజర్ ఫుడ్ సేఫ్టీ నోటీసులు, ఖీూూ× లైసెన్స్ సస్పెన్షన్ ఉత్తర్వులను యజమానులు పోలీసులకు సమర్పించారు.

ఀఫోటోలో కనిపిస్తున్న డాక్యుమెంట్లు ఇవేఀ

పలుమార్లు అద్దె చెల్లించాలని, స్థలం ఖాళీ చేయాలని కోరినా స్పందించకపోవడంతో తమ సొంత స్థలంలో రోడ్డు మరమ్మతుల నిమిత్తం జరిగిన చిన్న ఘర్షణను అడ్డం పెట్టుకుని, మన్సూర్ కావాలనే హంగామా సృష్టిస్తున్నాడని యజమానులు ఆరోపిస్తున్నారు.పోలీసుల ప్రెస్ నోట్ లో కూడా ఇది యజమాని-అద్దెదారుల మధ్య అద్దె వివాదమే అని స్పష్టంగా పేర్కొన్నారు. అంతేకాకుండా అక్టోబర్ 3 అర్ధరాత్రి పెట్రోలింగ్ విధుల్లో ఉన్న మాదాపూర్ పోలీసులను సైతం మన్సూర్ తన భార్య, అనుచరులతో కలిసి అడ్డుకుని రోడ్డుపై బైఠాయించి ట్రాఫిక్ కు అంతరాయం కలిగించడంతో పోలీసులు అతనిపై కూడా కేసు నమోదు చేశారు.అద్దె ఒప్పందం ఉండి, గడువు ముగిసినా అద్దె ఇవ్వకుండా, ఫుడ్ లైసెన్స్ సస్పెండ్ అయినా రెస్టారెంట్ నడుపుతూ, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం సరికాదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. డాక్యుమెంట్ల ఆధారంగా నిష్పక్షపాత విచారణ జరిపి యజమానులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\